
పురందరదాసులు రచించిన

# శ్రీనివాస సంకీర్తనలు



తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి

పురందరదాసులు రచించిన

# శ్రీనివాస సంకీర్తనలు


సంపాదకులు

కె. అప్పణ్ణాచార్య

తెలుగు అనువాదము

వక్కంతం సూర్యనారాయణ రావ్.



తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి

2003

**SRINIVASA SANKEERTANALU**
by
**Purandara Dasa**

Edited by
**Sri K. Appannacharya**

Translated from Kannada by
**Vakkantham Suryanarayana Rao**

T. T. D. Religious Publications Series No. : 630

First Edition : **2003**

Copies : **2,000**

Published by
**Ajeya Kallam,** I.A.S.,
Executive Officer,
T. T. Davesthanams,
Tirupati - 517 501.

Printed at
KEERTHI OFFSET
Tirupati

# తొలిపలుకులు

తిరుమలేశుని దేవస్థానంతో సత్సంబధాన్ని పెంచుకున్న విజయ నగర సామ్రాజ్యాధిపతులు కర్ణాటకాంధ్రరాజ్యాల్నీ, వాటికి సంబంధించిన కళా సాహిత్యాల్నీ, కవుల్నీ సమానంగా అభిమానించి ఆదరించారని చరిత్ర స్పష్టం చేస్తోంది, కర్ణాటకాంధ్రభాషల లిపిసామ్యం ఏకలిపినిర్మాణ ప్రతిపాదనకి దారిచూపింది. కన్నడ – తెలుగు రాష్ట్రాల సమీప సంబంధాన్ని దృష్టిలో వుంచుకుని, తిరుమల తిరుపతి దేవస్థానం కర్ణాటక హరిదాస సాహిత్యాన్ని ప్రచారం చేయడానికి ''దాస సాహిత్య ప్రాజెక్టు''ను ప్రారంభించింది. ప్రాజెక్టు కార్యక్రమం సాహిత్యవిభాగం, కళావిభాగం, సంగీత విభాగం, బాలల విభాగం, మహిళావిభాగం – అన్న ఐదు విభాగాలక్రింద రూపొందించబడింది. సందేశాత్మకాలైన దాసులవారి దివ్య చరిత్రల్నీ, వారి కృతుల్నీ విభాగానుగుణంగా, వివిధభాషల్లో ప్రచురించడం ప్రాజెక్టు ప్రధానోద్దేశం.

ప్రస్తుతం కర్ణాటక సంగీత పితామహుడైన శ్రీ పురందరదాసులచే రచించబడిన శ్రీనివాసస్తోత్రాత్మకాలైన 63 కీర్తనల్ని ప్రకటిస్తున్నాం. శ్రీనివాసుని ఉపాసనకి ఉపయుక్తమైన విధంగా కృతుల్ని ఒక క్రమంలో పొందుపరచడం జరిగింది. దాసులవారి జీవితచరిత్ర ఇవ్వబడింది. భవిష్యత్తులో పండితుల విశేషవ్యాఖ్యానాల్తో ఈ కీర్తనల్ని ప్రచురించడం జరుగుతుంది.

తెలుగు పాఠకుల సౌలభ్యంకోసం కన్నడకృతుల్ని తెలుగు లిపిలో ప్రచురిస్తున్నాము. ప్రతి కీర్తనకూ తెలుగులో భావం ఇవ్వబడింది. మూలంలో వున్న పదక్రమంతోనే భావం ఇవ్వడం జరిగింది. ఔత్సాహికు లైన పాఠకులకి ఈ విశేష కృషి ఉపకరించగలదని విశ్వసిస్తున్నాం. భక్తివేదాంత రసభరితాలైన పురందరదాసులవారి కీర్తనల స్వారస్యం తెలుగువారికీ అందించాలనే ఉద్దేశంతో కీర్తనల భావాలను పొందుపరచడం జరిగింది.

సహృదయులైన సాహిత్యాభిమానులూ, భక్తులూ, మా కృషిని ఆదరించి, మా ఉత్సాహాన్ని ఇనుమడింపచేసి, తగిన సలహాలనూ, సూచనలనూ ఇవ్వగలరని విశ్వసిస్తున్నాం.

**అజేయ కల్లం**, ఐ.ఎ.యస్.,
కార్యనిర్వహణాధికారి,
తిరుమల తిరుపతి దేవస్థానములు,
తిరుపతి.

# ముందు మాట

ఈపుస్తకంలో కర్ణాటకసంగీతపితామహులైన శ్రీపురందర దాసులవారిచే రచింపబడిన శ్రీనివాససంకీర్తనములు, భజనకనుకూలమైన విధంగా పొందుపరచడం జరిగింది.

కన్నడభాషలో వున్న కీర్తనల పూర్తి భావం తెలుగుపాఠకులకి బోధపడకపోవచ్చును. తెలుగుపాఠకుల సౌలభ్యం కోసం కీర్తనలను తెలుగులిపిలో ముద్రించి, కీర్తనల భావాన్ని ఇస్తున్నాము. సాధ్యమైనంతవరకు మూలంలో వున్న పదక్రమంతోనే కీర్తనలకు భావం ఇవ్వడం జరిగింది.

కన్నడ కృతులకు తెలుగులో భావ వివరణను ప్రచురిస్తున్న ఈ తొలి ప్రయత్నంలో ఏమైనా దోషాలు దొర్లివుంటే, సహృదయతతో స్వీకరించాలనీ, సలహాలనూ, సూచనలనూ అందజేసి, భావరచయిత వక్కలంతం సూర్యనారాయణరావ్‌ని ఆశీర్వదించాలనీ విజ్ఞులను కోరుతున్నాం.

శ్రమతో ఈ పుస్తకాన్ని సకాలంలో ముద్రించి ఇచ్చిన తిరుమల తిరుపతి దేవస్థానం ప్రెస్ సిబ్బందికి కృతజ్ఞతలు. సహృదయుల సలహాలను సర్వదా ఆహ్వానిస్తున్నాము.

**కె. అప్పణ్ణాచార్య,**
స్పెషల్ ఆఫీసర్,
దాససాహిత్య ప్రాజెక్ట్,
**తి.తి.దే., తిరుపతి.**

# విషయసూచిక


1. ఉపోద్ఘాతము.

    (ఎ) హరిదాస సాహిత్యము

    (బి) శ్రీ పురందరదాసులవారి జీవితచరిత్ర

    (సి) శ్రీ పురందరదాసులవారి కాలము

    (డి) శ్రీ పురందరదాసులవారి సంతానము

2. శ్రీ పురందరదాసస్తోత్రము - విజయదాస కృతము.

3. శ్రీ పురందరదాసులవారి వ్యక్తిత్వము - వ్యాసరాయకృతము.

4. శ్రీనివాస సంకీర్తనలు.

5. కీర్తనల అకారాది పట్టిక.


★★★★★

# ఉపోద్ఘాతము

శ్రీ వేంకటేశం కమనీయకాయం
కామ్యార్థదం కారుణికం రమేశం
కల్పద్రుమం కామఫలప్రదం తం
చింతామణిం త్వాం శరణం ప్రపద్యే ॥
మన్మనోభీష్టవరదం సర్వాభీష్టఫలప్రదం
పురందరగురుం వందే దాసశ్రేష్ఠం దయానిధిమ్ ॥

## హరిదాస సాహిత్యము

హరిదాస సాహిత్యమునకు మూలపురుషులై ప్రస్తుతము మనకు గోచరించుచున్నవారు నరహరితీర్థులు. వీరు సాక్షాత్తూ శ్రీమధ్వాచార్యులవారి శిష్యులు. వీరి తదనంతరము అరువది నాల్గు మంది ఆద్యులు అవతరించి దాసపంథమును ముందుకు నడిపించినారు. ఈ యాద్యులలోని కొందరు పురందరదాసులవారి కన్నను పూర్వులని విజయదాసులవారు తమ సుళాదిలో తెలిపియున్నారు.

తరువాత నీదాసపంథమున శ్రీపాదరాయలు, వ్యాసరాయలు, వాదిరాజులు, విజయీంద్రులు, పురందరదాసులు, కనకదాసులు, వైకుంఠదాసులు ప్రభవించినారు. ఈ యేడుగురు, 15, 16 శతాబ్దముల మధ్య కాలమున జీవించి భూమిని పవిత్రము చేసినపూతాత్ములు. ఉపలభ్య ప్రమాణములను గమనించిన ఈ దాససాహిత్యము పండ్రెండవ శతాబ్దమందు ప్రారంభమ్మై, పదునైదు – పదునారు శతాబ్దములలో ఉన్నతినంది, తదుపరి వందసంవత్సరములు స్తబ్ధముగానుండి మరల పదిహేడవ శతాబ్దమున, అనగా విజయదాసుల కాలమున నత్యున్నతస్థానమునంది, ముందుకు సాగి ఇప్పటికినీ తలయెత్తుకొనియే యున్నదని తెలియగలదు.

శ్రీ నరహరితీర్థులవారితోనే హరిదాస పంథము ప్రారంభమైనదని చెప్పనలవికాదు. వీరి ఆచార్యులైన మధ్వాచార్యులు సైతము తమ తత్త్వములను, ఉపదేశములను 'తుళు' భాషలో రచించిరను వాదమిప్పటికినీ యున్నది. అంతేగాక వారు సంగీత శాస్త్రానుగుణముగా "ద్వాదశ స్తోత్ర"మను కృతిని రచించిరి. ఈ రచన రాగతాళ బద్ధముగ సాగినది. నేటికినీ ఉడిపిప్రాంతమున, ఈ ద్వాదశస్తోత్రము రాగయుక్తముగ గానము చేయబడుచున్నది. ఈ రచనయే నరహరితీర్థుల వారికి స్ఫూర్తినిచ్చి, ప్రభావితుల జేసి యుండవచ్చును.

'దాససాహిత్యము' అను శబ్దప్రయోగము కర్ణాటక హరిదాస సాహిత్య ప్రారంభముతోనే ప్రచారమునకు వచ్చినదని చెప్పుటకు వీలు లేదు. ఈ దాసశబ్ద ప్రయోగము పురాణములలో నెక్కువగ కనబడును. పరమాత్ముని భక్తుల చేత రచింపబడిన సాహిత్యమంతము దాససాహిత్యమే యగును. మధ్వాచార్యులవారి సాహిత్యము కూడ దాససాహిత్యమే! ఇది కేవలము కల్పితము కాదు. శ్రీమధ్వాచార్యులవారు 37 గ్రంథములను రచించినారు. మన భారతదేశమున సంఖ్యాశాస్త్రమునకు ప్రాధాన్యత అధికముగ కలదు. కవులు తాము ప్రయోగించు సంఖ్యలో నేదో యొక రహస్యమును నిక్షిప్తము చేయుదురు.

మధ్వాచార్యులవారు 37 గ్రంథములను రచించి, తాము పరమాత్ముని దాసులమనియు, తమ సాహిత్యము దాససాహిత్యమనియు స్పష్టపరచినారు. 'త' వర్గమున 'ద'కారము మూడవ యక్షరము. 'య' వర్గమున 'స'కారము ఏడవ యక్షరము. ఈ 'ద', 'స' లను చేర్చినచో 'దాస' శబ్దము వ్యక్తమగును. ఈ విధముగ దాససాహిత్య శబ్దము బహువ్యాపకమైన అర్థమున నుండి కాలక్రమమున కేవలము కర్ణాటక హరిదాసుల చేత రచింపబడిన కన్నడ కృతులకు మాత్రము స్థిరమైనది.

ఈ కన్నడ హరిదాససాహిత్యము ద్వైతసంప్రదాయమను ఆధార స్తంభమునాశ్రయించి నిలచియున్నను తన ప్రభావమును సర్వతోముఖముగ వాటినది. ఈ సాహిత్యములో కేవలము వేదాంత చర్చలే గాక, సామాన్య మానవుని సన్మార్గమున నడిపించి, భగవంతుని వైపు ఆకర్షించుటకు వలసిన సర్వసాధనములు పొందుపరచబడియున్నవి.

కలషితమైన ఈ కలియుగసమాజమున జీవించు అస్వస్థచిత్తుడైన జీవికి, సులభముగ నాచరించుటకు వీలగు ధర్మములను బోధించుచు, సారాసారపదార్థ వివేచనమును దృష్టాంతపూర్వకముగతెలిపి, మనస్సులను మలినరహితములుగా జేసి, 'హరిబీజము'ను నాటి, ముక్తిపథమును చేర్పించుటయే యీ దాససాహిత్యము యొక్క ప్రధానోద్దేశము.

ఈ దాససాహిత్యము కొన్నిచోట్ల ప్రభుసమ్మితముగాను, మిత్రసమ్మితముగానూ, మరికొన్నిచోట్ల కాంతాసమ్మితముగాను కనబడును. సందర్భోచితముగ నీ మూడు రూపములను ధరించిన యీ సాహిత్యము యొక్క ఔన్నత్యమును ఎంత వర్ణించినను ఎక్కువ కానేరదు. ఒక విధముగ నీ సాహిత్యము పరిశోధనాత్మకమగు సమగ్ర సాహిత్యము. ఈ హరిదాససాహిత్యము సువ్యవస్థితమైన మార్గమున నడచినదనిన అందులకు కారణము దీని వ్యవస్థాపకులే!

15, 16 శతాబ్దములలో నీ సాహిత్యమును వెలయించిన వ్యక్తులను రెండు తెగలుగ విభజింపవచ్చును. 1. యతులశాఖ, 2. గృహస్థాశ్రమవాసుల శాఖ.

శ్రీపాదరాయలు, వ్యాసరాయలు, వాదిరాజాలు, విజయీంద్రులు – యతులు. వీరు సంస్కృతమున శాస్త్రార్థవిచారములతో కూడిన యనేక ఉద్గ్రంథములను రచించుచు, మరొకవైపు సంస్కృతము తెలియక తత్తరపడు సుజీవులనుద్ధరించుటకై సులభ కన్నడ శైలిలో పద, పద్య, ఉగాభోగ, సుళాదులను రచించినారు.

ఇక శ్రీ పురందరదాసులవారు, కనకదాసలవారు - వీరు గృహస్థు లుగా నుండిపైనపేర్కొన్న యతుల శిష్యులై, వారు బోధించిన మార్గము ననే తత్వ సుమవృష్టిని కురిపించినారు. ఒకే సమయమున పరస్పర సహకారముతో రచింపబడిన వీరి సాహిత్యమున ఏకాభిప్రాయమును, పూర్ణత యును నిండుగా కనబడుచున్నవి. ఈ దాససాహిత్యమున తెలుపబడని విషయమేలేదనిన అది అతిశయోక్తి కానేరదు. సృష్టిరహస్యము మొదలు కొని సమాజముననున్న తప్పొప్పులవరకు అన్నియును ఈ సాహిత్యములో వివరింపబడినవి.

ఇట్టి దాససాహిత్యమున ప్రధానపురుషులై, అసదృశ సాహిత్య నిర్మాతగా పేరుగాంచినవారే శ్రీ పురందరదాసులు. ఈ మహనీయుడు సాక్షాత్తుగ నారదావతారులు. లోకోద్ధరణమునకై, పరమాత్ముని ఆజ్ఞను శిరసావహించిన నారదులే, దాసుల రూపమున ధరలో వెలసినారని, విజయదాసులు మున్నగు మహితాత్ములనేకులు తమ కీర్తనలలో విశద పరచి యున్నారు. విజయదాసులవారు :

"గురుపురందరదాసరే................. నారదరె ఈ రూపదిందలి తోరి దర్శన నీడుత" అని గానముచేసి, యీ విషయమును ధృవీకరించి యున్నారు. ఇంతేగాక వారు, నారదుడు పురందరదాసులుగా నవతరించుటకు గల కారణము సైతము -

"బంద దురితవినాశనా............ కిష్కింధ వరతుంగపాయదల్లి" అను కీర్తనలో వివరించియున్నారు.

నారదుడు ద్వాపరయుగమున నొకపర్యాయము శ్రీకృష్ణుని సభకేగి, దర్శించి, మైమరచి ఆడి, పాడి, ఆనందబాష్పముల రాల్చినాడు. నారదుని భక్తికి మెచ్చుకొని కృష్ణపరమాత్మ వరము కొరమన, ఎడతెగక నాతో నడయాడుచుండు'మని కోరుకొనినాడు. అందులకానందించి హరి, 'కలి

యుగమునందు లోకకల్యాణమునకై నీతో యాడి కీర్తిని బరయునట్లు గావింతు'నని వరమిచ్చినాడు. ఆవరమునను సరించి నారదుడు పురందర దాసుడై యవతరించినాడు. ఇదిపైన నుటంకించిన విజయదాసుల కీర్తనసారాంసము.

వేదవ్యాస ప్రణీతమగు గరుడపురాణమున

1. నారదో విష్ణుసేవార్థం వాయోరావేశతో జని
 పురందరేతి విఖ్యాతో తత్వమార్గం ప్రదర్శయన్ ॥

2. శూద్ర యోనౌ చ సంజాతో నారదః పూర్వజన్మని
 తద్దోషపరిహారార్థం రుద్రబోధితమానసః ॥

3. నానావిధపద్యమాలాం విష్ణోరర్థప్రకాశికాం
 చకార విరల ప్రీత్యై దుఃఖ ప్రారబ్ధ మోక్షిణీం ॥

అని దాసులవారి గురించి ప్రస్తావించబడియున్నది. దాసులు సాక్షాన్నారదావతారులనియు, ఒకానొక కాలమందు దాసీపుత్రుడై జనించినందున దోషపరిహారార్థము రుద్రునాజ్ఞచే, వాయుదేవునిచే ఆవేశింపబడి, పురందరదాసుడై యవతరించి, అనేక పదపద్యముల నల్లగలరని పైశ్లోకముల భావము. ఇప్పటికిని పైభావమే దాసపంథమున పరంపరానుగతముగ తెలియవచ్చుచున్నది. పురందరదాసులు నారదావతారులు గనుకనే సంగీతసామ్రాజ్యమున వీరికొక విశిష్ట స్థానమున్నది. కర్ణాటకసంగీతపితామహుడను బిరుదము సంగీతలోకము వీరి పాదములందర్పించిన నొకకానుక.

నేడు సంగీతపాఠ్యాంశములందున్న 'అభ్యాస గానవరస'ల నుండి, పిళ్ళారిగీతములని ప్రసిద్ధికెక్కిన 'లంబోదర లకుమికరా', 'కెరయనీరను కెరెగె చెల్లి', 'పదుమనాభా పరమపురుష'యను గీతములు దాసుల

రచనలేయని సంగీతజ్ఞుల కెల్లరకును విదితమే! ప్రాచీన సంగీతలక్షణ గ్రంథములను రచియించిన ఎందరో సంగీతజ్ఞులు పురందరదాసులవారిని తమ గ్రంథములందు ప్రస్తావించి వారిని గౌరవించినారు.

18వ శతాబ్దమున తంజావూరినిపరిపాలించిన 'తులజా మహారాజా' చే రచింపబడిన 'సంగీత సారామృత'మను గ్రంథమున :

''ఇతి సాలగసూడస్థ గీతానాం లక్ష్యకీర్తనం
శ్రీపురందరదాసార్యై అభియుక్తైః పురాతనైః
ప్రయుక్తేషు ప్రసిద్ధేషు లక్ష్యేషు వివిధేష్వపి
ధ్రువాదిషు త్వదుక్తాని లక్షణాని మహామతే ॥'' – అని

యుటంకించి దాసులవారిని గౌరవించినారు. (రాజా, యస్. గురురాజాచార్ గారు రచించిన 'పరిమళ' మాసపత్రికసంపాదకీయము ఆధారము)

కర్నాటకసంగీత త్రిమూర్తులలో నొకరైన త్యాగరాజ స్వామివారు తమ ''ప్రహ్లాద భక్త విజయ''మను కావ్యరచన ప్రారంభమున :

కం. దురితవ్రాతములెల్లను
పరిమార్చెడి హరిగుణములఁబాడుచూ నెపుడున్
పరవశుడై వెలుఁగు పురం–
దరదాసుని మహిమలనేఁదలఁచెద నెపుడున్ ॥

అని ప్రస్తుతించినారు.

ఇట్లు లక్షణగ్రంథకర్తలచేతను, వాగ్గేయకారుల చేతను, గాయకులచేతను బహుముఖముల కొనియాడబడిన మహితాత్ములు పురందరదాసులవారు.

★★★

# పురందరదాసులవారి జీవిత చరిత్ర

మహారాష్ట్రమున పవిత్రక్షేత్రముగా ప్రసిద్ధిగాంచిన పంఢరా పురమునకు సమీపముననున్న 'పురందరగడ' మను గ్రామమున, 15 వ శతాబ్దమున వరదప్పనాయకుడను బ్రాహ్మణుడుండెడివాడు. ఆతని సహధర్మచారిణి పేరు స్పష్టముగ తెలియుటలేదు. వరదప్పనాయకుడు బంగారవు, వడ్డీ వ్యాపారవుల మూలవున ధనవు నార్జించుచుండెడివాడు. సంతానములేదని పరితపించుచుండిన నీ దంపతులకు, శ్రీనివాసుని సేవా ఫలముగ, క్రీ.శ. 1480 వ సంవత్సర ప్రాంతమున నొక మగశిశువు జన్మించెను. శ్రీనివాస వరప్రసాదితుడగు శిశువునకు ఆ దంపతులు శ్రీనివాసనాయకుడని నామకరణము జేసిరి.

తల్లిదండ్రుల లాలనలో శ్రీనివాసనాయకుడు సర్వసుఖములతో పెరుగసాగినాడు. వరదప్పనాయకుడు బాలునకు ఆయా కాలములందు చేయదగిన చౌలోపనయనాదులగావించి, విద్యావంతుని జేసినాడు. యుక్తవయస్సున శ్రీనివాసనాయకునకు సద్వంశసంజాతయు, సదాచార సంపన్నయు నగు శ్రీసరస్వతీబాయియనునామెతో వివాహమైనది. గృహస్థాశ్రమ స్వీకారముగావించి, అతడు వ్యాపారదక్షుడై ధనమునార్జింప దొడగినాడు. ధనార్జనలో నాసక్తిపెరిగిన శ్రీనివాసనాయకుని క్రమముగ లోభము తనంతతానే యావహించినది. లోభియైన యాతని మనస్సు దాన ధర్మములనుండి బహుదూరమైనది.

తెలియక చీకటి గదిలో దూరి దిక్కుతోచక 'హా'యని విలపించు పిల్లవానిని జూచి నవ్వుచు పరుగెత్తివచ్చి, ఆ బిడ్డనెత్తుకొని, కౌగిలించుకుని వాని భయమును పోగొట్టు తల్లివోలె, భక్తబాంధవుడగు శ్రీహరి, భక్తుడు తన నిజస్వరూపమును మరచి సంసారమున కొట్టుమిట్టాడు చుండుట

చూచియు చూడనట్లుండక, తనే స్వయముగ కదలివచ్చి భవభయమును హరించివేయగలడు. ఇది యాస్వామి నైజము.

'వైకుంఠ వా పరిత్యక్షే న భక్తాన్ త్యక్తుముత్సహే'' యనికదా స్వామి సంకల్పము. ప్రకృతము కథానాయకుని విషయమున శ్రీహరి అదే వ్యవహారముగావించినాడు. సకలలోకములకు విజ్ఞానమును కరుణించు నారదులు (నారం - జ్ఞానం - దదాతీతి నారదః) ఏ ప్రారబ్ధ ప్రక్షాళనమునకో, లేక ఏదైవీకార్యనిర్వహణమునకో శ్రీనివాసనాయకుడుగా నవతరించి, ప్రస్తుతము తనను తాను మరచి అజ్ఞానమున కప్పబడి యున్నాడు.

భక్త భగవంతుల నడుమ 'మార్జాల కిశోరన్యాయము' 'మర్కట కిశోరన్యాయము' అను రెండు న్యాయములు కలవు. మార్జాలము తన శిశువు బాధ్యతను సంపూర్ణముగ తనే వహించును. అందు శిశువు చేయవలసిన దేమియును లేదు. మర్కటకిశోరన్యాయమున - మర్కటము తన శిశువు గురించిన ఏ బాధ్యతను కూడ చేపట్టదు. శిశువే తల్లి పొట్టను కరుచుకొనియుండవలెను. వదలినచో బాధ శిశువునకే! తల్లికే బాధయు నుండదు. ఇదేవిధముగ కొందరు భక్తుల బాధ్యతలను భగవంతుడే వహించగలడు. మరికొందరి విషయమున తాను బాధ్యత వహింపక, భక్తుడు తనను తలచినపుడు మాత్రము తనచేయూత నందించి, యుద్ధరింపగలడు. ఇది మర్కటకిశోరన్యాయము.

పురందరదాసుభగవంతుల సంబంధము మార్జాలకిశోర న్యాయమును పోలినది. కాలాంతర్గత, కాలప్రవర్తక, కాలనివర్తక, కాల మూర్తియగు ఆ ప్రభువు, నాయకునకు 'సుయోగము' సంప్రాప్తించి నపుడు, వామనుడై బలిని యాచించుటకరుదెంచినట్లు, వృద్ధ బ్రాహ్మణ వేషము దాల్చి, బ్రహ్మను కుమారునిగ జేసుకొని, వాని యుపనయన

మను నెపముతో శ్రీనివాసనాయకుని ఎదుటికి వచ్చి చేయిచాచి అర్థించినాడు.

ఈ విషయమును విజయదాసులవారు ''పురందరాలయ ఘట్ట దొళు నీ నిరుత ధనవను ఘళిసలు - పరమపురుషను విప్రనందది కరవనీడి యాచిసె'' అను కీర్తనమున విశదపరచినారు. మనోనిగ్రామకుడగు మహాదేవుని మనస్సునే మోహింపజేసి యుద్ధరించిన మాధవ ని మాయకు లోనుగాని వారలెవ్వరు? లోభముచే గప్పబడిన నాయ డు బ్రాహ్మణ వేషధారియైన హరికేమియు నివ్వక తన యంగడిచుట్టు ఎ త్రిప్పించాడు. దాసపంథమునననుసరించిన తదుపరి తాను పూర్వము ధనమదముచే లోభిగానుండి, స్వామి స్వయముగనర్థించినను ఏమియునియ్యక త్రిప్పిపంపినందుకు బాధపడినట్లు -

'బిన్నహకె బాయిల్లవయ్య ........ నష్టజీవనదాసె పురందరవిఠల' అను కీర్తనలో తెలుపుకొనినారు. ప్రాయశః ప్రతిమానవుడు జ్ఞానోదయమైన తదుపరి తన పూర్వజీవితపు జ్ఞాపకములను గుర్తునకు తెచ్చుకొని, యప్పటి తన దుష్ప్రవర్తనను నిందించుకొనుచు భగవంతుని ముందు పశ్చాత్తాపమందు చుండును. ఇది జ్ఞానుల స్వభానము, అనుభవ సిద్ధము కూడ. ఈ విధముగనే దాసులవారును తమ గత జీవిత దుర్వ్యాపారములను గుర్తునకు దెచ్చుకొని, వానిని స్వామి సమక్షమున విన్నవించుకొని క్షమాభిక్ష వేడుకొనినారు. ఇట్టి సందర్భములను విశదీకరించు కృతులు దాసులవారి రచనలలో ననేకము కనబడుచున్నవి. ఇట్టి గీతములు లోకోపకారార్థము చెప్పబడలేదని యనరాదు. ఈ పాటలలో, 'మోహదింద అసురారి నిన్న మరెతెనో కాయొ హరియె'' అను పాదమును, ''ఎష్టు దొరకిదరు మత్తష్టు బేకెం బాసె'' అను ఆఖరి చరణమును పరిశీలించినచో - విజయదాసులవారు చిత్రించిన

దాసులవారి గత చరిత్ర కన్నులగట్టినట్టు కనుపించగలదు. ఇదేవిధముగ, ''అపరాధి నానల్ల - అపరాధ ఎనగిల్ల అనంతమూరుతి నమ్మ పురందర విఠల'' యను కృతి గూడ దాసులవారి గత చరిత్ర కద్దము పట్టుచున్నది. పరిపూర్ణ జ్ఞానముతో తొణికిసలాడెడు భావ పరిపూర్తితో రచింపబడిన కీర్తన యిది. ఆ సర్వేశ్వరుని సర్వతంత్ర స్వతంత్రతను, జీవి యొక్క అస్వ తంత్రతను మనసున నింపుకొనిన దాసులవారు, అలనాడు స్వామి తానే విచ్చేసి, తనకజ్ఞానమిచ్చి, తనచేత ''పోయిరా, '' ఇప్పుడు కాదు!'' అనిపించి, అపరాధము చేయించిన దానిని తలంచి ఈ కీర్తనను గానము చేసినారా యనునట్లున్నది. మొత్తము మీదపై రెండు కీర్తనలు దాసులవారి గత జీవితమను చిత్రించుచున్నవి.

చాలాకాలము నాయకుని వెన్నంటి తిరిగిన శ్రీ హరి, యొకనాడు నాయకుడింటలేని సమయమున సాధ్విలలామయైన సరస్వతీబాయీ కడకేగి కుమారుని యుపనయనమునకు సహాయమర్థించినాడు. ధాన ధర్మములందాసక్తి కలిగిన సరస్వతీబాయి, బ్రాహ్మణ వేషధారియైన శ్రీ హరిచే ప్రేరేపింపబడి, తన అమూల్యమగు ముక్కరను దానముగ ధారవోసినది. ప్రీతుడైన హరి, ''అమ్మా, అర్థవంతమగు నీయీదానము ఎన్నటికినీ వ్యర్థముకాదు. నువ్విచ్చిన యీ ముక్కరతో నడువవలసిన కార్యములనేకములున్నవి!'' అని చెప్పి వెడలినాడు.

ఈ విషయమును విజయదాసులవారు ''బేసరదె భజిసురో ...... ఉత్తమళు తెగెదిత్తళాక్షణ'' యని పాడి స్పష్టము చేసినారు.

కపటనాటకసూత్రధారి ముక్కరతో నాయకుని కడకేగి, ముక్కరనందించి సరియైన వెలనిమ్మనినాడు. ముక్కరను గని నాయకుడనుమానించినాడు. ఆ బ్రాహ్మణునక్కడ నిలిపి ముక్కర నక్కడనే భద్రపరచి, గృహమునకేగి, ముక్కరను తెమ్మని సరస్వతీబాయి

నాజ్ఞాపించినాడు. దిక్కుతోచని యా సాధ్వి పతియాగ్రహామునకు తానెక్కడగురికాగలనోయని భయపడి ప్రాణత్యాగముచేయ సమకట్టినది. ఆ క్షణమున ఆర్తత్రాణ పరాయణుడగు ఆగరుడగమనుడు సరస్వతీ భాయికి ముక్కరనిచ్చి అనుగ్రహించినాడు.

దేవదేవుని పరమకృపకు పాత్రురాలైన యామె ముక్కరను శ్రీనివాసనాయకుని చేతియందుంచినది. ముక్కరనుజూచి దిగ్భ్రాంతితో శ్రీనివాసనాయకుడు అంగడికేగి, యక్కడ తను భద్రపరచినముక్కర గానక పిచ్చిపట్టిన ట్లై మరలనింటికి వచ్చి, సరస్వతీబాయివలన గత వృత్తాంతము విని, తన మనోమాలిన్యమును ఆక్షణముననే ప్రక్షాళనము చేసుకొనినాడు.

నాయకుని జీవితములో నూతనాధ్యాయమారంభమైనది. అతనికి క్రొత్తజన్మ మెత్తినట్లయినది. పశ్చాత్తాపహృదయముతో వైరాగ్యమునంది, అంతవరకు తనకు భగవంతునకు మధ్య అంతరమును కలిగించిన సంపదను గడ్డిపోచగ నెంచి పరిత్యజించినాడు. శ్రీనివాసనాయకుడు దాసుడైనాడు. జ్ఞాన భక్తి వైరాగ్యములనెడి సంపదలు తమంతతాము దాసులవారిని వరించినవి. భగవంతుని మహిమలను తన యనుభవము నకు దెచ్చిన తన పత్నిని మనసార పొగడినారు. ఈ వృత్తాంతమును దాసులవారు ''ఆదద్దెల్లా ఒళితే ఆయితు .......... తుళసిమాలెయ హాకిసిదళు'' అను కీర్తనలో తెలిపినారు.

ఈ పాటలో దాసులవారు తాము భార్య మూలకముగ సన్మార్గ ప్రవృత్తులైనట్లుగను, తత్పూర్వము తమ మార్గము 'దాసపంథము'న లేనట్లుగను వ్యక్తము జేసినారు. మొత్తము మీద నాయకుల పరివర్తనకు సరస్వతీబాయి ప్రధాన కారకురాలనునది తేటతెల్లమగుచున్నది. ఈ కృతిలో దాసులవారు ప్రతిచరణములలోను తాము తంబుర, గోపాల

పుటిక (అక్షయ పాత్ర), తలసి మాలలను ధరించుటకు సిగ్గు పడుచుండినట్లు తెలుపుకొనినారు. కాన వీరంటిలో తంబుర,గోపాలబుట్టలను ధరించు సంప్రదాయముండినదని స్పష్టమగుచున్నది . యోచించిన దాసులవారి పూర్వులు ఉత్తమదాసపంథముననుసరించియే యుండవచ్చును. ఇప్పటికినీ కొన్ని సంప్రదాయక కుటుంబములలో శ్రావణ శని వారములందు, 'గోపాళము'నకు (భిక్షకు) పోవు పద్ధతి కన్పించు చున్నది.

వేంకటేశ్వరస్వామివారి బహ్మోత్సవములకు వెడలునప్పుడు గోపాళమునకేగుట పరంపరగా వచ్చుచున్న సంప్రదాయమే. ఆ సంప్రదాయమున్న వారిండ్లలో గోపాలపుటిక – ఇత్యాదులుండగలవు. ఇట్టి ఉత్తమసంప్రదాయముగల శ్రీనివాసనాయకుల యింటిలో కూడను తంబుర, గోపాల పుటిక ఉండియుండవచ్చును.

సద్వంశసంజాతయై, యాచారధర్మముల నెరిగిన సరస్వతీ బాయియును అత్తవారింటచేరి, ఆయింటనెక్కడో మూలబడియుండిన తంబుర, గోపాలపుటికలను చూచి, చక్కజేసి, పుణ్యప్రదములైన దినములందు భర్తను గోపాళమునకేగిరమ్మని చెప్పియుండవచ్చును. దాసులవారు పరంపరాగతములైన యా సంప్రదాయములను లెక్కచేయక ''కోటీశ్వరుడనగు నేనెక్కడ? తంబుర మీటుచు గోపాళమునకు పోవుటెక్కడ? అవమానకరము!'' అని యనివుండవచ్చునేమో? కానిచో దాసులవారు;

''గోపాళబుట్టి హిడియువుదక్కె
భూపతియంతె నాచుతలిద్దె'' యనియు,

''దండిగెబెత్త హిడియువుదక్కె
మండె తగ్గిసి నాచుతలిద్దె'' యనియు,

''తులసిమాలె హోకువుదక్కె
అలసి కొండు నడియుతలిద్ధె'' యనియు -

నెందుకు కచ్చితముగ జెప్పుచున్నారు? దీనివలన దాసార్యులవారిది సద్వంశమనియు, సదాచారవ్యవహారములతో సాగుచు వచ్చిన సాంప్రదాయిక కుటుంబమనియు నిర్ధారణమగుచున్నది. మొత్తము మీద ఈ పాట మాత్రము దాసులవారి పూర్వజీవనమునకును, వంశ సంప్రదాయమునకును స్వచ్ఛమైన చిత్రీకరణమనుట సత్యము.

మరియొక సత్యము : దాసులవారు పైపాటను తమకు పత్నీవియోగము కలిగిన యనంతరము రచియించి యుండవచ్చును. రెండవ చరణములోని, ''ఆ పత్నియు తా ప్రీతియిందలి''యను పంక్తిలో ''ఆ'' యను ప్రయోగము ఈ భావనకు కారణమగుచున్నది. సద్గతి నొందిన సహధర్మచారిణిని తలచుకొని దాసులవారు, ఆమె యొనర్చిన ఉపకారమును తెలుపుచు భూతకాలార్థవాచియైన ''ఆ'' యను నక్షరమును ప్రయోగించినారు.

పశ్చాత్తప్త మానసముతో, హరిపాదపద్మ స్మరణము చేయుచు, తమనలుగురు బిడ్డలతోను, భార్యతోను - అసలైన తత్త్వమును తెలిపి, ఆత్మోద్ధారకముగావించు గురువుల నన్వేషింపుచు ప్రయాణము సాగించి నారు. ఇక్కడ నొక్క విషయము - దాసులవారు వైరాగ్యమందిన తరువాత గురువును వెదకుచు పురందరగడము నుండి నేరుగా 'హంపికి' చేరుకొనినారా, లేక తీర్థక్షేత్రములను సందర్శించుచు కొంత కాలము గడపినారాయను విషయమాలోచించవలసియున్నది.

తెలుగునాట 'సంకీర్తనాచార్యు'లనియు, 'పదకవితాపితామహు' లనియు, తొలి తెలుగువాగ్గేయకారుడనియు ప్రసిద్ధిగాంచి, సుమారు ముప్పదిరెండు వేల సంకీర్తనములను రచించిన తాళ్లపాక అన్నమాచార్యులు

మరియు పురందరదాసులు సమాగమమై పరస్పర సంభాషణము గావించిరని 'తాళ్లపాక చిన్నన్న' యనుకవి, ''అన్నమాచార్య జీవిత చరిత్ర'' మనెడి ద్విపదకావ్యమున (తిరుమల తిరుపతి దేవస్థాన ప్రచురణము) పేర్కొనినాడు. ఈ చిన్నన్న అన్నమాచార్యులవారి మనుమడు. అన్నమాచార్యుల రెండవ భార్యయగు, 'అక్కలమ్మ' యను సాధ్వియందు పెదతిరుమలాచార్యుడు జన్మించినాడు. ఈతనికి నలుగురు పిల్లలు. వీరిలో మూడవవాడు చిన్నన్న. ఇతడు దాసుల, అన్నమాచార్యుల సమాగమమును –

గద్య పద్యముల డెబ్బదిరెండు మంది
యాద్యులచేఁ గొనియాడించుకొన్న
రసికుండు శ్రీపండరంగ విఠ్ఠలుడు
కొసరెడు భక్తి చేకూరఁ జేసేత
నెనయ సంధ్యలకు నీళ్ళియ్య జేకొనుచుఁ
దనరు పురందరదాసాహ్వయుండు
పరమభాగవతుడు పరగుచు నంద–
వర కులాగ్రణియైన వైష్ణవోత్తముడు
సవరించు మురవైరి సంకీర్తనములు
కువలయంబునఁబేరుకొన్న మాత్రమున
తలఁచిన భూత భేతాళపిశాచ
ములు పారిపోవ నిమ్ములు శుభంబెసగ
విని కనియునులోన వెఱగందికొనుచు
చనితాళ్లపాకశాసను డన్నమయ్య
వెన్నునిగానె భావించి కీర్తించి
సన్నుతి చేయ నాచార్యవర్యుండు
నతని విఠ్ఠలునిగ ననయంబుదలచి
ప్రతి లేనిగతుల సంభావించెనపుడు''

అని చిత్రించినాడు. చిన్నన్న తన రచనమున అన్నమాచార్యులను, పురందరదాసులను సమస్థానములలో వర్ణించినాడు. వారిద్దరును పరస్పరము సంభావించుకొనినట్లు తేటతెల్లము చేయబడినది. చిన్నన్న రచనలో ఏకపక్షావలంబనము కనిపించుటలేదు. ఇది గమనార్హమైన గొప్పవిషయము. అన్నమాచార్యుల కాలము క్రీ.శ. 1408 – 1503 అని విమర్శకులు నిర్ణయించినారు. పురందరదాసుల జననకాలమును గురించి ముందే (క్రీ.శ. 1480) తెలియపరచడమైనది. ఇదిగాక విమర్శకులు కొందరు దాసులవారి జనన కాలము క్రీ.శ. 1480 కి పూర్వమే యని అభిప్రాయపడుచున్నారు. దీనివలన అన్నమాచార్యుల వైకుంఠయాత్రా సమయమునకు దాసులవారి వయస్సు దాదాపు 25–30 సంవత్సరముల మధ్యనుండవచ్చునని యూహింపవచ్చును.

విజయదాసులవారు తమ రచనలలో దాసులు వైరాగ్యమునొంది, సర్వమును పరిత్యజించి, భార్యాపుత్రులతో ప్రయాణమైనారని చెప్పినారు. అప్పటికి వారికి నలుగురు కుమారులుండిరనుటలో తప్పిదములేదు. అప్పటి దేశకాలానుసారముగ 20, 22 సంవత్సరముల వయస్సునకు ముగ్గురు నలుగురు పిల్లలు కలుగుట సహజమే. కనుక 22 లేక 25 వత్సరముల వయస్సున జ్ఞానము బడసిన దాసులవారు భార్యాపుత్రులతో ప్రయాణించి పండరీపురమున పాండురంగని సేవలో కొంతకాలముండి, తదుపరి క్షేత్రసందర్శనాపేక్షతో బయలుదేరి తిరుపతి చేరి, అచ్చట అన్నమాచార్యులతో, వారు వృద్ధాప్యములోనుండగ సమాగమము చేసియుండవచ్చుననియూహింవవచ్చును. మరియొకటి:

తిరుపతికి వచ్చిన తర్వాతనే దాసార్యులకు వ్యాసరాయలవారిని గురువుగా పొందవలెనను కోర్కె హెచ్చైయుండవచ్చును. లేదా దేవుని నుండి యట్టి ఆజ్ఞాసూచనలు కలిగియుండవచ్చును. అంతకు ముందు క్రీ.శ. 1486 నుండి 1498 వరకు సాళ్వ నరసింగరాయని ప్రార్థనపై

వ్యాసరాయలవారు తిరుమలపై పండ్రెండు వత్సరములు శ్రీనివాసుని అర్చనాది కార్యక్రమములను అవిచ్ఛిన్నముగా నిర్వహించియున్నారు. దీనికి తగినన్ని ఆధారములున్నవి. వ్యాసరాయలవారిని గూర్చి తెలుసుకొనిన దాసులవారు శ్రీనివాసుని ప్రేరణతో వ్యాసరాయలే గురువుగ నొందవలెనను ఉత్సాహముతో హంపి వైపు కదలియుండవచ్చును. ఈ ప్రతిపాదనకు ''వ్యాసరాయర చరణకమల దర్శన వెనగె......... గురువ్యాస మునిరాయ'' అను దాసులవారి సుళాది ఆధార భూతమైయున్నది. ఈ సుళాదిలోని రెండవ తాళమున రచితమైన విషయమును పరిశీలించినచో దాసులవారు భగవదనుగ్రహమునకు పాత్రులైనప్పటినుండి, నిరంతర ధ్యాన జప తప మంత్రోపాసనలను కొనసాగించినారనియు తదుపరి వ్యాసరాయలవారు దాసులవారి నిజతత్వము నెరిగి, ఉపదేశము చేసినారనియు వ్యక్తమగుచున్నది. ఇదే విధముగ రెండవ తాళమందలి సాహిత్యమున–

''అంకితవిల్లద కావ్యశోభిసదు
అంకితవిల్లదె యిరబారదు''

అను వాక్యములవలన, దాసులవారు వైరాగులైన వెంటనే, ఆ స్ఫూర్తితో తమకు తోచిన విధముగ, భావావేశముతో, అంకితము (ముద్ర) లేకుండా కొన్ని పాటలను పాడియుండవచ్చునని స్పష్టమగుచున్నది. ఈ రీతిని అంకితములేకనే, తమ నామముద్రలతోనే పండరీభక్తులు గానము చేసినట్లు కనబడుచున్నది.

తుకారాం, మీరాబాయి మున్నగువారు ఇట్టికోవకు చెందినవారు. దాసులవారు కూడా ఈ విధమున కృతులు రచించుచు, చివరకు సుయోగము సంభవించినప్పుడు వ్యాసరాయలవారి సన్నిధిచేరి శిష్యునిగా స్వీకరింపుడని కోరి, తమ సాహిత్యమును వారి యెదుట నుంచినపుడు

వ్యాసరాయలవారు, ''దాసార్యా, ఉత్తమమగు కృతులనే రచించితిరి కానీ అంకితములేనిదే కావ్యము శోభింపదు. మన దాసపంథమున గురువులద్వారా అంకితము నొంది, యా యంకిత నామములతోనే పరమాత్మునికి కృతులు రచించి సమర్పించుట సంప్రదాయము,'' అని యుపదేశించి, 'పురందరవిఠల'' అనెడు అంకితనామము నిచ్చియుండ వచ్చును. ఈ విధమున నూహించిననే, ''అంకితవిల్లద కావ్య శోభిసదు'' మున్నగు వాక్యములకు పరిపూర్ణత్వము సిద్ధించగలదు. దీని మూలమున ముఖ్యముగా మనకు వ్యక్తమగుచున్నదేమన, దాసులవారు గురువులైన వ్యాసరాయల చేత అంకితము పొందుటకు ముందు కొంత కాలము దేశాటనము చేసినారనియే.

తీర్థక్షేత్రములను సందర్శించుచు బయలుదేరిన దాసులవారు భగవత్ప్రేరణచేత విజయనగరము చేరినారు. ఆ సమయమున ఆ రాజ్యము సమర్థుడైన కృష్ణదేవరాయుల పరిపాలనలో అత్యంత ఉన్నత స్థితియందున్నది. ఈ సమయముననే వ్యాసరాయలవారు కృష్ణదేవ రాయల ప్రార్థనతో ఆస్థాన గురు పీఠము నలంకరించినారు. కృష్ణదేవ రాయలు పరిపాలించిన కాలమును విమర్శకులు కీ.శ. 1509 – 1530 అని నిర్ణయించినారు. కృష్ణదేవరాయులు 21 సంవత్సరములు రాజ్యపాలనను గావించినాడు. సుమారు క్రీ.శ. 1510 – 1515 మధ్య కాలమున దాసులవారు విజయనగరము జేరి వ్యాసరాయలవారిని సందర్శించి యుండవచ్చును.

వ్యాసరాయలవారు తాము పూర్వజన్మమున ప్రహ్లాదులుగా నున్నప్పుడు మాతృగర్భమున నున్న తమకు పరతత్త్వజ్ఞాన బోధ సలిపిన నారదుల యవతారస్వరూపులైన దాసులవారిని సాదరముగ నాహ్వానించి, విడిది చేయించి యొక శుభముహూర్తమున తప్తముద్రాంకితులుగ జేసి

భగవదాజ్ఞానుసారముగ 'పురందరవిఠల' యను నంకితనామము ననుగ్రహించినారు. బంగారమునకు తావియబ్బినట్టు గురూపదేశముతో దాసులవారు 'శ్రీనివాసనాయకు'డని కాక, 'పురందరదాసులు'గా ప్రసిద్ధిగాంచినారు. ఈయానందమున మైమరచి, భావావేశముతో దాసులవారు :

''హరిదాసర సంగదొరకితు ఎనగీగ ఇన్నేనిన్నేను
చిన్మయ పురందర విఠలయ్య దొరకిద ఇన్నేనిన్నేను!''

అని గానము చేసినారు. పుత్రులను గురుపాదారవిందములం దర్పించి, వ్యాసరాయలవారి సేవలో బహు సంతోషముతో కాలము గడపినారు. ఉపనిషదర్థగర్భితములగు ననేక పద, పద్య, సుళాదులను నిరంతరము రచియించి, గురుదక్షణగా సమర్పించినారు. దాసులవారి యాగమనము తరువాత కొంత కాలమునకు, సుమారు క్రీ.శ. 1521 ప్రాంతములో కృష్ణదేవరాయలకు ''కుహయోగము'' సంప్రాప్తించినది. తన శిష్యునకు సంభవించిన దుర్యోగమును నివారించి, వ్యాసరాయల వారు సింహాసనారూఢులై సకల మర్యాదలందినారు. ఈ రమణీయ దృశ్యమును పురందరదాసులవారు కడుంగడు కమనీయముగ; ''వ్యాస రాయర చరణదర్శన వెనగె'' – అను సుళాదిలోని త్రిపుటతాళమున :

'శేషావేశ ప్రహ్లాద నవతార వెనిసిదె
లేశ నిన్నంథ వెగ్గళర కాణెనో నాను'' అని అభివర్ణించినారు.

ఈ రీతి గురువుల వైభవములను, వారు తమకుగావించిన యుపకారములను స్మరించుచు, మధ్యమధ్య గురువాజ్ఞచే ననేక క్షేత్రములకు పోయివచ్చుచుండెడివారు. వారనేక క్షేత్రదర్శనముల గావించినవారని వారి కృతులవల్లనే తేటతెల్లమగుచున్నది.

''వాసుదేవన కథామృత చరితసార
వ్యాసరాయరనుజ్ఞదలి క్లుప్తనామగళ పేళువె''

అనెడు కృతిలో స్వతః దాసులవారు తీర్థక్షేత్రములకు సంబంధించి ఒక లక్ష ఇరువది యైదువేల కృతులను తాము రచించినట్లు తెలుపుకొన్నారు. ఇందు ప్రస్తుతము లభ్యమగుచున్న క్షేత్రవిషయములగు కీర్తనలలో తిరుమల క్షేత్రాధిపతియగు శ్రీనివాసునకు సంబం ధించినవే అధికముగనున్నవి.

తదుపరి దాసులవారు దేశసంచారము చేయుచు తిరుమల చేరినారు. కొంతకాలము శ్రీనివాసుని సన్నిధియందుండి, స్వామిని స్తుతించుచు గడిపినారు. ఒకదినము ఏకాంతసేవ ముగించుకొని వచ్చిన దాసులవారికి దాహమై నీరుకావలసివచ్చినది. ''వరదా, నీరుతె''మ్మని పుత్రుని పిలచినారు. భక్తితో భక్తుడు సమర్పించిన పిడికెడు పూలకు సంప్రీతుడై, ఆ భక్తునింటికి గడ్డిమోపు మోయుటకు వెనుదీయని హరి – అలనాడు, ''నారా!''యని పిలచిన ఆజామిళుని పిలుపునకు వచ్చినట్లు, దాసులవారు 'వరదా!' అనగనే తానే దాసులవారి కుమారుడైన వరదుని రూపుదాల్చి బంగారు చెంబుతో నీరుదెచ్చి యుంచినాడు.

''మమ మాయా దురత్యయా'' అని స్వామి స్వయముగ తెలిపినట్లు, బ్రహ్మాది దేవతలే మోహితులై యేమియు తెలియనివారగుచున్నారనిన, దాసులవారికి మాత్రము శ్రీనివాసుని మాయ తెలియవచ్చునా? స్వర్ణపాత్రను చూచిన దాసులవారు తమ కుమారునకు సంపద్వ్యామోహము కలిగినదని భావించి, పట్టరాని కోపమున ఆ చెంబుతోనే ఆ ప్రభువు ముఖమండలముపై కొట్టినారు. ఈ సంఘటనను పరిశీలించిన దాని వెనుక నేదైవకార్యమో, లేక దాసులవారి దుఃఖప్రారబ్ధ ప్రక్షాళనో ద్దేశమో దాగియుండునో తెలియ నెవరికి సాధ్యము?

''ఒబ్బనలి నింతాడువను.... ఒబ్బనే తా బాధ్యబాధక నాహ నిర్భీత''యనెడి జగన్నాథ దాసార్యుల వచన ప్రకారము బాధ్యాది గతుడు, బాధకస్థితుడు, బాధ్యుడు, బాధకుడు అయిన శ్రీహరి సంకల్పము చేతనే సర్వము క్షణములో జరిగిపోయినది. దెబ్బ తినిన పుత్రవేషధారియగు శ్రీనివాసుడు అటనుండి వెడలినాడు. కొన్ని క్షణముల నంతరమక్కడికి వచ్చిన నిజపుత్రునిగని దాసులవారు సంపద్విషయమును గురించి తెలుపుచు, ''పుత్రా, సంపత్తు స్వామియందలి భక్తి ప్రపత్తులను అడుగంటింప జేయు మహావిపత్తు. వేగిరమా స్వర్ణపాత్రమును శ్రీనివాసుని 'హుండీ' (కోశము) యందు సమర్పింపుము. నేను కొట్టిన దెబ్బ బాధించుచున్నదా ?'' అని అడిగినారు.

తండ్రిగారి ఉపదేశ - సాంత్వనవచనములకాశ్చర్యపడిన కుమారుడు, ''నావద్ద యే స్వర్ణపాత్రయును లేదు. మీరు నన్నెప్పుడు కొట్టితిరి? నేనిటకు రానేలేదు!'' అనినాడు. ఆ మాటలతో దాసులవారికి వాస్తవము గోచరించినది. ఆ స్వామియే పుత్రరూపమున వేంచేసి తన చేత దెబ్బ తినినాడు! జరిగిన అపచారమునకు విలపించి, స్వామిని క్షమాభిక్ష వేడినారు. ఆపై కొంతకాలము స్వామిని సేవించి, పయనమ్మై పండరీపురము చేరి పాండురంగని సేవయందు నిమగ్నులైనారు. తిరుమలపై స్వామిని కొట్టిన యపరాధమునకు పరిహారము కావలెను గదా!

పండరినాథుని సన్నిధియందు నిత్యము నర్తనము చేయుచు సేవించు దేవదాసి యొకతెయుండెను. ఒకనాడు రంగడు దాసులవారి రూపమున, తన హస్తమున విరాజిల్లుచున్న కంకణమును కొనిపోయి ఆ దేవదాసి కొసంగినాడు. తనస్వామి సేవాసక్తికి మెచ్చిన దాసులవారు దయతో తనకు దానినిచ్చుచున్నారని యామె పరిగ్రహించినది. మరునాడు దేవాలయమున అర్చకుడు స్వామి కంకణముగానక భయముతో తద్వృత్తాంతమును అధికారులకు తెలియజేసినాడు. దేవదాసి, యథాప్రకారము

దేవాలయమున నృత్యము సలుపుటకు వచ్చినది. దాసులవారి రూపమున స్వామి యొసగిన కంకణము ధరించినది. అధికారులు గమనించినారు. విచారణ ప్రారంభమైనది. భయపడిన వేశ్య దాసులవారు తనకాకంకణ మిచ్చినట్లు తెలియజేసినది.

దాసులవారినధికారులు ప్రశ్నించినారు. ప్రభువాడిన నాటకమని భావించిన దాసులు మౌనము వహించినారు. ఆ మౌనము నపరాధాంగీకారముగనెంచి యధికారులు శిక్షానిర్ణయము గావించినారు. విఠలమందిరమున స్తంభమునకు కట్టివైచి, కొట్టి బాధించినారు. దాసులవారనుభవించవలసిన దుఃఖ ప్రారబ్ధము ముగిసినది. తక్షణమే భక్త బంధువగు హరి జరిగిన దంతయును అధికారులకు సూచించి, దాసులవారిని బంధవిముక్తులజేయించినాడు. ఈ విషయమును దాసుల వారు :

''ముయ్యాక్కె ముయ్య తీరితో – జగ
దయ్య ఎన్నయ్య కాయయ్య పంఢరిరాయ''

అను కీర్తనలో వివరించినారు. ఇది దాసులవారికి, శ్రీహరికి మధ్య నడచిన ఒక రమణీయ మైన వ్యవహారము.

''భగవంతుడు తిరుమలలో దాసులవారికి పుత్రరూపముతో స్వర్ణపాత్రమున నీరందించినాడు. దాసులవారి రూపమున పంఢరీపురమున వేశ్యకు కంకణమొసగినాడు'' అను నీకథ 'వరదేంద్ర హరిదాస సాహిత్యమండలి'వారు ప్రచురించిన ''శ్రీ పురందరదాసరు'' అను పుస్తకమునందలి పాటల యాధారముతో వివరించబడినది. ఆ పుస్తకమున ప్రాతఃస్మరణీయులగు గోరాబాళ్ హనుమంతరాయలవారు, ''రఘునాథ యతులు దాసులవారి వ్యక్తిత్వమును కన్నులారగాంచి, మురిసి పాడిన పాట'' యను పీఠిక వ్రాయుచు :

'వెంకటేశన యాత్రెగె దాసరు పోవాగ
వెంకటేశనెంబ శిష్యన కూడికొండు''
అనుపాటను ముద్రించినారు....

ఇట్లు తీర్థయాత్రలు చేయుచు, ఆయాక్షేత్రగత మూర్తుల, తీర్థముల మహిమలను మనసార వర్ణించుచు సాగిన దాసులవారు – ఒక ప్రదేశమున – (కమలాపురమని కొందరు, తిరుపతియని మరికొందరు అభిప్రాయ పడుచున్నారు.) భగవత్ప్రేరణమున కనుగుణముగ ఉత్తమ రీతిలో సమారాధనము చేయుట కుద్యమంచినారు. దాసులవారు చేయు సమారాధనమనిన వచ్చు భక్తులకు కొరతయా ? తండోప తండములుగ వచ్చిచేరినారు. వారందరకు తమకడ నున్న నేయి సరిపోదని దాసులవారు అనుకొనినారు. అందువలన వెంటనే అప్పణ్ణ యను శిష్యుని నేయి తెచ్చుటకంపినారు. కాలాతీతమగుచున్నది. అప్పణ్ణ యెంతకును తిరిగి రాలేదు. భోజన కాలము దాటి పోవుచున్నందున దాసులవా రాందోళన చెందుచున్నారు. భక్తుని ఆవేదన గ్రహించి, భగవంతుడు తానే అప్పణ్ణ రూపమున నేతికడవతో కదలివచ్చినాడు. దాసులవారి యారాటము తగ్గినది. అందరికినీ నేయి వడ్డించు కార్యమును అప్పణ్ణ రూపముననున్న హరియే చేపట్టినాడు. ఘుమ ఘుమలాడు నేయి విస్తర్లలో కాలువలై ప్రవహించినది! ఎంత వడ్డించినను తరుగుటలేదు!

''శిరదింద పూర్ణను కరదింద పూర్ణను
పరమగుణగణ పరిపూర్ణ''

అని గురు జగన్నాథదాసులవారు 'కోలు' పాటలలో శ్రీహరి పరి పూర్ణత్వమును కొనియాడినారు. సర్వతో పూర్ణుడైన భగవంతుడే నేతికడవనందుకొని నిలచినప్పుడు అపూర్ణత యెక్కడిది? సమారాధన సక్రమముగ సంతోషముగ సమాప్తమయినది. 'నేతితో చేతులు

కడుగుకొని', తృప్తులైన అతిథులు దాసులవారిని మనసార ప్రశంసించుచు తరలినారు. ఆనందముతో దాసులవారు, అంత చక్కని నేతిని తెచ్చిన అప్పణ్ణను ప్రశంసించదలచి చూడ, మాయారూపుడగు అప్పణ్ణ ఎప్పుడో మాయమైనాడు. అంతలో, భోజనములు ముగించుకొని నేతి ఘుమఘుమలను మెచ్చుకొనుచు తిరిగిపోవుచున్నవారిని చూచుచు అప్పణ్ణ ఉత్తకడవతో వచ్చి నిలచినాడు. ''ఊరంతయు గాలించినను నేయి దొరుకలేదు. నేయిలేకనే భోజనము లెట్లు ముగిసినవి?'' అని ప్రశ్నించినాడు.

దాసులవారు ఆశ్చర్యముతో, ''ఇటులనుచున్నావేమి? నీవే కదా నేతిని తెచ్చి వడ్డన సైతము చేసితివి?'' అని ప్రశ్నించినారు. 'నేనిప్పుడే తిరిగి వచ్చితిని. నేయి లభ్యము కాలేదు !'' అనినాడప్పణ్ణ ఆశ్చర్యముతో. దాసులవారు దిగ్భ్రాంతి చెందినారు. వారి కన్నులనుండి ఆనంద బాష్పములు రాలినవి. రోమాంచమయినది. కంఠము గాద్గదిత మైనది. ఆ భక్త బంధుని వాత్సల్యమును మనసార :

''హూవ తరువర మనెగె హుల్లతరువ
అవ్వలకుమీరమణ ఇవగిల్ల గరువ....
.... అండ జాధిప నమ్మ పురందరవిఠలను
తొండరిగె తొండనాగి సంచరిసుతిహను''

(శ్రీహరి తనకు భక్తితో పూలు సమర్పించినవారి ఇంటికి గడ్డి మోయగలడు యను భావముతో స్వామి కరుణను ప్రస్తుతించిన పాట) - అని కొనియాడినారు. ఈ వృత్తాంతమును దాసులవారొక పాటలో సంక్షిప్తముగ :

''ఎందప్పి కొంబె రంగయ్యన
..............................

అప్పణ్ణ భాగవతన రూపవుతానాగి
తుప్పద బింది[illegible]తంద సర్వశయనన'' అని తెలిపినారు.

తమ యానందమునకు ప్రతిరూపములైన పాటలేగాక, అనేక శ్రుతిస్మృతిపురాణ రహస్యములను వెలువరించు కీర్తనలను, సమాజో ద్బోధకములగు నీతిదాయకములైన కృతుల రచియించి లోకమునకు విశేషానందము కలుగజేసినారు. దాసులవారి కృతులు 'ఏదో యొకతెగకు మాత్రమే సంబంధించినవి కాక, సర్వతోముఖములై, సమాజోద్ధారణకు మార్గదర్శకములై భాసిల్లుచున్నవి. వారి సాహిత్యము విశ్వసాహిత్యమైనది. వారి కీర్తనలు గురువులైన వ్యాసరాయల నుప్పొంగింపజేసినవి. వానిని అసామాన్యములుగా భావించి, ఉపనిషదర్థ బోధకములను భావనతో వ్యాసపీఠమున'' నిడి గౌరవించినారు. ప్రతి దినము నడచు విద్వద్గోష్ఠి యందు స్వీయరచితములైన కృతులను గానము చేయుట, వానియందలి ఉపనిషదర్థములను, పురాణ రహస్యములను వ్యాసరాయలవారు పన్యసించుచుండుట జరుగుచుండెడిది.

ఒకనాడు వ్యాసరాయ మఠమున నుండు నొక సేవకుడు వ్యాస పీఠము పైనున్న దాసులవారి కీర్తనల ప్రతిని గాంచి, – కన్నడగీతములేమి, వ్యాసపీఠమున నుండుటేమి?యని అల్పబుద్ధితో నాప్రతిని తీసి క్రింద పెట్టినాడు. ఆతడావలబోయి, తిరిగి వచ్చి చూడగా నాప్రతి మరల వ్యాస పీఠముపై నుండినది! మరల నెవరో దానిని పీఠముపై నుంచిరని యెంచి, సేవకుడు దానిని క్రిందనుంచబోయినాడు. ఈ దృశ్యమును చూచి వ్యాస రాయలవారు ''నాయనా, అవి సామాన్యమైన కీర్తనలు కావు. సాక్షాత్తుగ ఉపనిషత్తుల ప్రతిరూపములే''యని వాస్తవము నాతని కెరింగించినారు. అప్పటినుండి దాసకృతులకు 'పురందరోపనిషత్తు''లను పేరు సుస్థిర మైనది. జ్ఞానవరేణ్యులగు వ్యాసరాయలవారు అనుగ్రహించిన 'పురంద

రోపనిషత్తు'' అను బిరుదము పైకథకు ప్రామాణికమై యిప్పటికిని నిలచియున్నది.

''నిమ్మ భాగ్య దొడ్డదో – నమ్మ భాగ్య దొడ్డదో.........

..... నిమ్మ భాగ్య దొడెయ నమ్మ పురందరవిఠల''

యను పాట దాసులవారి వైరాగ్యమునకు ప్రతిరూపము. ఈ కీర్తన గురించి ప్రచారముననున్న కథాస్వరూప మీ క్రింది విధముగ నున్నది :

విజయనగర సామ్రాజ్యాధిపతియగు కృష్ణదేవరాయల గురువులైన వ్యాసరాయలవారు పాఠ ప్రవచనములచేత రాజాను సన్మార్గమున నడపించుచు, హరిసేవా తత్పరులై కాలము గడుపుచున్నారు. వ్యాసరాయలవారి సాన్నిధ్యము చేత, రాజు దక్షతతో రాజ్యము సుభిక్షమై, సుఖశాంతి నిలయమై యొప్పారుచున్నది. సకల సంపదల కాలవాలమై యలరారుచున్న విజయనగరమున, వ్యాసరాయలవారి శిష్యులైన పురందరదాసులవారు ప్రతినిత్యమును ప్రాతఃకాలమున యాయవారమునకు (బిక్షకు) పోవుచుండెడివారు. నగరమును పవిత్రము చేయుటకీ యాయవారము దాసులవారికొక నెపమైయుండినది. ఈ యాయవారము సలుపుచు వారు సమాజమునకవసరములైన యుపదేశములను, హరినామ మహాత్మ్యమును కృతులరూపమున గానము చేయుచుండెడివారు.

''రాగి తందిరా భిక్షకె రాగితందిరా

యోగ్యరాగి భోగ్యరాగి భాగ్యవంతరాగి నీవు....

గురువిన పాద పద్మవ స్మరిసువరాగి

పరమ పుణ్యవను మాడువ రాగి

పురందరవిఠలన సేవిప రాగి''

దాసులవారు యాయవారమున కేగినప్పుడొక సాధ్వి రాగిధాన్యమును (రాగులు లేక సైదలు) భిక్ష వేసినది. ఆ 'రాగి' శబ్దములోని విశిష్టత

నాధారముగ గైకొని ఉత్తమమైన ఉపదేశము నందించుచు పై కీర్తనను పాడియున్నారు.

దాసులవారిపై గౌరవము, అభిమానముగల కృష్ణదేవరాయ లొకనాడు వ్యాసరాయగురువులతో దాసులవారి విషయము ప్రస్తావించి, ''స్వామీ, మీ యభిమాన శిష్యులైన పురందరదాసులవారు భిక్షకేగి కష్టపడుటెందులకు? ఇది నాకు బాధ కలిగించుచున్నది. వారికి కావలసిన దంతయు నేనేర్పాటు చేయించగలను'' అని విజ్ఞాపనము చేసికొనినాడు. అందులకు వ్యాసరాయలవారు ముసిముసిగ నవ్వి, ''రాజా, దాసులవారు భిక్షకేగుట కేవలము ఉదరనిమిత్తము కాదని మా యభిప్రాయము. మీరువారికి సకల సౌకర్యములు కలుగజేయుదుమన్న సంతోషమే! కానీ, దాసులవారు సకల సంపదలను త్యజించి వచ్చిన వైరాగ్యనిధి! మీ ధనమపేక్షించి నిత్య కర్మయగు యాయవారమును మానరు. కావలెనన్న ప్రయత్నించి చూడుడు'' అనినారు.

గురువునాజ్ఞతో కృష్ణదేవరాయలు ప్రత్యక్షముగ ధనమిచ్చిన దాసులవారు స్వీకరించరని యెంచి, యాయవారమునకు వచ్చినప్పుడు వారికి తెలియకుండ జోలెయందు విలువైన రత్నములను భిక్షగా సమర్పింపజేసినాడు. మరుదినము దాసులవారు యథాప్రకారము నారాయణనామ సంకీర్తనతో సంసారమునసుప్తులైన జీవులకు హెచ్చరికలు జేయుచు భిక్షకు బయలుదేరినారు. మరల రాజు, వారిజోలెలో రత్నాలు పోయించినాడు. ఇదేవిధమున వారము దినములు గడచినవి. దాసులవారు మాత్రము యాయవారము మానలేదు! కృష్ణదేవరాయలకు సంశయాశ్చర్య ఖేదములు కలిగినవి.

ఒకనాడు వ్యాసరాయలవారు, దాసులవారు ఉండగా రాయలు ఈ విషయమును బయట పెట్టినాడు. అందుకు దాసులవారు, ''మా జోలెయందెవరేమి సమర్పించుదురని మేమెన్నడును చూడలేదు. భక్తుల

చేత భగవంతుడు అభిమానముతో ఇప్పించినట్లు భావించి గృహిణికి అందించునంతవరకే మా కార్యము. మీరు సమర్పించిన రత్నములు సరస్వతి తీసియుంచినదేమో విచారించెదము'' అని ప్రత్యుత్తరమొసగి, సాధ్వీమణియగు సరస్వతీ బాయి నీ విషయమడిగినారు. ఆమె యా రత్నములన్నింటిని తులసిబృందావనమున కలంకరించియున్నది! భర్తకీవిషయమెరిగించినది. లోభియగు భర్తను సన్మార్గగామిగ జేసిన సాధ్వికదా, యామె! విషయము తెలిసి కృష్ణదేవరాయలాదంపతుల వ్యవహారమునకు ముగ్ధులైనారు. వారి వైరాగ్యము నెంతేని కొనియాడినారు. వ్యాసరాయల యానందమునకు మేరయుండునా! ఈ సంఘటనకు పుష్టి కలిగించుటకాయనునట్లు వ్యాసరాయలవారు –

''దాసరెందరె పురందరదాసరయ్య

(దాసులనిన పురందరదాసులయ్య)

పూతాత్మ పురందర దాసరివరయ్య''

అను కృతిని రచియించి గానము చేసినారు. గరువులు శిష్యులను పొగడుట క్రొత్తకాదు. వ్యాసరాయలవారు తమ శిష్యులగు పురందర దాసులను పొగిడినట్లే వ్యాసరాయలవారిని వారి విద్యాగురువులగు శ్రీ శ్రీపాదరాయలు (సాక్షాత్తు ధ్రువాంశ సంభూతులు) రెండు కీర్తనలు రచించి పొగడినారు. దాసులవారి జీవితములో జరిగినపై సంఘటనమున మధురతయు, లోకమునకు నీతియు వెల్లివిరియుచున్నవి.

ఇంక దాసులవారి సహచరులు, మిత్రులు అని చెప్పదగిన వ్యక్తి కనకదాసులవారు. వీరు సైతము తొలత దాసులవారివలె అధికా రైశ్వర్యములతో తులతూగి భగవదనుగ్రహమున వైరాగ్యమంది ''కాగినెలెయాదికేశవ'' యను నంకిత నామమంది, అనేకపదపద్యములు రచించినారు. వీరికి 'బాడదాదికేశవ', 'ఆదికేశవ', 'కనక' యను ముద్రలు

కూడ నున్నవి. ఇదే విధముగ దాసులవారికి శ్రీవాదిరాజులు, వైకుంఠదాసుల-తో అత్యంత మైత్రియుండినది. మొత్తము మీద దాసులవారి బలగము అపురూపమైనది. ఇట్టి మహితాత్ముల పదధూళిచే పునీతమైన విజయనగరము భూలోక స్వర్గమే! అందుకే శ్రీ గురు జగన్నాథదాసాచార్యులు (కోసిగి స్వామిరాయాచార్యులు) వ్యాస రాయలవారి చరిత్రను వర్ణించుచు హంపి స్వర్గమునకన్న మిన్నయైన దనినారు.

''నారదరెతా దాసపురందర
సూరి తనయనెకనక తా జం -
భారియె వైకుంఠదాసరు వ్యాసప్రహ్లాద
ఈరు ఎరడు జనరు సర్వద
మారనయ్యన ప్రేమపాత్రరు
సేరి ఇరువదరింద పంపా నాకకిన్నధిక

-అని కొనియాడినారు.

నారదులు బ్రహ్మమానస పుత్రులు. భాగవతాది పురాణములలో వీరి గురించి కావలసినన్ని యుదంతములున్నవి. ముల్లోకములందు సంచరించుచు, దుష్టశిక్షణ శిష్టరక్షణ కార్యక్రమములలో తమ సేవను ఆ హరిప్రేరణచేత నందించి, కార్యములసాధించి లోకకల్యాణమునకై నిరంతరము పాటుపడు మహితాత్ములు నారదులు. అనవరతము 'మహతి'తో భగవంతుని అమల గుణగణములను గంగాప్రవాహమువలె గానము చేయుచు లోకముల పావనము చేయు పూతాత్ములు. వీరి భగవన్నామ సంకీర్తనమునకు విరామము లేదు. ఇట్టి మహనీయులు పురందరదాసులై యవతరించినమీదట దాససాహిత్య సంపత్తి యొక్క పరిణామ మెట్టిదో విజ్ఞులూహించుకొనవచ్చును.

దాసులవారు తమ జీవనకాలమున నాలుగు లక్షల ఇరువది యైదు వేల కృతులు రచించినట్లు తెలియుచున్నది. స్వతః దాసులవారు "వాసుదేవన కథామృతసార" యను కీర్తనలో తాము రచించిన కృతులను, వాటి స్వరూపములను, సంఖ్యను స్పష్టము చేసినారు. కృతుల విభాగస్వరూపమీక్రింది విధముగ నున్నది.

| | | |
|---|---|---|
| పుణ్యతీర్థ మహిమా ప్రతిపాదకములు | : | 1,25,000 |
| మధ్వాచార్యాది గురుపరంపరా మహిమా ప్రతిపాదకములు | : | 25,000 |
| సుళాదులు | : | 64,000 |
| బలువృత్త నామములు | : | 36,000 |
| శ్వేతద్వీప, అనంతాసన, బ్రహ్మలోక, దిక్పాలక మహిమా పదములు | : | 60,000 |
| హరి మహిమా ప్రతిపాదకములు | : | 40,000 |
| అహ్నిక, ఏకాదశి, జన్మాష్టమి, గండకీ శిలా మహిమా ప్రతిపాదకములు | : | 75,000 |
| మొత్తము | | 4,25,000 |

(వరదేంద్రసాహిత్యమండలివారు ప్రకటించిన కృతుల వివరము ననుసరించి)

పై విషయమును ధృవీకరించుచు వీరి శిష్యులగు విజయ దాసులవారు స్వయముగ :

"జగదపావన్నద గోసుగవాగి సురముని....
దాసర పోరెదంతె పోరెవ విజయ విఠల"

అను సుళాదిలో పురందరదాసులవారు నాలుగు లక్షలాయిర్వై ఐదు వేల కృతులను రచించిరని స్పష్టము చేసినారు. వీరే :

''అడిగళిగొందిపె నా పురందరగురువే

....................................

ఎరడెరడు లక్షదిప్పత్తైదు సావిర

వరనామావళి హరిగె అర్పిసిదె''

అని వ్రాయుచు తమ పై వాక్యమును సమర్థించుకొనినారు. ఇంతేగాక 'లక్ష్మీపతి విఠల' యను వారు పురందరదాసస్తోత్రాత్మకమగు సుళాది రచించుచు – అందు త్రిపుటతాళమున :

''ధరెయొళు గురుగళు నరహరి మహిమెయ

చరణగళలర్పిసిద పరమభాగ్యవంత''

అని వ్రాయుచు పురందరదాసులవారు ''సాపాదీరెరడు లక్షవను'' – అనిన నొకపాదమునుండి – (25 వేలు) సహితమగు రెండు, రెండు లక్షల (4 లక్షలు) కృతులను రచించినారని, విజయదాసులవారు ''త్రిపాద పూర్తిగైసి'' అనగా – 75 వేల పాటలను (25X3) రచించిరనియు స్పష్టము చేసినారు.

వ్యాసరాయలవారు కాలనామక పరమాత్ముని ఆజ్ఞమేరకు క్రీ.శ. 1539 వ సంవత్సరము (హేవిళంబి నామ సంవత్సర ఫాల్గుణ బహుళ చవితి) ఎల్లరూ చూచుచుండ 'హంపి' యందలి ''నవబృందావన గడ్డ''యను ప్రసిద్ధక్షేత్రమున లయచింతనాపూర్వకముగ దేవతలు సుమవృష్టికురియించుచుండ వైకుంఠయాత్ర గావించినారు. ఈ రమణీయ దృశ్యమును కన్నులగాంచిన పురందరదాసులవారు :

''చిత్తైసిద వ్యాసరాయ చిత్త జనయ్యన బళిగె

.........................................

అరవిందనయ్య పురందర విఠలను
సిరి సహితది బందు కరపిడి దెత్తిద్దు కండె''

– అని వర్ణించినారు.

గురువులు వైకుంఠయాత్ర చేసిన కొంతకాలము తదుపరి పురందరదాసులవారు రానున్న విజయనగర సామ్రాజ్యపతనము నూహించి, సుమారు తమ 84 వ ఏట రక్తాక్షినామ సంవత్సరపుష్యమాస, అమావాస్యనాడు ఇహలోక యాత్ర ముగించి స్వస్థానమునకు పయనమైనారు. ఈ విషయమును దాసులవారి పుత్రులలో నొకరైన గురుమధ్వపతి విఠలదాసులవారు :

''తెరళిదరు హరిపురకిందు పురందరదాసరాయరుదీనబంధు
..........................................................................
వర వేదతుల్య పదగళ సంఖ్యయ మాడి గురుమధ్వ పతి విఠలన
స్మరిసుతలి''

అను కృతిలో చిత్రీకరించినారు. నేటికిని హంపి సమీపమందలి తుంగభద్రా నదీతీరమున దాసులవారి జ్ఞాపకార్థముగా – నొక మంటపమున్నది. ఇది ''పురందరదాస మంటప''మని పిలువ బడుచున్నది. దాసులవారు తమ నిత్యాహ్నిక కార్యక్రమములనీ మంటప మందే చేయుచుండెడివారని ప్రతీతి. తుంగభద్రానది కూడా పవిత్రత నందగోరికాబోలు నీ మంటపమునంటి ప్రవహించుచున్నది.

★★★★★

## పురందరదాసులవారి కాలము

కర్ణాటకసంగీతపితామహులని ప్రసిద్ధులై, భక్తి, జ్ఞాన, వైరాగ్యముల మూర్తిమత్స్వరూపులైన శ్రీ పురందరదాసులవారి కాల నిర్ణయము గావించుట సులభము గాకపోయినను, మహనీయుల యభిప్రాయము లందు సామరస్యము కనఁబడుచున్నందున – సాధ్యమే యనిపించు చున్నది. పురందరదాసులవారి కుమారుడగు మధ్వపతివిఠలదాసులు, మరియు నదేపరంపరలో వచ్చిన విజయదాసులు, దాసులవారి చరిత్రను వర్ణించుచు, వారి నిర్యాణ కాలమును సూచించి యున్నారు. మరియు "పురందరదాసర మహాత్మ్య" మనెడు సంస్కృత గ్రంథమున కూడా పై విషయము పేర్కొనబడినది.

"అఖిల కర్ణాటక శ్రీ పురందరదాసుల 400 సం॥పు ఉత్సవ మండలి, ధార్వాడ్"వారు పై సంస్కృత గ్రంథమును గురించి తమ "సంకీర్ణసంగ్రహ" మనెడు నారవ సంపుటిలో పేర్కొనియున్నారు. ఈ సంస్కృత ఖండ కావ్యమున :

"పార్థశూన్య శతి హరియుతే శాకేహ్యా భూదయమ్ ।
భిదావసు శ్రుతి హరియుతే వైకుంఠమాపః ॥"

–యనెడు శ్లోకమున దాసులవారి జననకాలమును, వైకుంఠ యాత్రాకాలమును కవి మార్మికముగ సూచించినాడు.

ఈ శ్లోకమున ప్రథమపాదమునందు ప్రయుక్తములైన "పార్థ, శూన్య, శ్రుతి, హరి"యనెడు పదములు దాసులవారి జననకాలమును, రెండవ పాదమందలి "భిదా, వసు, శ్రుతి, హరి" యను శబ్దములు వారి వైకుంఠ యాత్రా కాలమును సూచించుచున్నవి. ఇందు 'పార్థ' శబ్దము

అర్జున, కర్ణుల నిరువురను సూచించును గనుక ''2''యను సంఖ్యను, 'శూన్య' శబ్దముచే '0'ను, 'శ్రుతి' శబ్దము నాలుగు వేదము లను సూచించుచున్నది గనుక '4' ను, ''ఏకో - నారాయణో హరిః''యనియున్నందున 'హరి' శబ్దముచే '1'ని గ్రహియించి యీ సంఖ్యలన్నింటిని క్రమముగ జోడించిన ''2041''యగును. ''అంకానాం వామతో గతిః''యను నియమముననుసరించి - 2041, శాలివాహన శకసంవత్సరము '1402' గా నేర్పడుచున్నది. ఈ 1402 క్రీస్త శకమున '1480' యగును. ఇదేవిధముగరెండవ పాదము నందలి 'భిదా' యనెడు శబ్దము పంచభేదములను సూచించును గాన ''5'' ను, 'వసు' శబ్దము 'అష్టవసువు'లకు వాచకముగాన ''8'' ని, 'శ్రుతి' శబ్దముచే ''4''ను, 'హరి' శబ్దముచే ''1''ని స్వీకరించి, పై నియమానుసారము సరిచూచిన '1485' వ శాలివాహన శక సంవత్సర మేర్పడుచున్నది. ఈ 1485 శాలివాహన శక సంవత్సరము క్రీ.శ. 1564 వ సంవత్సరమగుచున్నది. దీనివలన దాసులవారి జననకాలము క్రీ.శ. 1480 అనియు, వైకుంఠయాత్రా సమయము క్రీ.శ. 1564 అనియు తేటతెల్లమగుచున్నది.

విజయదాసులవారు ''జగదపావన్నదగోసుగవాగి సురముని'' యనెడు సుళాది యందు ''రక్తాక్షి వత్సరద అర్కవార ఇందుక్షయ యుక్త పుష్యమాసది'' - యనుచు శ్రీ పురందరదాసులవారు, రక్తాక్షివత్సరము, పుష్యమాస అమావాస్య, ఆదివారమునాడు పరమ పదించిరని స్పష్టము చేసినారు. కానీ యిందలి రక్తాక్షి సంవత్సరమే శతమానమునకు సంబంధించినదో తెలియుటలేదు. గణిత శాస్త్రరీత్యా నీ రక్తాక్షి సంవత్సరమును, పై సంస్కృత కావ్యమున పేర్కొనబడిన దాసుల వైకుంఠయాత్రా కాలమును దృష్టియందుంచుకొని గమనించిన శాలివాహన శకవర్షము 1486 అగును. అనగా, క్రీ.శ. 1565 వ

సంవత్సరమగును. డాక్టర్ హెచ్. కె. వేదవ్యాసాచార్యాది విమర్శకులును దాసులవారి కాలమును క్రీ.శ. 1480 – 1564 అనియే నిర్ణయించినారు.

దాసులవారి గురువులగు వ్యాసరాయలవారి కాలమును విమర్శకులిదివరకే క్రీ.శ. 1447 – 1539 అని తీర్మానించినారు. ఇదియును గాక విజయనగరసామ్రాజ్యమును పాలించిన కృష్ణదేవ రాయలు క్రీ.శ. 1509 లో పట్టాభిషిక్తుడైనాడు. ఈతనికి క్రీ.శ. 1521 లో కుహయోగము సంభవించగా, గురువులైన వ్యాసరాయలాదోషమును నివారించి, తాము పట్టాభిషిక్తులై రాజ్యపాలన మొనర్చినట్లు ఆధారము లున్నవి. ఆ రమణీయ దృశ్యమును శ్రీ పురందరదాసులవారు ''వ్యాసరాయర చరణకమల దర్శన''యను సుళాదియందు వ్యక్తీకరించియున్నారు. అంతేగాక దాసులవారు వ్యాసరాయలవారి వైకుంఠయాత్రను గానము చేసియున్నారు. ఈ కారణములచే దాసులవారు వ్యాసరాయలవారి యనంతరము కూడ జీవించియున్నారని ధృవీకరించ బడుచున్నది. పై పెచ్చు దాసులవారి కృతులలో విజయనగర సామ్రాజ్య పతనకాల మందలి మహమ్మదీయ దురాక్రమణచర్యలు (క్రీ.శ. 1565) వ్యక్తమగుచున్నవి. ఉదాహరణమునకు : ''ఖళర నోటవే హోవల్లవె'' యను సుళాది ఆనాటి మహమ్మదీయుల దురాక్రమణను, వారి దుండగములను, హింసా ప్రవృత్తిని, మతోన్మాదమును సూచించుచున్నది. ఇందు దాసులవారు ''పాషండర కూడె కాళగ'' యనెడు శబ్దములను ప్రయోగించి విజయనగర సామ్రాజ్యాధిపతులకు, మహమ్మదీయులకు మధ్య తలెత్తిన యుద్ధారంభమును స్పష్టముగ సూచించియున్నారు. భారతీయ సంస్కృతీ ధర్మముల్పై మహమ్మదీయులు జరిపిన దాడులను తెలుపుచు, ఆ చర్యలు తాత్కాలికములనియు, శ్రీ పురందరవిఠలుడు మరల అధర్మ నిర్మూలన మొనర్చి, ధర్మమునున్నతస్థితియందు నిలువబెట్టగలడనియు చాటినారు. కావున దాసులవారు శత్రువల దురాక్రమణను కన్నులార గాంచి, యిక

నివసింపదగదని తలంచి వైకుంఠయాత్ర చేసి యుందురేమో! పై కారణముల వలన దాసులవారి కాలము క్రీ.శ. 1480 - 1565 గా నిర్ణయించవచ్చును.

## పురందరదాసులవారి సంతానము

పురందరదాసులకు వైరాగ్యము కలుగుటకు పూర్వమే సంతాన ముండెనునది జగద్విదితము. విజయదాసాదులు కూడ దీనినే తెలిపినారు. అయిన దాసులవారి కెందరు సంతానము? వారి పేర్లేవి? అనునది యాలోచించవలసిన విషయము.

విజయదాసులవారి కథనము ప్రకారము వారికి నలుగురు కుమారులని తెలియుచున్నది. కమలాపురమున లభించిన తామ్రశాసనము ప్రకారము (పు. 400 వ. ఉ.మ. ధార్వాడ్‌వారి ప్రచురణ ఆధారముగ) దాసులవారికి ముగ్గురే కుమారులని తెలియుచున్నది. విజయదాసులవారు తమ కీర్తనలో దాసులవారి కుమారుల పేర్లను, "వరద, గురు అభినవ, గురుమధ్వపతి" యని తెలిపినారు. తామ్ర శాసనమున ముప్పురిపేర్లు వరుసగా, 'లక్ష్మణదాసు', 'హైబణ్ణ (హేబణ్ణ)', మధ్వపతి' దాసులనియున్నది. విజయదాసాది దాసపరంపర ప్రకారము దాసులవారికి కుమారులు నలుగురా? తామ్రశాసనము ప్రకారము ముగ్గురా ? దాసులవారి పుత్రుల నిజనామధేయములెవ్వి? అను సంశయములు ఉత్పన్నమగుచున్నవి. దీర్ఘముగ, సక్రమముగ నాలోచించిన సరియగు సమాధానములు లభింపవచ్చును. విజయ దాసులవారు : "నరసింహ వైకుంఠ..........చరణవనంబిదెనో" యను తమ సుళాదిలో, "దాసరు తమ్మ సుతరొడనె విరచిసిదరు, పురందర, వరద, గురు, అభినవ గురుమధ్వపతియంబాంకితదింద" అని దాసులవారి కుమార్ల పేర్లను తెలిపియున్నారు. కానీ యవి వ్యవహార

నామములు కాక, ''అంకితదింద విరచిసిదరు'' అను పదమును బట్టి ''అంకితనామము''లని తెలియుచున్నది.

దాసులవారు సంసారము త్యజించి వైరాగ్యభాగ్యమున సమాజోద్ధరణ కొరకు లోకమున నడుగిడుటకు పూర్వమే ''అచలానంద'' మున్నగు నంకిత నామములచే భూషితులైన యెందరో 'ఆర్యులు' తమ కృతులచే లోకమునుద్ధరించుచుండిరి. దాసులవారు వ్యాసరాయలవారిచే 'పురందరవిఠల'యను నంకిత నామమునొంది, తమ కుమారులకు, – 'వరదపురందరవిఠల, గురుపురందరవిఠల, అభినవ పురందరవిఠల, గురుమధ్వపతి విఠల' యను నంకిత నామములనొసంగి, ఆద్యుల వలె శ్రుతిస్మృతిపురాణరహస్యములను సులభమైన కన్నడశైలిలో రచించి లోకమున కందజేసిరి. కనుక విజయదాసులవారు తెలిపిన వరద, గురు, అభినవ, గురుమధ్వపతి యను దాసకుమారుల పేర్లు అంకిత నామములేగానీ, నిజనామములు కావని నిస్సంశయముగచెప్పవచ్చును. ఇప్పటికిని మన దాసపరంపరలో దాసులకు అసలు పేర్లు వ్యవహారమున నుండక అంకిత నామములే ఉత్తరోత్రా వ్యవహారనామములగుచున్నవి. ఇవి ప్రత్యక్ష సిద్ధము.

18 వ శతాబ్దిలో జన్మించి, 19 వ శతాబ్దపుటారంభమున పరమపదించిన కోసిగి స్వామిరాయాచార్యులవారు, అట్టాజీ వెంకట రాయల్వారు, వకీలుస్వామరావు కేలూరుగారు – వీరి వ్యవహార నామములు మరుగునపడి, అంకితనామములు వరుసగా, గురుజగన్నాథ విఠల, జయేశవిఠల, వరదేశవిఠల యనునవే ప్రస్తుతము స్థిరముగనున్నవి. కావున విజయ దాసులవారికి కూడ పురందర దాసులవారి కుమారుల నిజమైన పేర్లు తెలియకపోయి వుండవచ్చును. కర్ణపరంపరగ వచ్చిన పాటలలోని చివరనుండు ''ముద్ర'' లనుబట్టి చెప్పియుందురేమో!

దాసులవారి ముగ్గురు కుమారులకు వృత్తిదానములు చేయుచు వ్యాసరామలవారు వ్రాయించియిచ్చిన తామ్రశాసనమున –

ధీమాన్ లక్ష్మణ దాసాఖ్యః శ్రీ పురందర దాసజః
వసిష్ఠ గోత్రజో వృత్తి ద్వయ మత్రై హి యాజుషః
వసిష్ఠాన్వయ సంభూతః శ్రీ పురందర దాసజః
ద్విజో హేబణ దాసాఖ్యో యాజుషో త్రద్వివృత్తికః
వసిష్ఠగోత్రసంభూతః శ్రీ పురందర దాసజః
ధీమాన్ మధ్వప దాసాఖ్యో యాజు షోత్రద్వివృత్తికః

అనియున్నది. వసిష్ఠగోత్రోద్భవులగు శ్రీపురందరదాసుల కుమారులైన లక్ష్మణదాస, హేబణదాస, మధ్వపదాసలు వృత్తిదానముల పొంది యున్నారని పై శ్లోకముల భావము.

"సంకీర్ణ సంగ్రహ"ఖ్య గ్రంథ ప్రచురణకారులు చెప్పినట్లు (ఆ.కా.పు. 400 వ.ఉ.మ. ధార్వాడ్) యీ మూడుపేర్లును దాసులవారి కుమారుల వ్యవహారనామములనుటలో నెట్టిసందేహమును లేదు. ఐనను శాసనములో వ్యవహారనామములే యుండగలవని చెప్పలేము. ఏలయన నదే శాసనములో తండ్రిగారి నామమునుల్లేఖించినపుడు ప్రసిద్ధమైన అంకితనామమునే తీసుకొనినారు. శాసనములలో వ్యవహార నామమే యుండవలెనన్న నియమమే యున్నచో, "శ్రీనివాస నాయకుని – కుమారులైన" యని లిఖించబడియుండవలసినది. కానీ అట్లు జరుగలేదు.

దీనివలన శాసనము లిఖించు సమయమున ఏ నామము జన సామాన్యమున ప్రచారమున నుండునో దానినే గ్రహించు సంప్రదాయ ముండినదని తెలియుచున్నది. ఈ తామ్ర శాసనము లిఖించు సమయమున దాసులు సుప్రసిద్ధులై ప్రజాబాహుళ్యమున

పురందరదాసులను పేరనే పిలువబడుచుండిరి. వారి పూర్వ నామధేయము జనులకు దూరమై యుండినది. అందువలన నప్పటివారి ప్రసిద్ధ నామమే శాసనమున లిఖించబడినది. దాసులవారి కుమారులప్పటికి చిన్నవారై యున్నందున వారి వ్యవహార నామములే యుల్లేఖించబడినవి. విజయ దాసులవారు – దాసుల వారికి నలుగురు కుమారులనినారు. శాసనమున ముగ్గురి పేర్లేయున్నవను సందేహమునకు సమాధానమిదియే:

శాసనము వ్రాయు సమయమునకు దాసులవారికి ఒక పుత్రుని వియోగము కలిగియుండవచ్చును. ఈ విషయమును శ్రీ. పు. 400 సం॥ ఉ.మం. ధార్వాఢ్ వారు తమ సంకీర్ణ సంగ్రహమున తులనాత్మకముగ పరిష్కరించియున్నారు.

''గిళియు పంజర దొళిల్ల శ్రీరామరామ
పురందర విఠల నంతరంగ దొళిహ గిళియు.....''

అను కీర్తన దాసులవారి హృదయాంతరాళమునుండి యుప్పొంగిన నొక కరుణార్ఘురి. ఈ కీర్తన యెవరో యొక ఆప్తుని వియోగ సందర్భమున దాసులవారిచే రచింపబడిన దనుటలో సందేహము లేదు. ఇందు ''ఆ చిలుకను (ఆ గిళియన్ను) తాము ప్రీతితో పెంచినట్లు దాసులవారు చెప్పినందు వలన ప్రాయశః నలుగురు కుమారులలో నొకరి వియోగము సంభవించి యుండవచ్చును. ప్రధానముగ గ్రహించవలసిన దేమన - దాసులువారు పుత్రవ్యామోహమున కంటతడిబెట్టిరని భావించుట సమంజసము కాదు. సమస్తాభిమానములను త్యజించిన పూతాత్ముమీ పాటలో నుపయోగించిన శబ్దములను, వాని నిగూఢ గంభీరార్థములను నొక్కమారాలోచించి చూచిన దాసులవారి పరితాపమునకు నిజమైన కారణము కాన్పించగలదు. పరమాత్మ సంబంధమైన జ్ఞానము నలవరచుకొని సన్మార్గమున తాను నడచి, యితరుల నడపించగల యొక

సుజీవి సాంగత్యము తనకు – ఈ సమాజమునకు దూరమైనది కదా, యను విచారమే దాని మర్మము.'' తమ నడవడిచే లోకమును పావనము చేసిన దాసులవారిని అన్యథా భావించుట అయుక్తము.

ఈ విధముగ నాలోచించిన, విజయదాసులవారి కీర్తన ప్రకారము పురందరదాసులకు నలుగురు కుమారులుండిరనునది నిజమని తేల గలదు. ఆ నలుగురును తండ్రి చూపిన మార్గమున నడచి, వారిచే నంకిత నామములగైకొని మాతాపితల సేవలో పావనులై కాల[illegible] గడపినారు. కాలాంతరమున కాల నామకుడైన పరమాత్ముని య[illegible] ప్రకారముగ దాసులవారికి పుత్రవియోగము కలిగినది. త[illegible] వ్యాసరాయలు మిగిలిన ముప్వురికి వృత్తిదానమొసగి[illegible] యుందురు. ఆ సమయమున తామ్రశాసనము లిఖించబడినది. అప్పటి, వారి ప్రసిద్ధ నామము లందుపయోగింపబడినవి. కావున విజయదాసులవారి కథనము నకును తామ్రశాసనమునకును నెట్టి విప్రతిపత్తియును లేదు.

కె. అప్పణ్ణాచార్య.

★★★★★

విజయదాసులచేరచించబడిన

## శ్రీ పురందరదాసుల స్తోత్రము

రాగం: హిందూస్థానీకాఫీ తాళం: ఛాపు

గురు పురందరదాసరే నిమ్మ
చరణకమలవ నంబిదె ॥ ప ॥

గరువ రహితన మాడి ఎన్నను
పొరెవ భారవు నిమ్మదే ॥ అ.ప. ॥

ఒందు అరియద మందమతి నా-
నెందు నిమ్మను పొందిదె
ఇందిరేశన పాద తోరెలొ
తందె మాడెలొ సత్కృపె ॥ 1 ॥

మారజనకన సన్నిధానది
సారగానవ మాడువ
నారదరె ఈ రూపదిందలి
చారు దర్శన తోరిదె- ॥ 2 ॥

పురందరాలయ ఘట్టదొళు నీ
నిరుతధనవను ఘళిసలు
పరమ పురుషను విప్రనందది
కరవ నీడి యాచిసే- ॥ 3 ॥

పరమనిర్గుణ మనవ నరితు
సర్వ సూరెయ గొళిసిదె
అరితుమనదలి జరెదు భవగళ
తరుణి సహ హొర ఘోరటయొ- ॥ 4 ॥

అజభవాదిగళరసనాద
విజయవిఠలన ధ్యానిప
నిజసుజ్ఞానవ కొడిసబేకెందు
భజిపెనో కేళ్ గురువర- ॥ 5 ॥

భావము:

ఈ పాటలో విజయదాసులవారు తమగురువులైన పురందర దాసులవారిని ఈ విధముగాకీర్తించుచున్నారు – 'పురందర గురువర్యా! మీ చరణకమలములను నమ్మియున్నాను. నా గర్వమును హరించి, నన్నుకాపాడు భారము మీదే. మందమతినైన నాకు ఇందిరేశుని పాదపద్మములను చూపించుము, తండ్రీ మహావిష్ణువు సన్నిధానమున గానమొనర్చు నారదమహర్షి! ఈ రూపమున నవతరించి దర్శన మొసంగితివి. నీవు పురందరగడమున నిరంతర ధనార్జనలో నుండగా ఆ శ్రీహరి తన చేయిజాపి నిన్నుయాచించినాడు. సత్యము నెరిగి, సర్వమును దానముజేసి, సంసారసుఖములను తిరస్కరించి ధర్మపత్నితో బయలు వెడలితివి. గురువర్యా, బ్రహ్మేశ్వరాదులకు ప్రభువైన విజయ విఠలుని ధ్యానించు జ్ఞానము ప్రసాదించవలెనని భజియించెదను.''

## గురువులైన శ్రీవ్యాసరాయలచే రచించ బడినది

రాగం: కాంబోది | తాళం: అట

దాసరెందరె పురందరదాసరయ్యా ॥ ప ॥
వాసుదేవ కృష్ణన్న సూసి పూజిసువ ॥ అ.ప. ॥
గ్రాసకిల్లదె పోగి పరరమనెగళ పొక్కు
దాస నెందు తులసి మాలె ధరిసి
భ్యాసరిల్లదె అవర కాడి బేడి బళలిసుత
కాసుగళిసువ పురష హరిదాసనే ॥ 1 ॥

డంభకది హరిస్మరణె మాడి జనరా ముందె
సంభ్రమది తానుంబ ఊట బయసి
అంబు జోద్భవ పితన ఆగమగళరియదె
తంబూరి మీటలవ హరిదాసనే ॥ 2 ॥

యాయివారవ మాడి విప్రరిగె మృష్టాన్న
ప్రీయదలి తానొందు కొడద లోభి
మాయి సంసారదల్లి మమతె హెచ్చాగిట్టు
గాయనవ మాడలవ హరిదాసనే ॥ 3 ॥

పాఠకన తెరనంతె పదగళను తా పోగళి
కూటజనరా మనవ సంతోష బడిసి
గూటనామవ నిట్టు కొట్టీరియ తానెనుత
తోటకవ మాడిదవ హరిదాసనే ॥ 4 ॥

నీతియెల్లవ నరితు నిగమవేద్యన నిత్య
వాతసుతనల్లి హన వర్ణిసుతలి
గీతనర్తనదింద కృష్ణన్న పూజిసువ
పూతాత్మ పురందర దాసరివ రైయ్యా ॥ 5 ॥

భావము:

ఈ పాటలో గురువులైన శ్రీ వ్యాసరాయలు పురందర దాసులను కీర్తించుచున్నారు: వాసిగా (అణువణువున దాగిన స్వామిని బాగుగా) వాసుదేవుని పూజించు పురందరదాసులే నిజమైన దాసులు. తిండికై పరులను యాచించి, పీడించి ధనమార్జించి, తులసిమాలను ధరించి, దాసుడని చెప్పుకొను పురుషుడు హరిదాసుడా? డాంబికముతో హరి నామ స్మరణ చేయుచూ, కడుపుకక్కుర్తితో, శాస్త్రరహస్యములు తెలియకనే తంబూర మీటి నంత మాత్రాన వాడు హరిదాసుడా? యాయివారము

చేసి, బ్రాహ్మణ సంతర్పణచేయక, తన సొత్తు లేశమైననూ ఇయ్యని పరమలోభి, సంసారమందు మమత పెంచుకొని పదములు పాడినంత మాత్రాన వాడు హరిదాసుడా? గూటములవలె నామములు పెట్టి, భత్రాజువలె పదాలతో పొగడి, తానే గొప్పవాడనుకొని నటనలుచేయు బూటకపు వ్యక్తి హరిదాసుడా? కాదు! నీతినెరింగి, నిగమవేద్యుడైన పరమపురుషు నిరంతరము గీతనర్తనలతో అర్చించు పూతాత్ముడైన పురందర దాసులే–దాసులు!

–: ఉగాభోగము: –

సతత గణనాథ సిద్ధియ నీవ కార్యదలి
మతిప్రేరిసువళు పార్వతీ దేవి ము –
కుతి పథకె మనవీవ మహరుద్రదేవరు – హరి భ –
కుతిదాయకళు శ్రీ భారతీదేవి – యు –
కుతి శాస్త్రగళల్లి వనజసంభవనరసి
సత్కర్మ గళ నడెసి సుజ్ఞాన మతియిత్తు
గతి పాలిసువ నమ్మ గురుపవమానను
చిత్తదలి ఆనంద సుఖవ నీవళు రమా – భ
కుతజనరొడయ శ్రీ పురందరవిఠలను
సతత ఇవరొళు నింతు ఈ కృతియ నడెసువను ॥

భావము:

గణనాధుడు సతతము కార్యసిద్ధిని గూర్చును. పార్వతీదేవి మతిని ప్రేరేపించును. మహరుద్రుడు ముక్తిపథము చేరుటకు అనువైన మనమును కరుణించును. సరస్వతీదేవి, భక్తిదాయిని భారతీదేవి యుక్తి శాస్త్ర పరిజ్ఞానమునిచ్చును. గురుపవమానుడు సత్కర్మలను చేయించి జ్ఞానమిచ్చి పాలించును. లక్ష్మీదేవి అనంతసుఖములను ప్రసాదించును. భక్తజన నాధుడైన శ్రీ పురందరవిఠలుడు వీరియందు వేంచేసి ఈ కార్యములను జరిపించును.

★★★★★

### పురందరదాసులు రచించిన

## శ్రీ శ్రీనివాసునికి సంబంధించిన కృతులు

విశ్వనామకుడై, నయనాంతర్గతుడై, ముల్లోకములకు నిత్య నవచైతన్యమునిచ్చి కాపాడు శ్రీ శ్రీనివాసప్రభువునకు దాసులవారు సమర్పించిన సుప్రభాతము –

రాగం: భూపాళం తాళం: ఝంపె

ఏళయ్య బెళగాయితు ॥ ప ॥

ఏళు నారాయణ ఏళు లక్ష్మీరమణ
ఏళు శ్రీగిరియొడెయ వెంకటేశ ॥ అ.ప. ॥

దాసరెల్లరు బందు ధూళిదర్శన గొండు
లేసాగి తాళదండిగెయ పిడిదు
కేశవనె నిమ్మ సిరినామవనె స్మరిసుతలి
వాసుదేవనె ఉదయదలి పాడుతిహరు ॥ 1 ॥

కాసిద్ధ హాలుగళ కావడియ తుంబిట్టు
లేసాగి కనెమొసరు బెణ్ణెయను మెద్దు
శేషశయననె ఏళు సముద్రమథనవ మాడు
దేశకెంపాయితేళయ్య హరియే ॥ 2 ॥

అరళుమల్లిగె జాజి పరిమళద పుష్పగళ
సురరు తందోహరయ్య సుజన రొడెయ
అరవిందలోచననె కోళి కూగితు కేళు
పురందరవిఠలనె బెళగాయితు ॥ 3 ॥

భావము:

ఈ పాటలో పురందరదాసులవారు శ్రీనివాసునకు మేలు కొలుపులు చేయుచున్నారు: ‘‘మేలుకోవయ్యా, తెల్లవారినది. నారాయణా! లక్ష్మీరమణా! శ్రీగిరినాయకా! వేంకటేశా! మేలుకో, కేశవా! దాసులందరూ నీ ధూళిదర్శనము చేసుకొని, తంబురలు, తాళములు ధరించి, నీ దివ్యనామము స్మరించుచూ ఈ ప్రాతః కాలమున గానము చేయుచున్నారు. కావళ్ళునిండుగానున్న కాచినపాలు, మీగడ పెరుగులను తృప్తిగా ఆరగింతువు గాని లెమ్ము. లోకమెల్ల వారినది. శేషశయనా! లెమ్ము! సముద్ర మథనము చేయుము. శ్రీహరీ, మేలుకో! దేవతలు మల్లె, జాజి మున్నగు పరిమళ పుష్పములను తెచ్చి యున్నారు. అరవిందలోచనా! కోడికూసినది. పురందర విఠలా! తెల్ల వారినది.’’

రాగం: సావేరి తాళం: ఝంపె

ఏళయ్య బెళగాయితు ॥ప॥

బెళగాయితేళయ్య బిసిలు మైదోరుతిదె
సులివు దోరై నిమ్మ హొరైసి నిందిహరు
తళువ మాడదిరయ్య స్వామి తిరుమలెరాయ
సెళెమంచదిందలేళు ॥1॥

వేదవను తరలేళు మందరవ హొరలేళు
ఛేదిసుత అసురరను దాడియిం తరలేళు
కాది హిరణ్యకన కరుళ కొరళొళగె ధరిసేళు
కాయ్దు బలిబాగిలదొళు ॥2॥

భేదిసి భూమియ త్రిపాదదిందళి ఏళు
ఛేదిసుత క్షత్రియర కొడలియిం కడి ఏళు

సాధిసుత శరధియలి సేతువెయ కట్టేళు
నందగోపన ఉదరది ॥ 3 ॥

పురమూర గెలబేకు అరివెయను కళిబేకు
దురుళరన కొలబేకు తురగవాహననాగు
పరిపరియ కెలసగళ మాడలుద్యోగిసదె
మరెతు నిద్రెయ గైవరే ॥ 4 ॥

ఉర్గై యనట్టిదరె హరనోడి బందిహను
గిరిజె వరవను బేడబేకెందు నిందిహళు
సురపారిజాతవను కొండు సురరాజ బం –
దిరువనేళయ్య హరియే ॥ 5 ॥

ఆలదెలెయిందేళు మాలకుమి బందిహళు
హాలుగడలిందేళు శ్రీదేవి నిందిహళు
కాలహెడె యిందేళు భూదేవి బందిహళు
సాలమంచగళిందలి ॥ 6 ॥

క్షితినాథ నీనేళు సత్యభామె బందిహళు
మతివంత నీనేళు జాంబవతి బందిహళు
గతివంత నీనేళు శ్రీతుళసి బందిహళు ఏ –
కాంత సేవెయ మాడలు ॥ 7 ॥

అంబురుహదింద జనిసిద బ్రహ్మబందిహను
గంభీరగాయనద నారదను నిందిహను
రంభె మేనకె మొదలు నర్తనకె ఐదిహరు
శంబరారిపితనె ఏళు ॥ 8 ॥

రాజసూయవ కొళలు వాయుసుత బందిహను
తేజియాటకె అర్జునను కరెయ బందిహను

సాజ ధర్మజ అగ్రపూజె మాడువెనెందు
హూజెయనె పిడిదుకొండు ॥ 9 ॥

దేవ నిన్నంఘ్రియను పూజె మాడువెవెందు
కావేరి కృష్ణె గౌతమి గంగె మలపహారి
సావధానది యమునె తుంగా సరస్వతీ
భీమరథి నేత్రావతి ॥ 10 ॥

దురిత బంధనవన్ను పరిహరిసిదెయో స్వామి
దురిత దుష్కర్మవను దేవ ఎందరె సుడువె
దురిత తాపకె చంద్ర నీ నెనిసి కొండెయో
శ్రీ పురందరవిఠల ॥ 11 ॥

భావము :

శ్రీహరి దశావతారములలో నొనరించిన కార్యములను వర్ణించుచు, ఆ కార్యములను నిర్వర్తించవలసియున్నదని ప్రభువునకు జ్ఞప్తిచేయుచు, దాసులవారు మేలుకొలుపులు పాడుచున్నారు : – తెల్లవారినది; ఎండ ఎక్కుచున్నది,సూచన కలిగించుము. మీ కొరకై వేచియున్నారు. తడవు చేయకుమయ్య స్వామి. తిరుమలరాయ. పట్టె మంచమునుండి లేవయ్య. మేలుకోవయ్య. వేదములను తెచ్చుటకై మేలుకొనుము. మందర పర్వతమును మోయుటకు లెమ్ము. దైత్యుల నిర్జించి భూమిని తెచ్చుటకు లెమ్ము. హిరణ్యకశిపుని ప్రేవులను కంఠమున ధరించుటకు లెమ్ము. భూమిని మూడు పాదములతో కొలుచుటకు లెమ్ము. క్షత్రియులను గండ్రగొడ్డలితో సంహరించుటకు లెమ్ము. సముద్రమున సేతువు నిర్మించుటకు లెమ్ము. నందునికి జన్మించుటకు లెమ్ము. త్రిపురములు గెలువవలెను, వస్త్రముల విసర్జించవలెను లెమ్ము (బుద్ధావతారము). దుష్టులను నాశనము చేయవలెను, గుర్రము నధిరోహించుము. పలు

కార్యముల నిర్వహింప వలసియుండగా మరచి నిద్రింతురే? భస్మాసురుడు తరుమగా శివుడు పరుగెత్తి వచ్చినాడు. పార్వతి వరములనర్థింప నిలిచియున్నది. దేవ పారిజాతములతో ఇంద్రుడు వేచియున్నాడు. వటపత్రమునుండి లెమ్ము, లక్ష్మీదేవి వచ్చియున్నది. పాలసముద్రము నుండి లెమ్ము, శ్రీదేవి వచ్చి యున్నది. శేషశయనము నుండి లెమ్ము, భూదేవి వచ్చియున్నది. సాలమంచము (పడకటింటి మంచము) నుండి లెమ్ము. క్షితినాథా, మతివంతా, సత్యభామ, జాంబవతి వచ్చియున్నారు లెమ్ము. ఏకాంతసేవ చేయుటకు శ్రీతులసి వచ్చియున్నది లెమ్ము. బ్రహ్మవచ్చియున్నాడు. గానము చేయుచు నారదుడరుదెంచినాడు. నర్తించుటకు రంభ – మేనకాది అప్సరలు వచ్చియున్నారు, లెమ్ము. రాజ సూయమునర్పింప భీమసేనుడు వచ్చియున్నాడు. గుర్రపు స్వారికాహ్వానింప నర్జునుడరుదెంచినాడు. అగ్రపూజ చేయనెంచి ధర్మరాజు వచ్చియున్నాడు. నీ పాదముల నర్చించెదమని కావేరి, కృష్ణ, గోదావరి, మలపహారి, యమున, తుంగభద్ర, సరస్వతి, భీమరథి, నేత్రావతి మున్నగు నదీకాంతలరుదెంచియున్నారు, లెమ్ము. స్వామీ, పాపబంధముల పరిహరించితివి. 'దేవా'యనిన దుష్కర్మములను దహించివేయుదువు. పురందరవిఠలా! దురిత తాపమునకు చంద్రుడవనిపించుకొంటివి. మేలుకొనుము.

## భక్తితో భగవంతుని వేంచేయమని వేడుట

రాగ : శంకరాభరణం తాళం : అట

బారయ్య వెంకటరమణ భక్తర నిధియే
తోరయ్య నిన్న దయె తోయజాంబకనే ॥ ప ॥

వేదగోచర బారో ఆదికచ్ఛప బారో
మోద సూకర బారో సదయనరసింహ బారో ॥ 1 ॥

వామన భార్గవ బారో రామకృష్ణనె బారో
ప్రేమద బుద్ధనె బారో స్వామి కల్కియె బారో ॥ 2 ॥

అరవిందనాభ బారో సురర ప్రభువె బారో
పురుహూత వంద్య బారో పురందరవిఠల బారో ॥ 3 ॥

భావము :

ఈ పాటలో దాసులవారు స్వామిని రమ్మని గొంతెత్తి పిలుచు చున్నారు :

రావయ్య వెంకటరమణ! భక్తుల పెన్నిధీ! చూపవయ్య నీ దయను తోయజాక్షా! వేదగోచరరార! ఆదికచ్ఛపరార! మోదసూకర రార! సదయ నరసింహ రార! వామన భార్గవ రార! రామకృష్ణా రార! ప్రేమమయ బుద్ధరార! స్వామి కల్కిరార! అరవిందనాభ రార! సురనాయక రార! పురుహూత వంద్య రార! పురందరవిఠలా రార!

రాగం : శంకరాభరణం తాళం : త్రిపుట

బారయ్య వెంకటరమణ ॥ ప ॥

బారయ్య వెంకటరమణనె నీ నెనగె
ధారుణి యొళు నిన్న మూరుతి తోరుత ॥ అ.ప. ॥

మనవెంబ మంటప నినగె హాకి ఎన్న
తనువ నొప్పిసి కైయ్య ముగివెనయ్య
వనజజ భవ సురమునిగళు భజిసువ
ఘన మహిమనె పాదకెరగలెన్న శిర ॥ 1 ॥

లింగదేహవెంబ పవళి శృంగరిసి
అంగవ నినగె కాణికెయ నీడువె

మంగళ మూరుతి అంగనె సహిత భు -
జంగశయన ఎన్న కంగళిగుత్సవ.వీయో ॥ 2 ॥

కడగకిరుగెజ్జె పెండెగళింద లొప్పువ
ఉడుగె పీతాంబర తరళకౌస్తుభ
పిడిద శంఖ చక్ర కర్ణకుండలదింద
కడలశయన ఎన్న హృదయ దొళగె నిల్లో ॥ 3 ॥

ఒడయ నీ నెనగె అనాదికాలదింద
బడవను నానిన్న దాసనయ్య
కడుకరుణదింద దాసత్వ నీడు గ -
రుడగమననె వెంకటేశ ఎన్న మనకె ॥ 4 ॥

బరిమనెయల్లవో పరివార ఉంటు
పరమపురుష నిన్న రూపగళుంటు
సిరిదేవి సహితది పురందర విఠలనె
కరుణదిందలి మన్మందిరదొళగె ॥ 5 ॥

భావము :

ఈ కీర్తనలో దాసులవారు మనసారా స్వామిని ఆహ్వానించు చ్నునారు : శరీరమను ఆలయమున హృదయమను మంటపమును అలంకరించి శ్రీనివాసుని వేంచేయమని ఆనందముతో పిలుచుచున్నారు: 'వేంకటరమణా! రావయ్యా! నీ పరమాద్భుత మూర్తిని నాకు చూపించుము. మనసును మంటపముగా సిద్ధపరచి, నా శరీరమును అర్పించి, నీకు చేతులు మొగిడ్చెదను. బ్రహ్మాదిదేవతలు అర్చించు మహిమాన్వితుడవు.'' నాశిరమును నీపాదముల వ్రాలనిమ్ము. లింగ దేహమను ప్రాకారమును అలంకరించి నీకుకానుక చేసిదను. లక్ష్మి సమేతుడవై నాకు కనులపండుగ చేయుము. గజ్జెలు, అందెలు,

పెండరములతో, పీతాంబరముతో, కౌస్తుభము నలంకరించుకొని, కుండలములు, శంఖ చక్రములు ధరించి నా హృదయమున నెలకొనుము. అనాదినుండియు నీవు నా స్వామివి. నేను నీ పేదదాసుడను. నాకు దాసత్వమును కటాక్షింపుము. పరమ పురుషా! ఈ దేహము శూన్యగృహము కాదు. వివిధ దేవతాపరివారమున్నది. నీరూపములున్నవి. పురందరవిఠలా! శ్రీయుతుడవై నామనో మందిరమునకు విచ్చేయుము.

రాగ: శంకరాభరణము తాళం: ఆది.

వేణునాద బారో వెంకటరమణనె బారో
బాణన భంజిసిదంథ భావజనయ్యనె బారో ॥ ప ॥

పూతనెయ మొలెయుండ నవ-
నీతచోరనె బారో
దైత్యరావణన సంహరిసిద
సీతానాయక బారో ॥ 1 ॥

బిల్లుమురిదు మల్లర గెద్ద
పుల్లనాభనె బారో
గొల్లతియరొడనె నలివ
చల్వ మూరుతి బారో ॥ 2 ॥

మందరగిరి ఎత్తి దంథ
ఇందిరారమణనె బారో
కుందదె గోవుగళ కాయ్ద
నందనందననె బారో ॥ 3 ॥

నారియర మనెగె పోప
వారిజాక్షనె బారో

ఈ రేళు భువనవ కాయ్వ
మార నయ్యనె బారో ॥ 4 ॥

శేషశయనమూరుతియాద
వాసుదేవనె బారో
దాసరొళు వాసవాద
శ్రీశపురందరవిఠల బారో ॥ 5 ॥

భావము:

ఈ కర్తనలో దాసులవారు శ్రీనివాసుని అనేకవిధముల నాహ్వానించుచురు.

వేణునాద,రారా – శ్రీవేంకటరమణా రారా. బాణుని భంగము చేసిన భావజా జనకా, రారా!

పూతన స్తన్యముగ్రోలిన నవనీతచోర! రారా. దైత్యరావణుని సంహరించిన సీతానాయక, రారా!

విల్లు విరచి మల్లుల జయించిన పుల్లనాభ, రారా! గొల్లభామలతో చరించెడు సుందర మూర్తీ, రారా!

మందరగిరి నెత్తినట్టి ఇందిరారమణ, రారా. పూనికతో గోవులకాచే నందనందనా, రారా!

నారీమణుల గృహమ్ములకేగెడు వారిజనాభా, రారా! ఈరేడు భువనములకాచే మారుని జనకా, రారా!

శేషశయనమూర్తి అయిన వాసుదేవ, రారా! దాసులలో వసియించెడి శ్రీశ పురందరవిఠ్ఠల రారా!

రాగ: శంకరాభరణము తాళం: మిశ్రం

వెంకటరమణనె బారో శేషాచలవాసనె బారో ॥ ప ॥

పంకజనాభనె పరమపవిత్ర శంకర మిత్రనె బారో ॥ అ.ప ॥

ముద్దు ముఖద మగువె నినగె ముద్దుకొడువెను బారో
నిర్దయవేకో నిన్నొళు నాను పొందిద్దేనో బారో ॥ 1 ॥

మందరగిరియ నెత్తిదానందమూర్తియె బారో
నందనకంద గోవింద ఇందిరెయరసనె బారో ॥ 2 ॥

కామనయ్య కరుణాళో శ్యామలవర్ణనె బారో
కోమలాంగ శ్రీ పురందరవిఠలనె స్వామిరాయనె బారో ॥ 3 ॥

భావము :

ఈ కీర్తనలో దాసులవారు శ్రీ వేంకటేశ్వరుని రారమ్మని పిలుచు చున్నారు :

వెంకటరమణా రారా – శేషాచలవాసా రారా, పంకజనాభా పరమ పవిత్రా శంకరమిత్రా, రారా!

ముద్దుమోము చిన్నారీ, నీకు ముద్దునిచ్చెదను రారా, నిర్దయ యెందుకు, నీలో నేను ఆశ్రయించుకొని ఉన్నాను రారా!

మందరగిరి నెత్తిన ఆనందమూర్తి రారా! నందతనయ గోవింద ఇందిరనాయక రారా!

కామజనక, కరుణాలవాల, శ్యామవర్ణ రారా! కోమలాంగ శ్రీ పురందరవిఠల స్వామిరాయ రారా!

రాగ: ఆనందభైరవి తాళం: అట

వెంకటేశ దయమాడో వేదవేద్యనె ॥ ప ॥

పంకజాక్ష అభయవిత్తు బేగెన్న రక్షిసయ్య ॥ అ.ప ॥

చిత్త చంచలవ బిడిసో మత్తె క్రోధ ఓడిసో
భ్రాంతివిషయంగళు బేడ కంతుపిత నారాయణ ॥ 1 ॥

సృష్టి మూరరొళగె నీనె కష్ట బడిసువరేనో
నష్టతన్న నోడబేడో దృష్టిసి నోడో దయాళో ॥ 2 ॥

భాళ అపరాధి నాను నిన్న బళిగె బందె నాను
ఒలిదు ఎన్న రక్షిసయ్య మేలుగిరి పురందరవిఠల ॥ 3 ॥

భావము :

వెంకటేశ, దయచూపుము (దయచేయుము) వేదవేద్యా! పంకజాక్ష అభయమిచ్చి వేగమె రక్షింపుమయ్య -

చిత్త చాంచల్యము తొలగించుము. మరల క్రోధమును పారద్రోలుము. భ్రాంతి విషయములు వలదు. కంతుపితా! నారాయణా!

బాల్య-యౌవన-వృద్ధాప్యములందు నీవే నన్ను కష్టపెట్ట వచ్చునా. నా హీనతనాన్ని చూడకు. దయామయ! కన్నార్పక నన్ను చూడు.

మిక్కిలి అపరాధిని నేను. నీదరి జేరినాను నేను. ప్రసన్నుడవై నన్ను రక్షింపుము మేలుగిరి పురందర విఠలా!

## భక్తితో గొంతెత్తి పిలిచినను మారుపలుకని కరిరాజవరదునికై భక్తుని ఆర్తనాదము

రాగ: మోహన తాళం: అట

నానేను మాడిదెనో వెంకటరాయా
నీనెన్న కాయబేకో ॥ ప ॥

మానాభిమానవు నిన్నదు ఎనగేను
దీనరక్షక తిరుపతి వెంకటరమణ ॥ అ.ప ॥

రక్కస తనుజనల్లే ప్రహ్లాదను
చిక్క ప్రాయద ధ్రువను
సొక్కిన (లెక్కవిల్లద) పాప మాడిదజామిళను – నిన్న
అక్కన మగనేనో రంగయ్య ॥ 1 ॥

కరిరాజ కరెసిదనే ద్రౌపతి దేవి
బరెదోలె కళుహిదళే
కరుణదిందలి ఋషిపత్నియ శాపవ
పరిహరిసిదెయల్లవో రంగయ్య ॥ 2 ॥

ఒప్పిడి యవలక్కియ నినగె తందు
ఒప్పిసిదవ గౌలిదె
ఒప్పవె నినగె శ్రీ పురందరవిఠలవ–
రప్పంతె ఎన్న కాయో రంగయ్య ॥ 3 ॥

భావము:

ఈ పాటలో దాసులవారు తనును కాపాడమని హరిని ప్రార్థించుచున్నారు:

నేనేమి చేసితిని వెంకటరాయా! నీవే నన్ను కాపాడవలెను. మానవము, అభిమానవము నీది, నాకేమి? దీనరక్షకా, తిరుపతి వెంకటరమణ!

రాక్షసతనూజాడుకాడా ప్రహ్లాదుడు? చిరుత ప్రాయమువాడు ధ్రువుడు. లెక్కకు మించిన పాపములు చేసిన అజామిళుడు నీ అక్కకు మారుడా, రంగయ్యా?

కరిరాజా పిలువనంపెనా? ద్రౌపది వ్రాసి పత్రము పంపెనా? కరుణతో ఋషిపత్ని శాపము పరిహరించితివిగదా, రంగయ్యా?

పిడికెడు అటుకులు నీకు తెచ్చి అర్పించినవానికి ప్రసన్నుడవైతివి. సమ్మతమా (ఇది) నీకు శ్రీ పురందరవిఠలా! వాళ్ళబ్బునువలె నన్ను కాయుము రంగయ్యా.

రాగం: ఖరహరప్రియ తాళం:ఆది.

ఏకె దయబారదో లోకనాయక నినగేకె ॥ ప ॥

ఇందిరేశ నిన్న పాదద్వంద్వవ నంబిదెనయ్య
బందు సలహో బేగదింద నందగోపన కంద నినగె ॥ 1 ॥

సృష్టి యొళగె నినగె ఎళ్ళష్టు కరుణ బారదేకో
సిట్టేకో ఎన్నమేలె ముష్టిక మర్దన కృష్ణ నినగె ॥ 2 ॥

అష్టమా స్త్రీయర పతియే ఎన్న కష్టవ పరిహరిసో మున్న
బెట్టిలి బెట్టవ నెత్తిద ధిట్ట శ్రీ గోపాల నినగె ॥ 3 ॥

వాసుకిశయన ఎన్న దోషవ పరిహరిసో ఇన్ను
దాస్యవిత్తు నోడో అంజనాద్రిశ శ్రీనివాస నినగె ॥ 4 ॥

అరవిందాక్ష నీనె ఎనగె సరువ బళగ బంధు భాగ్య
అరియె పరాక్రమవ బేగ పురందరవిఠల నినగె ॥ 5 ॥

భావము :

ఈ పాటలో దాసులవారు, తనపై ఎందుకు దయరాలేదని ఆ శ్రీనివాసుని ప్రశ్నించుచున్నారు : "లోకనాయకా, నాపై నీకేల దయరాదు? నీ పాదపద్మములను నమ్మిన నన్ను శీఘ్రగతిని రక్షింపుము నందనందనా! కొంచెమైనను కరుణ కలుగదేల? ముష్టికమర్దన కృష్ణా, నాపై కోపమేల? అష్టమహిషీపతి కొండను వ్రేలిపై ఎత్తిన దిట్టవు నీవు! ముందు నా కష్టములను పరిహరింపుము. వాసుకి శయనా, నా దోషపరిహారము చేయుము. అంజనాద్రివాసా, శ్రీనివాసా, నీ దాస్యమును నాకు అనుగ్ర

హింపుము. అరవిందలోచనా, సమస్త బలగమును, బంధువర్గమును, భాగ్యములును నాకు నీవే! పురందరవిఠలా, నేను నీ పరాక్రమము నెరుగను. నాపై నీకు ఏల దయరాదు?''

రాగం: కళ్యాణి తాళం: అట

యారిగె దూరువెనో గిరియరాయ
యారెన్న సలహువరో ॥ ప ॥

సారిద భక్త సంసారి నిన్నయ పద –
వారిజవను తోరో కారుణ్యనిధి బేగ ॥ అ.ప ॥

కష్ట జన్మకె బందెనో – ధారుణి యొళు
దుష్టరిందలి నొందెనో
నిష్ఠుర బేడవో నిన్న నంబిద మేలె
సృష్టిగొడెయ ఎన్న బిట్టు కళెయ బేడ ॥ 1 ॥

హిందె మాడిద కర్మవు – ఈ భవదొళు
ముందాగి తోరుతిదె
ఇందేనుగతి అదరింద నొందెను నాను
మందరధర గోవింద నీనల్లదె ॥ 2 ॥

హగలు కత్తలె సుత్తిదె కంగెడిసుత
హగెగళ నగిసుతిదె
ఉగురలి సీగె ముళ్ళుగళీగ నెడుతివె
సొగవ హోరిసి ఎదెదిగిలు గొళిసుతిదె ॥ 3 ॥

బాడిదరళి ససియ కల్లిన మేలె
ఈడాగి నాటిదరె
బేడికొండరె తళిరు మూడి బరువుదుంటె
రూఢిగొడెయ నీను నోడదిద్దమేలె ॥ 4 ॥

హలవు పరియ కష్టవ – నిన్నయ పాద –
జలజద కరుణదలి
సులిగె గొట్టెను నాను సూరెగారరిగెల్ల
ఒలవాగు ఎన్నోళు పురందరవిఠల ॥ 5 ॥

భావము :

"గిరిరాయా, ఎవరికి విన్నవించగలను, ఎవరు నన్ను రక్షింతురు? శరణన్న భక్తులను సంసారముగాగల కారుణ్యానిధీ! నీ పదపంకేజ దర్శనము కటాక్షింపుము. నికృష్ట జన్మనెత్తి, దుష్టజనులచే బాధించబడితిని. సృష్టి నాయకా, నిష్టురము వలదు నిన్ను విశ్వసించితిని. నన్ను వదలియుండ వలదు. గతమున చేసిన కర్మములు ముందుగనే కనుపించుచున్నవి. ఇప్పుడు గతి గానక వ్యథనొందుచున్నాను. మందరధరా! గోవిందా! నీకుగాక మరెవ్వరికి విన్నవించగలను ? పట్ట పగలు చీకటి అలుముకొని కంగారు పెట్టుచు, శత్రువులను నవ్వించుచున్నది. గోటి చిగురున ముండ్లు గ్రుచ్చుకొనుచున్నవి. సుఖమును హరించి హృదయమునకు దిగులు గూర్చుచున్నవి. వాడిన పూఁదీగను రాతిపై నాటి ప్రార్థించినను చిగుర్చుట జరుగునా? విశ్వనాయకా, నీవు వీక్షింపనియెడల నెవరికి విన్న వించగలను? పలువిధ కష్టములను నీ పదాబ్జకరుణముతో ధారవోసి కొంటిని. పురందరవిఠలా, నాపై సంప్రీతుడవుగమ్ము!"

రాగం: ఆనందభైరవి తాళం: ఆది

శ్రీనివాస నీనే పాలిసో శ్రితజనపాల
గానలోల శ్రీముకుందనే ॥ ప ॥

ధ్యాన మాళ్ప సజ్జనర మానదిం పరిపాలిసో
వేణుగోపాల గోవింద వేదవేద్య నిత్యానంద ॥ అ.ప ॥

ఎందిగె నిన్న పాదాబ్జవ పొందువసుఖ
ఎందిగె లభ్యవో మాధవా!
అంధకారణ్యదల్లి నిందు (నొందు) తత్తరిసుతిహెనో
అందదిం భవాబ్ధియొళు మిందు నొందెనో ముకుంద ॥ 1 ॥

ఎష్టుదిన కష్టపడువుదో యశోదెకంద!
దృష్టియింద నోడలాగదె!
ముట్టి నిన్న భజిసలిల్ల కెట్ట నరజన్మదవను
దుష్టకార్య మాడిదాగ్యు ఇష్టనాగి కైయ పిడిదు ॥ 2 ॥

అనుదిన అనేక రోగగళ అనుభవిసిదెనో
ఘన మహిమ నీనె బల్లెయ
తనువినల్లి బలవిల్ల నెనెద మాత్ర సలహువ
హనుమధీశ పురందరవిఠల నీ ఎనగె ఒలిదు ॥ 3 ॥

భావము:

ఈ పాటలో దాసులవారు తనను పాలించమని శ్రీ హరిని పరిపరివిధముల వేడుకొను చున్నారు: '' శ్రీనివాసా, శ్రితజనపాలా, గానలోలా, ముకుందా, ధ్యానించు సజ్జనులను పాలించు వేణుగోపాలా, గోవిందా, వేదవేద్య, నిత్యానందా, నీవేపాలించు! మాధవా, నీపాదబ్జము లను పొందు సుఖము ఎప్పటకి లభించును? అంధకారణ్యమున తత్తరపాటు పడుచున్నాను. ఈ సంసారసాగరమున నిలచి వ్యధ నొందితి నయ్యా, ముకుందా. యశోదానందనా, ఎన్నిదినములీ కష్టము లనుభవించుట? కృపాదృష్టితో చూడలేవా? నేను నీచనరుడను. నిన్ను ముట్టి భజించలేదు. దుష్టకార్యములనాచరించినప్పటికీ, నాకు సఖుడవై చేయూతనిమ్ము. అనుదినము అనేక రోగములననుభవించినాను.

ఘనమహిమాన్వితా, నీకు తెలియునుకదా! ఈ శరీరమున దారఢ్యము లేదు. స్మరణమాత్రముననె కాపాడు, హనుమధీశా, పురందరవిఠలా!'' ప్రసన్నుడవై రక్షింపుము.

రాగం: తోడి తాళం: అట

దాస శేషాద్రివాస తిమ్మప్పన దాసరన కరెదొయ్యు!
సాసిరనామ విలాస మూర్తియ లేసాగి తోరెనగె ॥ ప ॥

బెరళు ఇల్లద కైయాళుండు జీవిసువవన
శిరదలంధద దేవన
ఉరువ శాపకె తాను కిరిదాగి ఇరువవన
శిరదొళు ధరిసిదవన
కొరళమాలెయ పెసరొప్పిద గిరియొళు
స్థిరవాగి నెల సిప్పన
కరుణవారిధి వెంకటేశన చరణవ
కరెదొయ్యు తోరెనగె ॥ 1 ॥

వారిధి యొళుదిసిద నారియ మధ్యది
ఎరియే కుళితవన
వారిజవదనది తోరిద సారది
మూరొందు పెసరవన
మేరువినగ్రది ఊరిద చరణన
సారిదవర జీవన
ఊరిగె కరెదొయ్యు శ్రీ వెంకటేశప -
దారవిందవ తోరెనగె ॥ 2 ॥

సోతమానినియొళు జాతవాగియె మేలె
మాతెయ సలహిదవన

నీతితప్పియే నడెవ వాతభక్షకరన్ను
ఘాతిసి తరిదవన
నూతనవాగిహ నామశైలద మేలె
కాతరదొళు నింతన
పాతకనాశన శ్రీ వెంకటేశన
రీతియ తోరెనగే ॥ 3 ॥

ఋషియ మక్కళనెల్ల హసివిగె గురిమాడి
వశతప్పి నడెవవన
బసిరొళగుదిసియే బిసియ నెల్లవ తిందు
ఎసెవ మహావీరన
పెసరొళ గొప్పిద హసనాద గిరియొళు
కుశలదలి నిందవన
నసుముద్దు శ్రీ వెంకటేశన చరణద
బిసరుహ తోరెనగె ॥ 4 ॥

పాదనాల్కను మేదినియొళ గూరియే
ఆదరిసుత బప్పన మే -
లాద పాదవ నాల్కు అంతరిక్షద మేలె
కాదు కొళ్ళు తలిప్పన
ఆదియనామక్కె అద్రియ నొడ గొండు
హోదియ నిత్తవన
సాధిసి నింతిహ శ్రీ వెంకటేశన
పాదవ తోరెనగె ॥ 5 ॥

ఆదినారాయణ నెంబ పర్వతవను
భేదిసి నింతవన
సాధిసి ముందణ వెంకటాద్రియ మేలె
పాదవనూరిదన

మేదినియొళగుళ్ళ సాధుభక్తరనెల్ల
కాదుకొళ్ళుతలిప్పన వి-
నోదమూరితి యాద శ్రీ వెంకటేశన
పాదవ తోరెనగె ॥ 6 ॥

అత్తెయ వరెసెయ మత్తె అళియగాద
పుత్రియ తందవన
ఉత్తమవా గిహ మగళ సన్నిధియల్లి
నిత్యదొళిరుతిప్పన
బత్తలె యా గిహ సతియళ సత్యక్కె
పుత్రనెందెనిసిదన
హత్తిర కరదొయ్దు పురందరవిఠలన
నిత్యది తోరెనగె ॥ 7 ॥

## మెరుపువలె మెరయుచు తన అనుచరులతో కూడి హృదయ పీఠమున నిలచిన హృషీకేశునిగని

రాగం: జాజావంతి తాళం: త్రిపుట.

కనసు కండెనె మనదల్లి కళవళ గొండెనె ॥ ప ॥

ఏను హేళలి తంగి తిమ్మయ్యన పాదవను కండె ॥ అ.ప ॥

హొన్నద కడగనిట్టు తిమ్మయ్య తా హొల్వానామవ ఇట్టు
అందుగె ఘలుకెన్నుత ఎన్న ముందె బందు నింతిద్దనల్లె ॥ 1 ॥

మకరకుండలవనిట్టు తిమ్మయ్య తా కస్తూరి తిలకవిట్టు
గెజ్జె ఘలుకెన్నుత స్వామి తా బందు నింతిద్దనల్లె ॥ 2 ॥

ముత్తిన పల్లక్కి యతిగళు హొత్తు నింతిద్దరల్లె
ఛత్రచామరదింద రంగయ్యన ఉత్సవ మూరుతియ ॥ 3 ॥

తావరకమలదలి కృష్ణయ్య తా బందు నింతిద్దనల్లె
వాయుబొమ్మాదిగళు రంగయ్యన సేవెయ మాడువరె ॥ 4 ॥
నవరత్న కెత్తిసిద స్వామి ఎన్న హృదయమంటపదల్లి
సర్వా భరణదింద పురందరవిఠలన కూడిదెనె

భావము:

ఈ కీర్తనలో దాసులవారు తాను కన్న కలనుగూర్చి కమనీయముగ తెలియజేయుచున్నారు: 'చెల్లెలా! కలగంటినే. మానసమున కలవర పడితినే. ఏమిచెప్పుదును? కలలో ఆ తిమ్మయ్య పాదముల కంటినే! బంగారు కడియములు ధరించి, నుదుట ఒప్పారు నామము ధరించి, అందెలు ఘల్లుమన, అందముగ నాముందు నిలచినాడుగదవే! మకర కుండలముల ధరించి, కస్తూరితిలకము దిద్దుకొనిన ఆస్వామి గజ్జెలు ఘల్లుమనిపించుచు వచ్చి నా కట్టెదుట నిలచినాడు గదవే! ఛత్ర చామరము లతో నొప్పారు చున్న రంగయ్య ఉత్సవమూర్తి వేంచేసిన ముత్యాల పల్లకిని యతులు మోసి నిలచినారు గదవే! ఆ శ్రేష్ఠ కమలములో స్వతః కృష్ణమూర్తి వచ్చి నిలచెనుగదవే. వాయు బ్రహ్మాదులు ఆ స్వామిరంగయ్యను సేవించు చున్నారే. సర్వాభరణ శోభితుడైన పురందరవిఠలుని, నవరత్న ఖచితమైన నా హృదయ మంటపమున కూడితినే!''

## హృదయపీఠమునుండి కమలాసమేతుడై కన్నుల ముందు కమనీయముగ నిలచి, తన దివ్యమంగళ విగ్రహదర్శనమును కటాక్షించినప్పుడు

రాగం : మధ్యమావతి తాళం : త్రిపుట

బందు నింతిహ నోడి భూతళది వెంకట
ఇందిరెయ ఒడగూడి ఒప్పువ నిరంతర
పొంది భజనెయ మాడి ఆనంద బేడి ॥ ప ॥

వందిసుత మనదొళగె ఇవనడి
ద్వంద్వ భజిసలు బంద భయహర
ఇందుధర సుర వృందనుత గో -
వింద ఘనదయాసింధు శ్రీహరి ॥ అ.ప ॥

ద్వారదెడబలదల్లి జయవిజయరిబ్బరు
సేరి సేవిపరల్లి సనకాదినుత శృం -
గారనిధి అంగదలి ముత్తినలి శోభిప
హార పొందిహుదల్లి విస్తారదల్లి
వారవారకె పూజె గొంబువ
హార మకుటా భరణ కుండల
ధారి భజకేయూర భూషిత
మారపిత గుణ మోహనాంగ
చారు పీతాంబర కటియ కర
వీర కల్హారాది హూవిన
హార కొరళొళు ఎసెయుతిరె వద-
నారవిందను నగుత నలియుత ॥ 1 ॥

ఎల్ల భకుతరభీష్ట కొడువుదకె తా కై-
వల్య స్థానవ బిట్ట శేషాద్రిమందిర -
దల్లి లోలువ ధిట్ట సౌభాగ్యనిధిగెదు -
రిల్ల భుజబలపుష్ట కస్తూరి యిట్ట
చెల్వ ఫణెయలి శోభిసువ సిరి -
వల్లభన గుణ పొగళదిహ జగ
ఖుల్లరెదె ధల్లణ పరాక్రమ
మల్లమర్దన మాతులాంతక

ఫల్గుణన సఖ ప్రకటనా గిహ
దుర్లభను అఘదూర బహు మాం –
గల్య హృదయవ మాడి సృష్టిగె
ఉల్లాస కొడుతలి ఛందదిందలి ॥ 2 ॥

పదక కౌస్తుభధారి సరిగెయ సుకంధర
సుదర్శన దరధారి సుందర మనోహర
పదయుగది నూపుర ఇట్టిహను సన్మని
హృదయస్థిత గంభీర బహుదానశూర
విధి భవాద్యర పొరెవదాతను
తుదిమొదలు మధ్యగళు రహితను
ఉదుభవాదిగళిగె సుకర్తను

సదువిలాసది స్వామితీర్థది
ఉదిసుతిరె సిరిమహిళె సహితది
పదుమనాభ పురందర విఠలను
ముదది బ్రహ్మోత్సవది మెరెయుత ॥ 3 ॥

భావము :

ఈ పాటలో దాసులవారు, తనముందు లక్ష్మీసమేతుడై సాక్షాత్కరించిన పరమపురుషుని మనోహర రూపమును హృదయంగమముగ వర్ణించుచున్నారు : శ్రీ వేంకటేశ్వరుడు ఇందిరాసమేతుడై భూతలముపై వేంచేసి నిలచియున్నాడు చూడుడు. అమందానందమును కోరి అనవరతము భజనలు చేయుడు. మనమున వందనములర్పించి పాదపద్మములను భజించినవారి, సర్వభయములను హరించుటకు మహేశ్వరామరులచే నుతించబడు శ్రీహరి వచ్చి నిలచియున్నాడు చూడుడు. ఇరుకెలంకుల

జయవిజయులు సేవించుచుండగా, సనకాది వంద్యుడు, శృంగారనిధి అయిన సర్వేశ్వరుడు ముత్యాలహారములతో శోభితుడై వేంచేసి, నిలచి యున్నాడు, చూడుడు. నిరంతరము పూజలందుకొనువాడు, హార మకుటాభరణకుండలధారి, భుజకేయూర భూషితుడు, మార జనకుడు, మోహనాకారుడు అయిన శ్రీహరి కరవీర కల్హారాది పుష్ప హారముతో, పీతాంబరధారియై, వదనారవిందమున చిరునవ్వులు చిందించుచు వచ్చి నిలచియున్నాడు చూడుడు. భక్తుల అభీష్టములను దీర్చుటకై కైవల్యమును వదలి, శేషాద్రిమందిరమున నెలకొనిన, సౌభాగ్యనిధి, సాటిలేనివాడు అయిన పరమాత్ముడు - సుందరమైన ఫాలభాగమున అందముగా కస్తూరినామమును దిద్దినవాడు, నీచుల ఎదలను మర్దించు వాడు, మల్లవీరులను చంపి, మామయగు కంసుని సంహరించినవాడు, సవ్యసాచి సఖుడు, దుర్లభుడు, పాపదూరుడు, కల్యాణ కరములగు భావనలు కలిగించువాడు అయినహరి వచ్చి నిలచియున్నాడు చూడుడు. పతకమును, కౌస్తుభమును ధరించి, 'సరిగ' యను కంఠాభరణము నలంకరించుకొని, శంఖ చక్రములను ధరించినవాడు, సుందరములైన పాదములకు నూపురముల నలంకరించుకొనినవాడు, సన్ముని హృదయ స్థితుడు, గంభీరుడు, బహుదాన శూరుడు, విధిభవాదులను కాచేవాడు, దాతయూ, సృష్టి స్థితి లయాదులకు కారణుడు, ఆది మధ్యాంత రహితుడు, త్రిదశపూజితుడు, త్రిలోక నాయకుడు, సద్విలాసముతో శ్రీయుతుడై స్వామితీర్థమునుండి, బ్రహ్మోత్సవమున పురందరవిఠలుడు వేంచేసియున్నాడు చూడుడు.

రాగం: మోహన తాళం: ఆది

వైద్య బంద నోడి వెంకటనెంబ - వైద్యబందనోడి || ప ||

వైద్య బందను వేదవేద్య నోడీగలె
శ్రీదేవి రమణను శ్రీనివాస నెంబ || అ.ప ||

ఎష్టు దినద రోగంగళెంబుదు బల్ల
ఘట్టియాగి ధాతురసగళను బల్ల
కష్ట బడిసదలెన్న భవరోగబిడిసువ
శిష్టవాద దేహ కొట్టు కాయువ నివ ॥ 1 ॥

హొన్ను హణంగళ అన్నవ అనుసరిసి
తన్న దాసనెంబ నిజవ నోడి
చెన్నాగి జిహ్వాగె స్వాదవాగిరువంథ
తన్న నామామృత దివ్య ఔషధ వీవ ॥ 2 ॥

ఈత దిట్టిసి నోడె ఎళ్ళష్టు రోగవిల్ల
ఈ తనువి గెందెందు రోగ బరలరియదు
ఈత అనంతరూపది జీవరొగె మున్న
ప్రీతియిందలి భవరోగవ బిడిసువ ॥ 3 ॥

ధర్మ వైద్యనివ జగకెల్ల ఒబ్బనె
మర్మబల్ల రోగ జీవంగళ
నిర్మలవాగిహ తన్న నామస్మరణె
ఒమ్మె మాడలు భవరోగ బిడిసువ ॥ 4 ॥

అన్య వైద్య నేః అన్య ఔషధవేకె?
అన్య మంత్ర తంత్ర జపవేతకె ?
చన్న పురందరవిఠలన్న నెనెదరె
మన్నిసి సలహువ వైద్య శిరోమణి ॥ 5 ॥

భావము :

భవరోగవైద్యుడైన పరమపురుషుడు విచ్చేయుచున్నాడని దాసుల వారు హెచ్చరికచేయుచు ఆ పరమ వైద్యశిఖామణి శక్తిని తేటతెల్లము చేయు

చున్నారు : వైద్యుడు వచ్చినాడు చూడుడు; వేంకటేశ్వరుడను వైద్యుడు వచ్చియున్నాడు చూడుడు. వేదవేద్యుడు, శ్రీదేవిరమణుడు, శ్రీనివాసుడు అనెడు వైద్యుడు వచ్చియున్నాడు చూడుడు. ఎన్నినాళ్ళ రోగములని బాగుగా తెలిసినవాడు, ధాతురసముల నెరిగినవాడు, కష్టపెట్టక నా భవరోగములను పోగొట్టి శ్రేష్టమైన శరీరమును ప్రసాదించి కాపాడు వాడితడు. బంగారమును, ధనమును, అన్నమును అనుసరించి, తన దాసుడను నిజము నెఱిగి, జిహ్వకు స్వాదుగా నుండు తన నామామృతమను దివ్యౌషధము నొసంగు వైద్యుడు వచ్చినాడు చూడుడు. ఈ వైద్యుడు బాగుగా చూచిన యెడల ఇసుమంత రోగమును వుండదు; ఈ దేహమునకెన్నడును రోగము రాదు. ఇతడు అనంత రూపములతో ప్రీతితో జీవులకు భవరోగములను పోగొట్టును. లోకమున కంతటికిని ఇతడొక్కడే ధర్మవైద్యుడు. రోగ జీవుల మర్మము తెలిసినవాడు. నిర్మలమైన తన నామమునొక్కమారు స్మరించిన భవరోగమును నిర్మూలించును. అన్యవైద్యుడెందులకు? అన్యౌషధమెందులకు? అన్య మంత్రతంత్ర జపములెందులకు? సుందరపురందరవిఠలుని తలచినంతనే మన్నించి రక్షించు వైద్యశిరోమణి వచ్చినాడు – చూడుడు.

రాగం: సారంగ　　　　తాళం: ఏక

ఇందు నానేను సుకృతవ మాడిదెనో
ఇందిరెయరస వెంకట బంద మనెగె　　॥ ప ॥

నొసల తిద్దిద బొట్టిన నవకస్తూరియు
ఎసళు కంగళ థాళ హొసపరియ నోట
ఎసెవ అమృత సార రససవి మాతు
కుసుమద సొబగ వెంకట బంద మనెగె　　॥ 1 ॥

హార కేయూర హొన్నుంగురద బెరళు
హారద నడువె హొకిద వేళు పదక

తోర ముత్తిన కంఠమాలె మాణిక కో -
నేరిగిరివాస వెంకట బంద మనెగె ॥ 2 ॥

బిగిదు సుత్తిద నీల బిడి ముత్తిన ఒంటి
ముగుళు బిరిదందద నగె దంతపంక్తి
ఝగెప పీతాంబర ఉడెయ కఠారి ప -
న్నగగిరివాస వెంకట బంద మనెగె ॥ 3 ॥

బాలచంద్రన పోల్వ కపోలకుండలవు
నీలమాణిక్యదాభరణవ నిట్టు
కాల పెండెయవు రతునద హావిగెయు
మేలుగిరివాస వెంకట బంద మనెగె ॥ 4 ॥

కరయుగదలి శంఖ చక్రవ పిడిదు
ఎరడేళుభువన తన్నుదర దొళిట్టు
గరుడన హెగలేరి జగవ పాలిసువ
పురందరవిఠల వెంకట బంద మనెగె ॥ 5 ॥

భావము :

తిరువేంకటపతి దాసులవారి గృహమునకు వేంచేసినాడు. తన సుకృతమును తలచుకొని, దాసులవారు పరవశులై ఆ పరాత్పరుని మోహన రూపమును చవులూరగా వర్ణించుచున్నారు : "ఈనాడు నేనేమి సుకృతము చేసితినో! ఇందిరారమణుడు వేంకటపతి ఇంటికి వేంచేసినాడు. ఫాల తలము మీద చక్కగా దిద్దిన కస్తూరితో, పూరేకులవంటి కన్నుల కాంతితో కూడిన నూతనమైన చూపులతో, అమృత సారమువలె, సరసములు, మధురములూ అయిన మాటలతో, కుసుమముల సొబగుతో వెంకటరమణుడు ఇంటికి విచ్చేసినాడు. హారకేయూరములతో బంగారపుటుంగరములతో, హారముల మధ్య నలంకరించిన ఏడు

పతకములతో, పెద్ద ముత్యాల కంఠహారముతో, మాణిక్యమువలె మెరెయు కోనేటి గిరివాసుడు ఇంటికి విచ్చేసినాడు. ఒంటి ముత్యపు కుండలములతో, చిరునగవు లొలికించు దంతపంక్తితో, పీతాంబరముతో, నడుమునకు బిగించిన ఖడ్గముతో శేషగిరివాసుడు ఇంటికి విచ్చేసినాడు. బాలచంద్రుని వంటి కపోలముపై నొప్పు కుండలములతో, నీలమాణిక్యాభరణములు ధరించి,కాలికి పెండెరము నలంకరించి, రత్నపాదుకలు ధరించి మేరుగిరివాసుడౌ వెంకటేశుడు ఇంటికి విచ్చేసినాడు. కరములందు శంఖ చక్రములను పట్టుకొని, ఈరేడు లోకములను తన ఉదరమున పెట్టుకొని, గరుడుని భుజములపై అధిరోహించి, జగములను పరిపాలించు పురందరవిఠల వేంకటేశ్వరుడు ఇంటికి వేంచేసినాడు.''

## సుళాది

తాళం : ధృవ

వరమణిగళ కెత్తిసిద ముకుటద చారు
తిరుమల గిరియ తిమ్మరాయన కండె నా
పెరెయ నొసల తిలకద దివ్యమధుకర
కురుళు భ్రూలతెయ శ్రీకారద కర్ణయుగళ
అరళిద అరుణకమలద అరళ నయనద
వరదంత పంక్తి ఎసెవ అధర చుబుకాగ్ర
స్ఫురిత కంబు కంఠత్రిరేఖె చతుర్భుజ
అరిశంఖ కటి శోభాభయహస్తవ కండె
తరణియనంతకిరణ జాను జంఘెయ
కిరుగెజ్జె ఎరడు పాదాంగుళియ నఖద
వరవజ్రాంకుశ ధ్వజ ఊర్ధ్వ రేఖెయిందొప్పువ
చరణ మాందళిర కండె వలవింద

పరమపురుష గుణాత్మ నీలమేఘశ్యామ
సిరియరసు పురందర విఠలరాయన కండె ॥

తాళం : మట్ట

అందుగె కడెయ పెండెయవు మెరెవ
హొందిద కాంచీదామ కండెనా
ఇందు పేళలేను జాంబునద సట
పొందిద చిన్నద సూత్రవ కండెనా
కుందదె హొళెవ కౌస్తుభ వైజయంతియ:న్ను క( ంనా
ఇందువినందది మెరెవ కుండల
బంధుర మహిమ బాహుకీర్తి యా
నందది నిరుపమ తిరువెంగళప్ప పు -
రందరవిఠలరాయన కండె నా

తాళం : త్రివిడ

తమన కొందవనీత మందరోద్ధర నీత
భూమియ నెగహి తందవనీత
కుమతిరక్కసరను సీళి బలియ బేడిదనీత
జమదగ్నిభవ ధరజెనాథనీత
సుమన సేంద్రన తనూభవ సఖ నీత
చమత్కృతి యింద మూరూరు గెలిద నీత
అమలకల్కి మొదలాద అనంతావతార నీత
కమలేశ పురందర విఠల నీత ॥

తాళం : అట

మడువినొళగె గజరాజన కాయ్దు నీత
మడది ద్రౌపది యభిమాన రక్షక నీత

మిడుకువజామిళన పాశ పరిహరిసి
కడుమెచ్చి ధ్రువగె ఉన్నత పదవిత్త నీత
కడలశయన నీత కరుణాంబుధి ఈత
సడగరద పురందరవిఠల నీత ॥

తాళం : ఆది

శరణు సకల జగత్పాలకదేవ
శరణు విరించ్యాది వందితపాద
శరణు మునిహృత్కుముద చంద్ర
పరిపూర్ణ గుణనిధి పరమానంద
పురందర విఠల పూర్ణకామ

జతి

ధరెగిదే వైకుంఠ వెందు తోరువ హస్త
తిరువెంగళప్ప శ్రీ పురందరవిఠల ॥

భావము :

తాను దర్శించిన తిరుమల గిరి తిమ్మరాయని పరమాద్భుతమైన సౌందర్యమును దాసులవారు మనోరంజకముగ నభివర్ణించుచున్నారు : వర మణి ఖచితమైన కిరీటమును ధరించిన తిరుమల తిమ్మరాయని దర్శించితిని. విశాల ఫాలమున తిలకము, తుమ్మెదలబోలు కురులు, కనుబొమ్మలు, శ్రీకారముల వంటి కర్ణములు, వికసించిన కమలములబోలు విశాల నేత్రములు, చక్కటిపల్వరుసతో సొంపారు అధరములు, అందమైన చుబుకాగ్రము, త్రిరేఖాసమన్వితమైన కంబు కంఠము, చతుర్భుజములు, శంఖచక్రములు గల హస్తములను, శోభాయమానమైన కటిపై ఉంచిన హస్తము, అభయహస్తమును దర్శించితిని. సూర్యకిరణములను పోలు జానువులు, జంఘలు, చిరుగజ్జెలు, పాదనఖములు, వజ్రాంకుశ ధ్వజ

ఊర్ధ్వ రేఖలతో నొప్పారు, మామిడి చివుళ్ళ వంటి చరణములను ప్రేమతో దర్శించితిని. పరమపురుషుడు, గుణాత్ముడు, నీలమేఘశ్యాముడు, శ్రీనాథుడు అయిన పురందరవిఠలుని కంటిని.

అందెలు, కడియాలు, పెండేరములు, ప్రకాశవంతమైన కాంచీ దామములను చూచితిని. సువర్ణయజ్ఞోపవీతమును, కౌస్తుభమును, వైజయంతిని చూచితిని. చంద్రునివలె మెరయుచుండు కుండలములను, పూర్ణమహిమాన్వితుని భుజకీర్తులను కంటిని. ఆనందముతో నిరుపమాను డగు తిరువెంగళప్పను, పురందర విఠలుని దర్శింపితిని.

తముని సంహరించినవాడితడు. సుందరవదనుడు, భూమిని పెకలించి తెచ్చినవాడు, కుమతియైన రక్కసుడు హిరణ్యకశిపుని చీల్చి, బలిని యాచించినవాడు, పరశురాముడు, సీతానాథుడు, ఇంద్ర తనూజుడైన అర్జునుని సఖుడు, త్రిపురములను జయించినవాడు, అనంతావతారుడు అయిన కమలేశు పురందరవిఠలుడితడు.

మడుగులో గజరాజును రక్షించినవాడు, ద్రౌపది మానమును సంరక్షించినవాడు, అజామిళుని పాపములను పరిహరించిన వాడు, ధ్రువునికి ఉన్నత స్థానమును ప్రసాదించినవాడు, కడలి శయనుడు, కరుణాసాగరుడు, ఆనందమయ పురందరవిఠలుడితడు.

సకలజగత్పాలకా, దేవా శరణు. బ్రహ్మాది వందితపాదా, శరణు. మునుల హృదయ కుముదములకు చంద్రునివంటివాడా, శరణు. పరిపూర్ణ గుణనిధీ, పరమానందా,పురందరవిఠలా, పూర్ణకామా శరణు. భూ లోకమునకిదే వైకుంఠమని చూపు హస్తము గల తిరువేంగళప్పా, శ్రీపురందరవిఠలా శరణు.

రాగం: పంతువరాళి తాళం: అట

కూసు కండెవమ్మ – అమ్మ నిమ్మ – కూసు కండెవమ్మ ॥ ప ॥

కాసిగె వీసద బడ్డి గళిసికొండు
శేషగిరియ మేలె వాసవాగిద్దానె ॥ 1 ॥

వంచిసి బలెయొళ్ ప్రపంచవెల్ల సెళెదు
కంచి పట్టణది బల్ మించాగిద్దానె ॥ 2 ॥

గుడ్డ బెరళొళెత్తి దొడ్డి గోళ్గళ కాయ్దు
ఒడ్డి జగన్నాథ గిడ్డాగిద్దానె ॥ 3 ॥

దుడుకు మాడి హాలు మడికెగళ ఒడెదు
హడగనేరి బందు ఉడుపిలి ఇద్దానె ॥ 4 ॥

మంగళరేఖె పాదంగళుళ్ళ నమ్మ
రంగ పురందర విఠల శ్రీకృష్ణనె ॥ 5 ॥

భావము :

ఈ పాటలో దాసులవారు యశోదా తనయుని తాము చూచిన వైనము వివరించుచున్నారు : "అమ్మా, బిడ్డనుచూచితిమమ్మా, నీ బిడ్డను చూచితిమి. కాసుకాసుకు వడ్డిగడించి శేషగిర్పై వసించుచున్నాడు. వంచించి ప్రపంచమును కంచిపట్టణమున మెరుపువలెనున్నాడు. చిటికెన వ్రేలితో పర్వతమునెత్తి గోవులను కాచిన వడ్డి జగన్నాథుడు పొట్టిగా వున్నాడు. దుడుకుచేసి పాలకడవల పగులగొట్టి పడవనెక్కి ఉడుపిలో నున్నాడు. మంగళ రేఖలపాదములు గల మీ రంగ పురందరవిఠల శ్రీకృష్ణుడే".

రాగం: ముఖారి తాళం: మట్ట

కండె కండె స్వామియ బేడికొండె ॥ ప ॥

కండె తిరుపతి వెంకటేశన కారణాత్మక సార్వభౌమన
ఽ మితార్థవ నీవ దేవన కరుణనిధి ఎందెనిసి మెరెవన ॥ అ.ప ॥

కోటి సూర్య ప్రకాశవెనిప కిరీటవను మస్తకది కండెను
నోట కచ్చురియెనిప నగెముఖ నొసలొళగె తిరుమణియ కండెను
సాటి ఇల్లద చతురహస్తది శంఖ చక్రగదాబ్జ కండెను
బూటకద మాతల్ల కేళిరో భూరిదైవద గండనంఘ్రియ ॥ 1 ॥

తప్పుకాణికె కప్పుగళను సప్తలోకగళింద తరిసువ
ఉప్పు ఓగరగళనె మారిసి ఉచితదిందలి హణవ ఘళిసువ
ఇప్పుత్తుదుడ్డిగె శేరుతీర్థవ ఒప్పదిం క్రయమాడికొడిసువ
సర్పశయనన సార్వభౌమన అప్ప వెంకటరమణనంఘ్రియ ॥ 2 ॥

ఉరది శ్రీ దేవియళ కండెను ఉన్నతద కౌస్తుభవ కండెను
గరుడ కిన్నర నారదాదిగళిరలు ఎడబలదల్లి కండెను
తరతరది భక్తరిగె వరగళ కరెదు కొడువుద నాను కండెను
శరధిశయన శ్రీ శేషగిరివర సిరిపురందర విఠలనంఘ్రియ ॥ 3 ॥

భావము:

తాముదర్శించిన తిరుపతి వేంకటేశ్వరుని తీరుతెన్నులను దాసుల వారు తియ్యతియ్యగా వర్ణించుచున్నారు: " స్వామిని కంటిని. వేడుకొంటిని. విశ్వకారణుడైనవానిని సార్వభౌముని తిరుపతి వేంకటేశ్వరుని కంటిని. కామితార్థములిచ్చు దేవుని, కరుణానిధియని పేరుగల తిరుపతి వేంకటేశ్వరుని కంటిని. కోటి సూర్యప్రభాసమానమైన కిరీటమును ధరించిన మస్తకమును కంటిని. ఆశ్చర్యకరమైన నగు మోముపైనొప్పారు తిరుమణిని కంటిని. చతురహస్తములందు సాటిలేని శంఖచక్రగదాబ్జములను కంటిని. ఇవిబూటకపు మాటలుకావు. వినుడు! దేవతల స్వామి పాదములను కంటిని. సప్తలోకములనుండి అపరాధ కానుకలు, కప్పములు తెప్పించుకొను, ఉప్పు అన్నమును అమ్మించి ధనమునార్జించువానిని, ఇరవై కాసులకు సేరు తీర్థమునమ్మించువానిని, సర్పశయనుని, సార్వభౌముడగు

తండ్రి వేంకటేశ్వరుని పాదములను కంటిని. వక్షమున శ్రీ దేవిని, కౌస్తుభ మును కంటిని. కుడి ఎడమలందు గరుడ కిన్నెరాదులుండుట కంటిని. భక్తులకు పలవరముల ప్రసాదించుట కంటిని. శరధిశయనుడు, శేషగిరి వాసుడు అయిన పురందరవిఠలుని పాదములను కంటిని.

రాగం: సావేరి తాళం: అట

ధణియ నోడిదెనో వెంకటన మన
దణియె నోడిదె శిఖామణియ నిర్మలన ॥ప॥

కేసక్కి అన్న ఉంబువన దుడ్డు
కాసుబిడదె హొన్ను గళిసి కొంబువన
దోసె అన్నవ మారిసువన తన్న
దాసర మేళది కుణిదాడుతిహన ॥1॥

గట్టి నొల్లియ హొద్దిహన హొర
హొంటుహోగి బేటెయాడుతలిహన
గంటె నాదకె ఒలియువన భూవై -
కుంఠవిదెందు హస్తవ తోరిదవన ॥2॥

బెట్టదొళగె ఇరుతిహన మన
ముట్టిభజిప భకుతరిగొలిదవన
కొట్టు వరవ తప్పదవన ఈ
సృష్టిగధిక పురందరవిఠలన ॥3॥

భావము:

తాము దర్శించిన దొరను వేంకటేశ్వరుని దాసులవారు ఈ కీర్తనలో మనోహరముగ, కన్నులకు కట్టినట్టు వర్ణించు చున్నారు: " దొరను చూచితిని. వేంకటేశ్వరుని, శిఖామణిని, నిర్మలుని మనసార

దర్శించితిని. ఎఱ్ఱబియ్యపుటన్నము భుజించువానిని, ధనమును, బంగారమును గడించువానిని, దోసెను అన్నమును అమ్మించు వానిని, తన దాసబృందమున నర్తించువానిని చూచితిని. ముతుక ఉత్తరీయము ధరించిన వానిని, బయల్వెడలి వేటాడువానిని, గంటానాదమునకు ప్రసన్నుడగు వానిని, భూవైకుంఠమిదేయని హస్తమున చూపువానిని చూచితిని. కొండపై నివసించు వానిని, మనసారా తనను భజియించు భక్తులననుగ్రహించు వానిని, వరములిచ్చి తప్పని వానిని, సమస్త సృష్టికి అధికుడైన పురందరవిఠలుని చూచితిని.''

రాగం: సౌరాష్ట్ర తాళం: అట.

సకలదురితగళ పరిహార మాడిద్యో వెంకటేశ ॥ప॥

భకుతి గొలిదు బందు భక్తర కాయ్దెయో వెంకటేశ ॥ అ.ప ॥

మత్స్యావతారది నాల్కువేదవ తంద్యో వెంకటేశ
పృథ్వి భారవ పొత్తు భృత్యర నీ కాయ్ద్యో వెంకటేశ ॥ 1 ॥

ధరెయనోయ్దన కోరెదాడెయిందలి కొంద్యో వెంకటేశ
తరళ గొలిదు నీ కంభదిందలి బంద్యో వెంకటేశ ॥ 2 ॥

భూమిదానవ నీడిదవన బాగిల కాయ్ద్యో వెంకటేశ
భూమి పాలరనళిదు భార్గవ నెనిసిద్యో వెంకటేశ ॥ 3 ॥

దశశిరనను కుట్టి శశిముఖియళ తంద్యో వెంకటేశ
అసురెయ సంహరిసి కంసన మడుహిద్యో వెంకటేశ ॥ 4 ॥

అధమజనరిగె బోధిసి బత్తలె నింద్యో వెంకటేశ
కుదురె ఏరి కల్కి రూపవ తాళ్ద్యో వెంకటేశ ॥ 5 ॥

హరిదాసర మేలె ఒలిదు వేగది బంద్యో వెంకటేశ
వరద పురందరవిఠల నమో నమో వెంకటేశ ॥ 6 ॥

భావము:

ఈకీర్తనలో దాసులవారు భగవంతుని ప్రస్తుతించుచు వివిధావ తారములో ఆయన నిర్వ హించిన మహత్కార్యములను పేర్కొను చున్నారు:

సకల దురితముల పరిహరించితివి వెంకటేశా. భక్తికి ప్రసన్నుడవై వచ్చి భక్తుల గాచితివి వెంకటేశా.

మత్స్యావ తారమున నాల్గు వేదముల దెచ్చితివి వెంకటేశా. పృథ్వి భారము మోసి భృత్యులను గాచితివి వెంకటేశా.

ధరనపహరించిన వానిని కోరలతో చంపితివి వెంకటేశా. బాలునికి ప్రసన్నుడవై నీవు స్తభమునుండి వచ్చితివి వెంకటేశా.

భూమిదానమిచ్చినవాని వాకిట కాచితివి వెంకటేశా. భూపాలుర సంహరించి భార్గవు డనిపించు కొంటివి వెంకటేశా.

దశశిరుని మర్దించి శశిముఖిని దెచ్చితివి వెంకటేశా. రక్కసిని సంహరించి, కంసుని మట్టు వెట్టితివి వెంకటేశా.

అధములకు బోధించి దిగంబరముగ నిలచితివి వెంకటేశా. గుర్రమునెక్కి కల్కిరూపు ధరించితివి వెంకటేశా.

హరిదాసులకు ప్రసన్నుడవై వేగముగ వచ్చితివి వెంకటేశా. వరద పురందరవిఠల నమో నమో వెంకటేశా!

రాగం: నాదనామక్రియ తాళం: రూపకం

నిన్ననోడి ధన్యనాదెనో హే శ్రీనివాస ॥ ప ॥

నిన్న నోడి ధన్యనాదె ఎన్న మనది నింతు సుప్ర -
సన్న దయమాడి నీను మున్ని నంతె సలహబేకో ॥ అ.ప ॥

లక్ష్మిరమణ పక్షివాహన లక్ష్మి నిన్న వక్షదల్లి
రక్షణశిక్షణదక్ష పాండవపక్ష కమలాక్ష రక్షిసు ॥ 1 ॥

దేశదేశగళను తిరుగి ఆశాబద్ధనాదె స్వామి
దాసనెనిసి ఎన్న జగదీశ కాయో వాసుదేవ ॥ 2 ॥

కంతుజనక కొట్టు ఎనగె అంతరంగద సేవెయన్ను
అంతరవిల్లదె పాలిసయ్య హొంతకారి పురందరవిఠల ॥ 3 ॥

భావము :

ఈ కీర్తనలో దాసులవారు తనను రక్షించమని శ్రీనివాసుని ప్రార్థించుచున్నారు : "ఓ శ్రీనివాసా, నిన్ను దర్శించి ధన్యుడనైతిని. సుప్రసన్నా, నా మదిలో నెలకొని మునుపటివలె నన్ను రక్షించుము. లక్ష్మీరమణా, పక్షివాహనా, రక్షణ శిక్షణ దక్షా, పాండవపక్షా, కమలాక్షా, లక్ష్మి నీ వక్షమున వసించుచున్నది. నన్ను రక్షించుము. దేశద్రిమ్మరినై ఆశాపాశబద్ధుడనైతిని. నన్ను నీ దాసుడనిపించి, జగదీశా, రక్షింవుము. మన్మథజనకా, నాకు అంతరంగ సేవనొసగి, నన్ను నిరంతరము పరిపాలించుము; బలశాలీ, పురందర విఠలా!"

రాగం : మోహన తాళం : అట

నిన్న దివ్య మూరుతియ కణ్ణుదణియనోడి
ధన్యనాదెను ధరెయొళు ॥ ప ॥

ఇన్ను ఈ భవభయకె అంజలేతకె దేవ
చెన్న శ్రీ వెంకటేశా, ఈశా – ॥ అ.ప ॥

ఏసు జన్మద సుకృతఫలవు బందొదగితో
ఈ స్వామి పుష్కరణి యొళ్
నా స్నానవను మాడి వరాహదేవర నోడి
శ్రీ స్వామి మహాద్వారకె

ఈశరీరవను ఈడాడి ప్రదక్షిణెమాడి
లోసినిందలి పొగుత
ఆసువర్ణద గరుడగంబవను సుత్తి సం-
తోషదిం కొండాడిదె - బిడదె ॥ 1 ॥

నెట్టనెయ ద్వారవ దాటి పోగుతిరలు
దట్టణియ మహాజనదొళు
కృష్ణాజినదవర కైపెట్టు కాణుత్త కం-
గెట్టు హరిహరి ఎనుతలి
గట్టి మనసినలి తలె చిట్టిట్టు శీఘ్రదలి
కట్టంజనకె పోగుత
బెట్టదధిపతి నిన్న దృష్టియిందలి నోడి
సుట్టె ఎన్నయ దురితవా - దేవా ॥ 2 ॥

శిరదల్లి రవికోటి తేజదిందెశెయువ
కిరీట వరకుండలగళ
కొరళల్లి సర వైజయంతి వనమాలెయను
పరిపరియ హారగళను
ఉరది శ్రీవత్సవను కరది శంఖచక్రగళ
వరనాభిమాణికవను
నిరుపమ మణి ఖచిత కటిసూత్ర పీతాంబరవ
చరణయుగ దందుగెయను - ఇన్ను ॥ 3 ॥

ఇక్షు చాపన పితనె పక్షీంద్రవాహననె
లక్ష్మీపతి కమలాక్షనె
అక్షయ అజసురేంద్రాది వందితనె
సాక్షాజ్జగన్నాథనె

రాక్షసాంతక భక్తవత్సల కృపాళు నిర-
పేక్ష నిత్యతృప్తనే
కుక్షి యొళగీరేళు భువనవను పాలిపనె
రక్షిసువుదొళితు దయది – ముదది ॥ 4 ॥

ఉరగగిరియరస నిన్న చరణ నోడిదమేలె
ఉరగ కరి వ్యాఘ్ర సింహ
అరసు చోరాగ్ని వృశ్చిక కరడి మొదలాద
పరిపరియ భయగళుంటే
పరమవిషయగళ లంపటదొళగె సిలుకిసదె
కరుణిసువుదొళితు దయవా
స్మరగధికలావణ్య పురందరవిఠలనే
శరణజనకరుణార్ణవా దేవా

భావము:

ఈ పాటలో దాసులవారు శ్రీ వేంకటేశ్వర దర్శనానుభవమును హృదయంగమముగ వర్ణించుచున్నారు: '' శ్రీ వేంకటేశా, నీదివ్యమంగళ విగ్రహమును కనులార దర్శించి ధన్యుడనైతిని. ఇక ఈ భవభయములకు బెదరుటెందులకు? ఎన్ని జన్మల సుకృతఫలమో, స్వామిపుష్కరిణిలో స్నానమాడి, వరాహస్వామిని దర్శించి, మహద్వారమున శరీరమును పడవైచి, ప్రదక్షిణమాచరించి, మనోహరముగ స్వామిని కీర్తించుచూ సువర్ణగరుడగంబము దాట్టుకుతిరిగి ఆనందపారవశ్యములో కొనియాడితిని. ద్వారమును దాట్టుచూ, క్రిక్కిరిసిన జనమధ్యమున కృష్ణాజినధారుల చేతి దెబ్బలు తినుచు, కంగారుతో 'హరిహరీ' యనుచు దృఢమైన మనస్సుతో కటాంజనమునకుపోవుచు, నిన్ను చూచిన క్షణమున, కొండలరాయా, నాపాపములను దహించివేసితివి. శిరమున కోటిసూర్య ప్రభాభాసమానమైన కిరీటము, కుండలములు, కంఠమున

వైజయంతీ సరము.వనమాల, పరిపరివిధముల హారములను, వక్షమున శ్రీ వత్సమును, హస్తములందు శంఖచక్రములను, నాభియందు మాణిక్యమును, మణిఖచితకటిసూత్రమును, పీతాంబరమును, చరణ యుగములనందెలను దర్శించితిని.

" ఇక్షుచాపుడైన మన్మథుని తండ్రీ, పక్షీంద్రవాహనా, లక్ష్మీపతీ, కమలాక్షా, అక్షయా, అజసురేంద్రాదివందితా, జగన్నాథా, రాక్షసాంతకా, భక్తవత్సలా, కృపానిధీ, నిరపేక్షా, నిత్యతృప్తా, ఉదరమున పదునాల్గు లోకములను భరించినవాడా, దయతో, ఆనందముతో నన్ను రక్షింపుము. ఉరగగిరి ప్రభో, నీదు చరణములు చూచిన పిదప ఉరగ, కరి, వ్యాఘ్ర, సింహ, రాజ, చోర, అగ్ని, వృశ్చికాదుల వలన భయము కలుగునా? శరణుజొచ్చిన వారిని కాపాడు కరుణాసముద్రా, మన్మథుని మించిన లావణ్యముగలవాడా, పురందరవిఠలా, విషయలంపటమునందు నన్నిరికించక కరుణించుము.

## నీడవోలె మాతోడ నడయాడు ఓ ఇందిరా

## - హృదయమందిర విహారీ, ఇంతవరకు ఎందు దాగితివి?

రాగం : శ్రీ తాళం : అట

నీ నిరుళెల్లిద్ద హేళయ్య
శ్రీనివాసమూరుతి గోవళరాయా ॥ ప ॥

పాలసాగరది హావినమేలె తలి -
రాలదెలెయ మేలె యశోదెయ
తోళిన మేలె గోపియరల్లి క్రతు -
శాలెయొళరసి నోడిదరిల్ల ॥ 1 ॥

కడెవల్లి తురువిండుగళల్లి సత్య
నుడివల్లి ఎణెగాణెసదల్లి

మడది రుగ్మిణి జాంబవతియరల్లి, ని-
న్నడిగళరసి నోడిదరిల్ల ॥ 2 ॥

ఏకాదశియ జాగరదల్లి పుణ్య-
లోకపావన భాగవతరల్లి
వ్యాఖ్యాన తెగెదు నోడిదరిల్ల, జగ-
దేక పురందర విఠల ॥ 3 ॥

భావము :

ఈ కీర్తనలో దాసులవారు వేంకటేశ్వరుని రాత్రి ఎక్కడ వుంటివని ప్రశ్నించుచున్నారు.

నీవు రాత్రి యెక్కడుంటివి? చెప్పుమయ్య! శ్రీనివాసమూర్తీ, గోవులరాయా -

పాలసముద్రమున పాముపై, లేతవటపత్రముపై, యశోద ముంజేతిపై, గోపికలమధ్యలో, యజ్ఞశాలలో, వెదకిచూడగ లేవు.

చిలుకు చోట, ఆలమందల మధ్యలో, సత్యము పలుకుచోట, సాటిలేనిచోట (వైకుంఠమున), భార్య రుక్మిణి, జాంబవతుల దగ్గర, నీ పాదముల వెదకి చూడగా లేవు.

ఏకాదశి జాగరమందు, పుణ్యలోకపావనులగు భాగవతులందు వ్యాఖ్యానము తీసి చూడగా లేవు; జగదేక పురందరవిఠలా!

రాగం : మంచి తాళం : ఛాపు

ఎన్న బిట్టు నీనగలదిరు శ్రీనివాస ॥ ప ॥

నిన్న నంబిద దాసనల్లవేనో ॥ అ.ప ॥

తనువెంబో మంటపది
మనవెంబో హాసెమంచ
ఘనవాద సుజ్ఞాన దీపద బెళకల్లి
సనకాది వంద్య నీ బేగ బారో ॥ 1 ॥

పంచరివరు యావాగలూ
హొంచుహాకి ఎన్నను నోడుతారె
కొంచగారరు అరుమంది అవరు
హించుముంచిల్లదె ఎళెయుతారె ॥ 2 ॥

మున్నమాడిద దుష్కర్మది బళలిదె
ఇన్నాదరు నీనెన్న కాయో
ఘన్నమహిమ శ్రీ పురందరవిఠల
మన్నిసి మమతె ఎన్నల్లి తోరో ॥ 3 ॥

భావము :

ఈ పాటలో దాసులవారు తనను కష్టముల పాలుచేయు, పంచేంద్రియములనుండియు, అరిషడ్వర్గముల నుండియు రక్షించమని శ్రీనివాసుని వేడుకొనుచున్నారు: శ్రీనివాసా, నన్ను ఎడబాసియుండ వలదు. నేను నిన్ను నమ్మినదాసుడనుగానా ? తనువనెడు మంటపమున మనసనెడు పట్టుమంచమును సిద్ధపరచినాను. ఘనమైన జ్ఞానజ్యోతి కాంతిలో, వేగిరము వేంచేయుము సనకాదివంద్యా! పంచ జ్ఞానేంద్రియములు అనుక్షణమును నన్ను విషయలోలుపునిగా చేయు చున్నవి. అరిషడ్వర్గము నన్ను సమయాసమయములు లేక పతన మొనరించుచున్నది. గతమున నొనరించిన దుష్కర్మములతో నలసి పోయితిని. ఇకనైన నన్ను రక్షింపుము. ఘనమహిమా, పురందరవిఠలా, మన్నించి నాయెడ మమతను చూపుము.

## అంగుష్ఠాగ్రమున అమర తరంగిణిని ఉద్భవింపజేసి ముల్లోకముల పాపముల వింకింపజేసిన పరమాత్ముని అప్రాకృత పాదారవిందములకు దాసులవారి దండప్రణామములు

రాగం : సురటి తాళం : ఆది

శరణు వెంకటరమణ నిన్న
చరణవ నంబిదె నాను ॥ ప ॥

కరుణాసాగర కామిత ఫలవీవ
శరణ భక్తర కావ గరుడవాహన దేవ ॥ అ.ప ॥

భక్తవత్సల హరియె, నమ్మ
భవదురిత పరిహారనె
అఖిలాండకోటి బ్రహ్మాండనాయక
శరణ భక్తరకావ సురమునిగళ దేవ ॥ 1 ॥

పాపవినాశిని తీర్థ నమ్మ
పాతకవ పరిహరనే
శ్రీ వెంకటగిరినివాస
కోనేరి తీర్థాధివాస నివాస ॥ 2 ॥

దేశకధికవాద – నమ్మ
శేషగిరియలి వాస
శ్రీవేంకటగిరి తిరుమలేశ
దాసదాసర సలహువ పురందరవిఠల ॥ 3 ॥

భావము :

ఈ పాటలో దాసులవారు శ్రీ వేంకటేశ్వరస్వామి పాదపద్మములకు అభివందనమాచరించుచున్నారు : వేంకటరమణా, శరణు! నీ చరణము

నమ్మియున్నాను. కరుణాసాగరా, కామితార్థము నొసగుము. శరణు జొచ్చిన భక్తులను కాపాడు గరుడవాహనా, దేవా! భక్తవత్సలా, హరీ, భవదురితపరిహారా, అఖిలాండకోటి బ్రహ్మాండనాయకా, శరణు జొచ్చిన భక్తులను కాపాడు సురనాయకా, మునినాయకా. పాపవినాశినీ తీర్థముతో పాతకముల పరిహరించువాడా! శ్రీ వేంకటనివాసా, కోనేటితీర్థాధివాసా! లోకములందు మిన్నయైన మా శేషగిరివాసా, శ్రీ వేంకటగిరి తిరుమలేశా, దాసదాసుల రక్షించు పురందరవిఠలా, శరణు!

రాగం : హిందూస్తాని కాఫీ తాళం : ఏక

వెంకటాచలనిలయం వైకుంఠపురవాసం ॥ ప ॥

పంకజ నేత్రం పరమపవిత్రం
శంఖ చక్ర ధర చిన్మయరూపం ॥ అ.ప ॥

అంబుజ భవ వినుతం అగణిత గుణధామం
తుంబురునారద గాన వినోదం
అంబుధి శయనం ఆత్మాభిరామం ॥ 1 ॥

పాహి పాండవ పాలం కౌరవ మద హరణం
బాహు పరాక్రమ ఫణిపతిశయనం
అహల్యాశాప విమోచన చరణం ॥ 2 ॥

సకల వేదవిచారం సర్వజీవి నేతారం
మకరకుండల ధర మదన గోపాలం
భకుతవిపోషక పురందరవిఠలం ॥ 3 ॥

భావము :

ఈ కీర్తనలో దాసులవారు వెంకటాచల నిలయుని అనేకవిధముల సంస్తుతించుచు నమస్కరించుచున్నారు. ఇది ప్రసిద్ధమైన సంస్కృత

గానము. ఇందు 'నమామి' అను క్రియాపదమును తుది చరణాంతమున చేర్చుకొనవలెను.

**శ్రుతితతుల అభిమాని లక్ష్మీస్తుతులకు**
**గోచరించని అప్రతిహత మహైశ్వర్యాదఖిల**
**సద్గుణగణాంబోధియయ్యును తనవారు చేయు**
**సంస్తుతికి వశుడై ఆనందించు భక్తపక్షపాతియగు**
**శ్రీనివాసుని కడ దాసులు చేసిన సంస్తుతి**

**ఉగాభోగము**

స్త్రీయరిగె పురుషరు మోహిసువరల్లదె
పురుషరిగె పురుషరు మోహిసువుదెంతో
హరీ, పరమపురుష, పురుషోత్తమ
పురుషబ్రహ్మాదిగళు నినగె మోహిసువరై
తిరు వెంగళప్ప సిరిపురందరవిఠలరాయ
జగదొళగె నీను మోహనరూపకాణో
హరీ, పరమ పురుష, పురుషోత్తమా ॥

భావము :

ఈ ఉగాభోగములో దాసులవారు శ్రీవేంకటేశ్వరుని పుంసా మోహన రూపమునభివర్ణించుచు ప్రస్తుతి చేయుచున్నారు :

స్త్రీలను పురుషులు మోహింతురుగానీ, పురుషులు పురుషులను మోహించుటెట్లు? హరీ, పరమపురుషా, పురుషోత్తమా - పురుష బ్రహ్మాదులు నిన్ను మోహింతురు. తిరువేంగళప్పా! శ్రీ పురందర విఠ్ఠలరాయా, జగమున నీవు మోహనరూపుడవు. హరీ, పరమపురుషా, పురుషోత్తమా!

రాగం : పూర్వి తాళం : అట

బణ్ణి సలళవే నిన్న వెంకటరన్న ॥ ప ॥

బణ్ణిసలళవల్ల భకుత వత్సలదేవ
పన్నగశయన పాల్గడలొడయనె రంగ ॥ అ.ప ॥

అసమపరాక్రమి తమనెంబ దైత్యను
శశిధరవరది శక్రాద్యరిగళుకదె
బిసజసంభవన తక్కైసి నిగమవ కద్దు
విషధియొళడగిరలు ఒదగి బందమరరు
వసుధీశ కాయబేకెందెనలవన–మ–
ర్ధిసి వేదావళియతందు మెరెదె దశ–
దిసెయొళు బొమ్మగందు వేదవ కరు–
ణిసిదె కంజాక్ష కేశవ దయాసింధు ॥ 1 ॥

ఇంద్రాది సకల దేవతెగళెల్లరు దైత్య–
వృందవొందాగి మత్సరవ మరెదు కూడి
బందు నెరెదు మురహర నిన్న మతదింద
మందరాద్రియ కడెగోల గైయ్దు తుళ ఫ–
ణీంద్రన తను నేణినందది బంధిసి
సింధు మథిసుతిరలు ఘనాచల–
వందు ముళుగి పోగలు బెన్నొంతు –ము
కుంద నెగహిదె సురరు జయజయవెనలు ॥ 2 ॥

ఖళ శిరోమణి కనకాక్ష నెంబసుర ని–
న్నొళు సెణసువెనెంబ గరువదిందలి బహు
బలదిందుద్ధటనాగి దివిజర నంజిసి
ఇళెయ కద్దు రసాతళ దొళగిరె నిన్న

పొళెవ కోరెగళింద తివిదు రక్కసన అ-
ప్పళిసి కొందవన దిండు గెడహి మహీ-
లలనెయొడనె కైకొండు పాలిసిదె పూ-
మళెగరెదరు అమరరు నెలెగొండు ॥ 3 ॥

హగలిరుళలివిల్లదసుర కశిపు తన్న
మగన హరియ తోరెందధిక బాధిసుతిరె
బగిదు కంబవనొడెదధిక రోషాగ్ని కా-
ర్భుగె సూసి గగనమండల ధగధగ ధగ
ధగిప ప్రజ్వాలెయనుగుళి హిరణ్యకన కూ-
రుగురిందొడల సీళి కరుళమాలె
తెగెదు కంఠదలి తాళి ఒప్పిదె నర
మృగరూపి త్రాహియెనలు శశిమౌళి ॥ 4 ॥

కులిశధరనగెద్దు కువలయదొళు భుజ-
బలవిక్రమదలి సౌభాగ్యదున్నతియింద
బలి వాజిమేధగైయలు వటువేషదిం-
దిళిదు త్రిపాదభూమియ దానవ బేడి
బలుహమ్మ మురియబేకెందవన శిరమెట్టి
నెలన ఈరడి మాడిదె - చరణవిట్టు
జలజజాండవ నొడెదె అంగుష్టది
సులలిత సుమనస నదియ నీపడెదె ॥ 5 ॥

పొడవి పతిగళొళగధిక కార్తవీర్య
కడుధీర దేవ దైత్యరిగంజదవన బెం-
బిడదె సంగ్రామదొళధిక సమర్థన
హొడెదు తోళ్గళ కుట్టి కెడహి ఆగసదొళు

మృడ ముఖ్యదేవ సంతతి నోడె క్షత్రియర
పడెయ నెల్లవ సవరి మాతెయ శిర
కడిదు తత్పతిగె తోరి పిడిదెగండు
గొడలియ కరది బల్లిద దనుజారి ॥ 6 ॥

దశరథరాయ కౌసల్యానందననాగి
ఋషి విశ్వామిత్రన ధ్వరవ రక్షిసి ఘన
విష కంఠ ధనువ ఖండిసి జానకియ తందు
త్రిశిర దూషణ ఖరరళిదు వాలియ నందు
నిశితాస్త్ర దింద సంహరిసి సాగరవ బం-
ధిసి రావణన శిరవ కత్తరిసి రం-
జిసువ లంకాపురవ విభీషణగె
ఎసెవ పట్టవ కట్టిదెలె దేవగురువె ॥ 7 ॥

దెవకి వసుదేవరల్లి జనిసి లోక
పావనగైయ్దు పన్నగన పెడెయమెట్టి
గోవళనాగి గోవర్ధన గిరియెత్తి
మావ మల్లర కొందు పారిజాతవ తందు
ఆవిప్రనలి ఓది పోద పత్యన నిత్త
తావరె దళ సునేత్ర త్రిభువన సం-
జీవ పరమ పవిత్ర శ్రీరుక్మిణి-
దేవి మనోహర శుభనీలగాత్ర ॥ 8 ॥

సరసిజాసన భవ ఇంద్రాదిగళుకదె
దురుళదానవరిరలందు ఖేచరదొళు
నిరుపమ నీనె ఒందొందు రూపగళింద
హరగె సహాయవాగి దనుజ స్త్రీయర వ్రత

పరిహారమాడి ఆయాసవిల్లదలె ము-
ప్పురవ అళిద నిస్సీమ అఖిళ శ్రుతి
యరసి కాణద మహిమ హేసామజ-
వరద సుపర్ణవాహన సార్వభౌమ ॥ 9 ॥

మణి మయయుక్త ఆభరణదిందెసెవ ల-
క్షణవుళ్ళ దివ్యవాజియనేరి ధురదొళు
కుణివ మీసెయు ఘోరవదన ఖడ్గచర్మ
వనుకొండు ద్రుహిణాదిగళు పొగళులు కలి
దనుజరెల్లరనొందె దినదొళు సవరిద
రణభయంకర ప్రచండ మూజగదొళు
ఎణెగాణెనెలొ ఉద్దండ కల్కి దిన-
మణికోటితేజ దుష్కృతకులఖండ ॥ 10 ॥

చిత్తజనయ్యనె చిన్మయగాత్రనె
ఉత్తమ దర చక్ర గదె జలజాంకనె
సుత్తలు అరసలు నినగెల్లి సరికాణె
హొత్తు హొత్తిగాదిత్యర బిన్నప కేళి
హత్తవతారది అసురర మడుహిదె
నిత్య త్రిస్థానవాస వాగిహ సర్వ
భక్తర మనోవిలాస సలహో పురు-
షోత్తమ పురందరవిఠల తిరుమలేశ ॥ 11 ॥

భావము :

ఈ కీర్తనలో దాసులవారు దశావతారములను మనోరంజకముగ నభివర్ణించుచున్నారు : వేంకటరమణా! నిన్ను వర్ణించుట సాధ్యమా! తముడను రాక్షసుడు శివుని వరబలమున గర్వించి, వేదములనపహరించి,

సముద్రమున దాగియుండగా, దేవతల మొరవిని మత్స్యరూపుడవై దనుజాని సంహరించి వేదములను రక్షించి, విధాతకొసంగితివి.

మందరాద్రిని కవ్వముగా చేసుకొని, దేవతలు, దానవులు సింధువును మథించునపుడు కవ్వపు కొండ మునిగిపోగా, ముకుందా కూర్మమై వెన్నిచ్చి దానినుద్ధరించితివి.

హిరణ్యాక్షదనుజుడు దేవతలను పరాజితులంజేసి భూమి నపహరించి, రసాతలమున నుండ వానిని వరాహరూపమున నిర్జించి వసుధను రక్షించితివి.

హరిని చూపుమని తన కుమారుని బాధించు హిరణ్యకశిపుని నరసింహరూపుడవై వాడిగోళ్ళతో చీల్చి, సంహరించి వానిప్రేవులను హారముగ ధరించితివి.

ఇంద్రుని జయించి అశ్వమేధయాగము చేయు బలిని వామనుడవై మూడడుగుల నేలను దానమడిగి, భూమిని రెండడుగులచే కొలచి, చరణముతో బ్రహ్మాండమును పగిల్చి, నీ అంగుష్టమున సురనది నుద్భవింపజేసితివి.

దేవతలను ధిక్కరించిన కార్తవీర్యుని పరశురాముడవై కదన రంగమున నెదుర్కొని కరములను ఖండించి, క్షత్రసైన్యమును నరికి, తల్లి శిరమును ఖండించి తండ్రికి చూపించితివి.

దాశరథివై విశ్వామిత్రుని యాగమును రక్షించి, శివునివిల్లు విరచి, జానికిని చేపట్టి, త్రిశిర, ఖరదూషణులను వధించి, వాలిని సంహరించి, సాగరముపై వారధి నిర్మించి, దశకంఠుని శిరములనుత్తరించి, లంకా నగరమును విభీషణునకు పట్టముగట్టితివి.

దేవకీ వసుదేవులందు కృష్ణుడవై జన్మించి, కాళీయుని మర్దించి, గోపాలకుడవై గోవర్ధనగిరినెత్తి, మామయగు కంసుని చంపి, పారిజాతమును దెచ్చి, గురువగు సాందీపనికి గురుదక్షిణగా నతని కుమారుని పునర్జీవితుని చేసితివి.

మహేంద్రాదులను ధిక్కరించిన దైత్యుల మదమునణచగోరి బుద్ధుడవై అలనాడు ఆకసమున అనేక రూపములతో హరునకు సహాయము చేసి త్రిపురములను నాశనమొనర్చితివి.

మణిమయాభరణ శోభితమగు దివ్యాశ్వమునెక్కి, రణభయంకరా, ప్రచండా, కలిదనుజాలందరినీ యొకేదినమున నాశనము జేసితివి. కల్క్యవతారా, ముల్లోకములందు నీకు సాటి లేరు.

మన్మథుని తండ్రీ, చిన్మయగాత్రా, ఉత్తమమైన శంఖ, చక్ర, గద జలజ చిహ్నములుగలవాడా, వెదకిచూడ నీకెక్కడను సరియగు వారిని కానను! దేవతల ప్రార్థనలాలకించి దశావతారములతో నసురుల సంహరించితివి. నిత్య త్రిస్థానవాసా, సర్వభక్త మనోవిలాసా, పురుషోత్తమా, పురందర విఠలా, తిరుమలేశా, రక్షింపుము.

రాగం : ఆనందభైరవి తాళం : అట

నీనే దయాళో నిర్మలచిత్త గోవింద
నిగమగోచర ముకుంద ॥ ప ॥

జ్ఞానిగళరసు నీనల్లదె జగకిన్ను
మానదిందలి కావ దొరెగళ నాకాణె ॥ అ.ప ॥

బగె బగెయలి నిన్న తుతిపెనో నగధర
ఖగపతివాహననే
మగువిన మాతెందు నగుత కేళుత బందు
బేగదిందలి కాయో సాగరశయననే ॥ 1 ॥

దానవాంతక దీనజనమందారనే
ధ్యానిపర మనసంచారనె
మౌననాదెను నిన్న ధ్యానానందది ఈగ
సానురాగది కాయో సనకాది వంద్యనె ॥ 2 ॥
మందరధర అరవిందలోచన నిన్న
కందనెందెణిసో ఎన్న
సందేహవేకిన్ను స్వామి ముకుందనె
బందెన్న కాయో శ్రీ పురందర విఠలనె ॥ 3 ॥

భావము :

ఈ పాటలో దాసులవారు తనను రక్షించువారు వేరెవ్వరు లేరని, శ్రీనివాసుడే రక్షకుడని వక్కాణించుచు, కరుణతో పరిపాలించమని హరిని ప్రార్థించుచున్నారు :

నిర్మలచిత్తా, గోవిందా, నిగమగోచరా, ముకుందా - నీవే దయాళుడవు. జ్ఞానిజననాథా! ఈ జగత్తును రక్షించు దొరను నిన్నుగాక వేరొక్కని గానను. నగధరా, ఖగపతివాహన, నిన్ను పరిపరివిధముల కీర్తించెదను. సాగరశయన, నా మాటలను బాలుని పలుకులవలె చిరు నగవుతో వినుచు వేంచేసి, వేగిరము రక్షింపుము. దానవాంతకా, దీనజన మందారా, ధ్యానించువారి మనోసంచారా, సనకాది మునివంద్యా! నీ ధ్యానానందమున మౌనము వహించితిని. సానురాగమున రక్షింపుము. మందరధరా, అరవిందలోచనా, నన్ను నీ బిడ్డనిగా నెంచుము. ముకుందా, పురందరవిఠలా, సందేహమెందులకు స్వామీ? వచ్చి రక్షింపుము.

## ఉగాభోగము

తప్పు సాసిరగళ ఒప్పి కాయొ కృపాళు
ముప్పురవనళిదంథ మునీంద్రవంద్యనె

అప్రమేయనె నిన్న అద్భుత మహిమెగళ
అప్పునిధియల్లి పుట్టిదవళరియళు
కప్పు మేఘ కాంతి యొప్పువ తిమ్మప్ప
అప్రాకృతరూప పురందరవిఠలా

భావము:

ఈ యుగాభోగమున దాసులవారు తిరుమలేశుని అద్భుత మహిమలను కీర్తించుచున్నారు:

తప్పుల వేయింటిని వొప్పి కాయుకృపాళో! ముప్పురముల నాశనము చేసిన మునీంద్రవంద్యా!

అప్రమేయా, నీ అద్భుతమహిమలను (కడలిలో) అప్పునిధిలో పుట్టినయామె ఎరుగదు. నీలమేఘకాంతితో నొప్పారు తిమ్మప్పా! అప్రాకృ తరూపా! పురందరవిఠలా!

## ఉగాభోగము

ఎన్నమ్మ సిరిదేవి ఇన్ను అరియళు మహిమె
కున్నిమానవను నానేను బల్లెనో
పన్నగాద్రినిలయనె పరమపావన్న కృష్ణ
ఎన్ననుద్ధరిసయ్య పురందరవిఠల

భావము :

ఈ యుగాభోగమున దాసులవారు తననుద్ధరించమని పన్నగాద్రి నిలయుని ప్రార్థించుచున్నారు:

మాయమ్మ శ్రీదేవి యింకను నెఱుంగకున్నది నీ మహిమ. అల్ప మానవుడను నేనేమి యెరుంగగలను? పన్నగాద్రినిలయా! పరమపావనా! కృష్ణా! నన్నుద్ధరింపుమయ్య పురందరవిఠలా!

## సుళాది

తాళం : ధృవ

అచ్యుతానంత గోవింద ముకుంద
వామన వాసుదేవ నారాయణ హరి
సచ్చిదానంద స్వరూప గాపాల పురుషోత్తమ
పరంధామ నారాయణ
మత్స్యకూర్మ వరాహ నారసింహ వామన
భార్గవ రామ శ్రీకృష్ణ బౌద్ధ కల్కి అవతార
అనంతావతార నారాయణ
హరి అచ్యుతానంత గోవింద
అపారమహిమ శ్రీ నారాయణ అహో
సర్పశయననే నారాయణ
పురందరవిఠల విభువే తిరువెంగళప్ప
ఎన్నప్ప నీ నారాయణా ॥

తాళం : మట్ట

మంగళాంగ నిన్నంగ వట్టదల్లి సంగ సుఖదొళిప్పళవ్వె –ని
న్నంగనెయు లచుమవ్వె కెంబరళా గిప్పళవ్వె
భంగారవా గిప్పళవ్వె శృంగారవా గిప్పళవ్వె
రంగ శ్రీ పురందరవిఠల నిన్న నొలిదు॥

తాళం : త్రిపుట

ఉట్టదట్టి కట్టిద కఠారి తొట్టంబు తోరగదె తోమర
మెట్టిద తడికెరవిన హెజ్జె కట్టిద కాలుగెజ్జె శ్రీవత్స
సృష్టిరక్షక పురందరవిఠల బెట్టద తిరువెంగళప్పనే నమో నమో ॥

తాళం : అట

ఇదే దనుజ మర్దన చక్రహస్త – మ
త్తిదే వేదనుత శంఖ హస్త
ఇదే ఈరేళు జగవనొలిదింబిట్టు మెరెవ హస్త
ఇదే ఇదే వైకుంఠ వెందు తోరువ హస్త
ఇదే పురందరవిఠల నిద్దిరవు – మ
త్తిదే తిరువెంగళప్పన మూరుతి ఇదే ॥

తాళం : ఆది

కిరీటకుండల ధరన కండె
హారమణి భూషణన కండె
సిరి ఇప్ప వక్షస్థళవ నా కండె
వరాంబరన కండె వరదేశన కండె
తిరుమల గిరియల్లి సిరిపురందరవిఠలన
ఇరవనా కండె చలువన నా కండె

జతి (మూర్ఛన)

తిరువెంగళప్ప పురందర విఠల
నెరెనంబిదెనో నిన్న చరణకమలవ ॥

భావము :

దాసులవారు ఈ సుళాదిలో తిరుమల వేంకటేశ్వరుని మహిమ మును, రూపమును మనోజ్ఞముగా నభివర్ణించుచున్నారు : అచ్యుతా నంత, గోవిందా, ముకుందా, వామన, వాసుదేవ, నారాయణా, హరీ, సచ్చిదానంద స్వరూపా, గోపాలా, పురుషోత్తమా, పరంధామ, నారాయణా, మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ, వామన, భార్గవ, రామ, శ్రీకృష్ణ, బుద్ధ, కల్కి అవతారా! అనంతావతారా! నారాయణా, హరీ! అచ్యుతా నంత గోవిందా! అపారమహిమా! శ్రీ నారాయణా!

అహో సర్పశయనా, నారాయణా! శ్రీ పురందరవిఠల, విభూ, తిరువేంగళప్పా, నా తండ్రి నీవు నారాయణా!

మంగళాంగా, రమ నీ అంగసంగ సుఖమున నున్నది. నీ అర్ధాంగి యైన లక్ష్మీదేవి మాణిక్యమై యున్నది, బంగారమై యున్నది; శృంగారమై యున్నది – నిన్ను వలచి రంగా, పురందరవిఠలా!

సృష్టి రక్షకా! కట్టుకొనిన దట్టి, బిగించిన కఠారి, తొడిగిన బాణము, తోరంపు గదాయుధము, తోమరము, పెద్ద రక్షలు తొడిగిన పాదములు, కాళ్ళగజ్జెలు, శ్రీవత్సము – గల పురందర విఠలా! కొండల తిరువేంగళప్పా! నమో నమో!

ఇదే దనుజాల సంహరించిన చక్రహస్తము. ఇదే వేదములచే సన్నుతించబడిన శంఖహస్తము. ఇదే పద్నాలుగులోకవములకు ఆశ్రయమొసంగి ప్రసన్నతతో ప్రకాశించు హస్తము. ఇదే, ఇదే వైకుంఠమని చూపు హస్తము. ఇదే పురందరవిఠలుని ఉనికి. ఇదే తిరువేంగళప్ప మూర్తి!

కిరీటకుండలధరుని, హారమణి భూషితుని, శ్రీయుతవక్షమును, దివ్యాంబరుని, వరదేశుని తిరుమలలో శ్రీ పురందరవిఠలుని, సుందరుని దర్శించితిని. తిరువేంగళప్పా! పురందరవిఠలా! నీ చరణములను నెరనమ్మితిని.

## భగవంతుని మనసార నమ్మిన భక్తుని చిత్తస్థైర్యము

రాగం : కాఫి తాళం : ఛాపు

నీనిరలు నమగేతర భయవో ॥ ప ॥

సనకాదిగళ ప్రియ తిరువెంగళయ్య ॥ అ.ప ॥

చరణదిందుదిసిదవళ సుతన మొమ్మన సతి
భరదింద నిమ్మ స్తోత్రవ మాడలు

హరుషదిందలి కేళి నలిదైవర
నారిలజ్జెయ కాయ్ద కరుణదయాసింధు ॥ 1 ॥

ఘుధెయింద బంద అగస్త్యముని శాపదలి
మదయుతనాగి తాను గజవాగిరె
అఘటవాగిద్ద నెగళిగె సిల్కి ధేనిసలు
నిజ చక్రదలి కాయ్ద గజరాజవరద ॥ 2 ॥

నీరబొబ్బుళియంతె నిత్యవల్లవో దేహ
ఘోర సంసారదొళు తొళలిసబేడ
శ్రీరమణ పురందరవిఠల పరదైవవెందు
సారుతిరలు మనసు సుమ్మనిరబేడ ॥ 3 ॥

భావము :

ఈ పాటలో దాసులవారు భగవంతునియొక్క భక్తరక్షణ లక్షణమును వేనోళ్ళ కొనియాడుచున్నారు : సనకాదిమునిప్రియా, తిరువేంగళప్పా! నీవుండగా మాకెవ్విధమైన భయమును లేదు. ద్రౌపది స్తోత్రము చేసి శరణుజొచ్చుగా ప్రసన్నుడవై ఆమె మానమును సంరక్షించితివి. క్రూరమైన మొసలిని చక్రధారతో వధించి, గజరాజును కాపాడితివి. ఈ దేహము నిత్యము కాదు. నీటిబుడగవంటిది. ఘోరసంసారమందు త్రిప్పవలదు. శ్రీరమణా, పురందరవిఠలా! పరదైవమని నా మనసు చాటుచున్నది. మిన్నకుండవలదు.

## అనంతానంతుడై అంతరాత్ముడనిపించుకొనిన శ్రీశ్రీనివాసుని అడుగుదామరలందు దాసులవారి ఆత్మార్పణము

రాగం : నాదనామక్రియ తాళం : అట

దాసన మాడికో ఎన్న స్వామి
సాసిరనామద వెంకటరమణ ॥ ప ॥

దురుళ బుద్ధిగళన్నెల్ల బిడిసో నిన్న
కరుణ కవచవెన్న హరణక్కె తొడిసో
చరణ సేవె ఎనగె కొడిసో అభయ
కరపుష్పవనెన్న శిరదల్లి ముడిసో ॥ 1 ॥

దృఢభక్తి నిన్నల్లి బేడి నా
నడిగెరగు వెనయ్య అనుదిన పాడి
కడెగణ్ణిలేకెన్న నోడి బిడువె
కొడు నిన్న ధ్యానవ మనశుచిమాడి ॥ 2 ॥

మొరె హొక్కవర కావ బిరిదు ఎన్న
మరెయదె రక్షణె మాడయ్య పొరెదు
దురితగళెల్లవ తరిదు సిరి
పురందరవిఠల ఎన్నను పొరెదు ॥ 3 ॥

భావము:

దాసత్వముననుగ్రహించి, తనకు సేవాభాగ్యమును కటాక్షింపుమని పరమపురుషునకు దాసులవారు విన్నవించు కొనుచున్నారు: స్వామీ! వేయినామముల వేంకటరమణా! నన్ను నీదాసునిగా జేసికొనుము. నాలోని దుర్గుణములను హరించి, నీకరుణయను కవచమును నా ప్రాణములకు తొడిగి, నీ చరణసేవననుగ్రహింపుము. అభయకర పుష్పమును నా శిరముపై పెట్టుము. నీయందు దృఢమైన భక్తిని వేడి, అనుదినము కీర్తించుచు నీ పాదముల వ్రాలెదను. కడగంటజాచి నన్నేల విడచెదవు? నా మనస్సును శుద్ధమొనర్చి నీ ధ్యానముననుగ్రహింపుము. మొరలిడినవారి రక్షించు వాడవను బిరుదమునీదే! పురందరవిఠలా! ప్రసన్నుడవై నాదురితములబాపి నన్ను రక్షింపుము.

రాగం : కల్యాణి, నాదనామక్రియ తాళం: అట.

దాసన మాడికో ఎన్న – దివ్య
సాసిరనామద వెంకట భూపరన్నా ॥ ప ॥

భవభయదుఃఖవ బిడిసో – నిన్న
కరుణ విద్యెయనెన్న అంగక్కె తొడిసో
ఆవాగలు నిన్న నామ నుడిసో – నిన్న
చరణ కమలదల్లి ఆరడి ఎనిసో ॥ 1 ॥

గంగెయ పడెదంథ పాద – వర
శృంగార లక్ష్మిస్మరిసువంథ పాద
బంగారరంజిత పాద – హరి
మంగళ సద్గతిగె చందిరనాద ॥ 2 ॥

సెరగొడ్డి నాబేడి కొండె – నిన్న
హరివాణదెంజల నాను ఉండే నెందె
బిరిదు నిన్నదు హుసి మాడదె – నమ్మ
పురందరవిఠల దయమాడో తందె ॥ 3 ॥

భావము :

తను దాసునిగా స్వీకరింపుమని, దాసులవారు సహస్రనామముల సప్తగిరీశుని సవినయముగా ప్రార్థించుచున్నారు : సహస్రనామములుగల వేంకటప్రభూ, నన్ను నీకు దాసునిగా చేసుకొనుము. భవభయదుఃఖమును పరిహరించి, నీ సహజగుణమైన కరుణను నాకు తొడుగుము. నా నోట నిరంతరము నీ నామమును పలికించుము. నన్ను నీ చరణకమలాసక్తమగు తుమ్మెదననిపించుము. సురనది నుద్భవింపజేసిన పాదము, వరశృంగార లక్ష్మీదేవి స్మరించుపాదము, సువర్ణమువలె ప్రకాశించు పాదము – కలిగిన

హరీ! సద్గతికి మార్గదర్శకుడై నన్ను నీ దాసునిగా జేసికొమ్ము. కొంగు చాచి యాచించితిని. నీ హరివాణమునందలి ఉచ్ఛిష్టమునను మెసవెదనంటిని. నీ 'భక్తరక్షక'యను బిరుదమునసత్యము చేయక దయచేయుము తండ్రీ, పురందరవిఠలా!

రాగం : మోహన తాళం : ఆది

తప్పుగళెల్లవ పరిహరిసువ – న
మ్మప్ప నల్లవె నీను ॥ ప ॥

ఎష్టాదరు ఎన్నవగుణ ఎణిసద
సత్య సంకల్ప తిమ్మప్ప నీను ॥ అ.ప ॥

బెళగిన ఝావది హరియ స్మరణెయ మాడదిరువుదు తప్పు
మలమూత్ర విసర్జనె మృత్తికెయలి
మలతొళెయదిరువుదు తప్పు
తులసి బృందావన గోసవెగె
ఆలస్యమాడుతలిరువుదు తప్పు
నళిన సఖనిగె అర్ఘ్యవ నీయదె
కలివ్యాసంగదలిరువుదు తప్పు ॥ 1 ॥

దినదిన ఉదయస్నానవ మాడద
తనువంచనెయా తప్పు
ముని సుర భూసురరారాధిసదె
ధనవంచనెయ తప్పు
క్షణ గుణ జిజ్ఞాసిల్లదె – దు
ర్జన సంసర్గద తప్పు
వనజాక్ష నిన్న ధ్యానవ మాడద
మన వంచనెయ తప్పు ॥ 2 ॥

కణ్ణలి కృష్ణాకృతియ నోడదె పర
హెణ్ణిన నోడిద తప్పు
అన్నవ నర్పిసదె అజ్ఞానది
ఉణ్ణువ నాలిగె తప్పు
నిన్న కథామృత విల్లదె హరటెయ
మన్నిసువ కివి తప్పు
చిన్మయ మూరుతి చరణక్కెరగద
ఉన్మత్తతెయ తప్పు ॥ 3 ॥

ఆనందన సంకీర్తనె మాడదె
హీన వివాదద తప్పు
శ్రీనాథార్చనె ఇరళూళిగవ
మాడదద కైయా తప్పు
శ్రీ నిర్మాల్య విరహిత సురభియా
ఘ్రాణద నాశిక తప్పు
శ్రీ నారాయణనన్వేషణెగైయ్య-
దన్యాటనె పాదద తప్పు ॥ 4 ॥

యజ్ఞాత్మగె యజ్ఞవర్పిసదె కామ్య
యజ్ఞ మాడిద తప్పు
అజ్ఞాన జ్ఞానదలి క్షణ క్షణ
అఘగళ గళిసువ తప్పు
ఆగత శౌచద కర్మవ జరెద స-
మగ్ర గుహ్యాద తప్పు
యజ్ఞేశ మధ్వపతి పురందరవిఠలన
విస్మరణెయ తప్పు ॥ 5 ॥

భావము :

ఈ కీర్తనలో దాసులవారు వివిధములైన ఇంద్రియములొనరించు తప్పిదములను సైరించి రక్షించవలెనని శ్రీనివాసుని వేడుచున్నారు : తప్పులన్నింటిని పరిహరించు మా అప్పవుకదా నీవు, ఎంతైనను నా అవగుణములనెంచని సత్యసంకల్ప తిమ్మప్పవు నీవు. వేకువజామున హరిస్మరణ చేయకుండుట తప్పు - మల మూత్రవిసర్జనానంతరం మృత్తికతో మలము (అశుచి) కడుగకుండుట తప్పు. తులసి బృందావన గోసేవలకు ఆలస్యము చేయుచుండుట తప్పు, నలినసఖునికి అర్ఘ్య మియ్యక కలివ్యాసంగము నందుండుట తప్పు.

దిన దినము ఉదయస్నానము చేయని దేహవంచన తప్పు, ముని సురభూసురుల నారాధించక ధనవంచన తప్పు, క్షణగుణ జిజ్ఞాసలేక దుర్జన సంగము తప్పు, వనజాక్షా! నిను ధ్యానము చేయక మనోవంచన తప్పు.

కంటితో కృష్ణాకృతిని చూడక పర స్త్రీని చూచిన తప్పు, అన్నము నర్పించక అజ్ఞానముతో తిను నాలుక తప్పు, నీ కథామృతము లేక పొల్లు మాటలను మన్నించు చెవి తప్పు, చిన్మయ మూర్తి చరణముల ప్రాలని

ఆనందుని సంకీర్తన చేయక హీనవాదము తప్పు, శ్రీనాథార్చన యుండగా ఊడిగము చేసిన చేయి తప్పు, శ్రీనిర్మాల్యరహిత సురభి నాఘ్రాణించిన నాసిక తప్పు, శ్రీ నారాయణాన్వేషణ చేయక వ్యర్థముగ తిరిగిన పాదము తప్పు.

యజ్ఞాత్మునికి యజ్ఞము నర్పించక కామ్యయజ్ఞము చేసిన తప్పు, అజ్ఞాన జ్ఞానమున క్షణ క్షణాఘములగడించిన తప్పు, ఆగత శౌచకర్మము నిందించి సమగ్రగోప్యములగు తప్పు, యజ్ఞేశ మధ్వపతి పురందరవిఠలుని విస్మరించిన తప్పు - (ఈ తప్పులనన్నింటినీ సైరించి కాపాడుము.)

రాగం : నాదనామక్రియ తాళం : అట

తప్పుగళనెల్ల నీనొప్పికొళ్ళో - న
మ్మప్ప కాయబేకు తిమ్మప్ప నీనే ॥ ప ॥

సతిసుత సంసార గళిగె
మతి విహీన నాదెను వ్యర్థ
మితిగాణెనయ్య ఎన్న పాపగళిగె
గతియుదావుదు పేళో ముందెనగె ॥ 1 ॥

బిసిలు బిరుమళెగాళి యొళగె - బలు
దెసెగెట్టు దేవ తిరుగిదె
హసివు తృషెగళు బహుబాధిసలు
హుసియాడిదెనయ్య హుట్టు మొదలు ॥ 2 ॥

స్నాన సంధ్యావందనవరియె నానా
దాన ధర్మద గురుతుగళరియె
హీన జనర సంగవ మరెయె - సు
జ్ఞానిగళను బాయెందు కరెయె ॥ 3 ॥

గంగె అర్ఘ్రోదకగళ తందు - నా
మంగళమజ్జన మాడలిల్ల వెందూ
హొంగేదగె పుష్పవ నొందు - శ్రీ
రంగగర్పిసలిల్ల కాయో బందు ॥ 4 ॥

పీతాంబరాది వస్త్రగళింద దివ్య
నూతనవాద ఆభరణదింద
ప్రీతిబడిసలిల్లాదరదింద - హే
సీతాపతే కృష్ణ హరే ముకుంద ॥ 5 ॥

గంధాక్షతె పుష్పగళింద –బరి
ఒందు దళ శ్రీతులసియింద
ఇందిరేశనె అర్చిసదరింద – బహు
నొందు దూరాదె సద్గతియింద ॥ 6 ॥

ఏకారతి ధూపారతియ – ఎందు
శ్రీక్కాంత నినగె నా మాడలిల్ల
వ్యాకులదలి హోయితు హొత్తు బందు
నీ కరుణిసు లక్ష్మీరమణ ॥ 7 ॥

పాయస పంచభక్ష్యగళింద – బలు
ఆయతవాద శాకగళింద
తోయ శాల్యన్న సఘృతదింద – శ్రీ
మాయాపతిగె అర్పిసలిల్ల ॥ 8 ॥

మంగళారతియ నా మాడలిల్ల జయ
మంగళవెన్నుత పాడలిల్ల
కంగళ నోటది నోడలిల్ల – నర–
సింగ నీ బా ఎందు కరెయలిల్ల ॥ 9 ॥

హరియ పాదకె బిద్దవనల్ల – నర
హరిగె ప్రదక్షిణె మాడలిల్ల
హరిదినదుపవాస వ్రతవు ఇల్ల – బలు
హరియదాసర సంగ ఎనగిల్ల ॥ 10 ॥

హోమార్చనె ఔపాసనవెల్ల
నేమదిందలి నా మాడలిల్ల
కామాతురనాగి కండ్డకండకె
స్వామియ కాణదె తిరుగిదెనో ॥ 11 ॥

అతిథిగళు బందరె మనెగెఅందె
గతియిల్లవయ్య కొడువుదకె
యతియ కండరె నిందిసిదె శ్రీ
రతి పతి పిత నీ దయమాడో ॥ 12 ॥

ఎష్టుహేళలి ఎన్నవగుణవ అవు
అష్టు ఇష్టెందు ఎణిసె ఇల్ల
దృష్టియింద నోడి దయమాడో శ్రీ-
బెట్టద వెంకట పురందర విఠల ॥ 13 ॥

భావము:

అనేక కష్టములపాలై విధివిహితముగ హరి పూజాదికములను నిర్వర్తించక సంసార సాగరమున కొట్టు మిట్టాడుచున్న నా అపరాధములను సైరించి, ఆదుకొనవలెనని దాసులవారు శ్రీ హరికి విన్నవించుకొనుచున్నారు: తిరువేంగళప్పా, నాతప్పుల నన్నింటినీ ఒప్పించుకొనుము. వ్యర్థ సంసారమున దారాపుత్రాదుల వశంవదుడనై మిక్కుటమైన పాప కర్మములనాచరించితిని. నాకు గతిని నీవే నిర్దేశింపవలెను. శీతవాత వర్షాతపములలో దిక్కుతెలియక ద్రిమ్మరితిని. ఆకలిదప్పులతో నలమటించి అబద్ధములాడితిని. స్నానసంధ్యావందనములను, దానధర్మములను నేనెరుగను. నీచసాంగత్యము నేమరను. సజ్జనుల నాహ్వానింపనైతిని. అగ్రోదకము చే నీకెన్నడును అభిషేక మాచరించ లేదు. గేదగి పువ్వులతో అర్చించలేదు. హేసీతాపతీ, కృష్ణా, హరీ, ముకుందా! పీతాంబరాదులతో, నూతనాభరణములతో నీకు ప్రీతియొనర్పనైతిని. గంధాక్షతలతో, కేవల మొకతులసీదళముతో అర్చించక సద్గతి నుండి దూరమైతిని. శ్రీ కాంతా! ఎన్నడును నీకు ఏకారతి,ధూపారతుల సేవ చేయలేకపోతిని. వ్యాకులతతో ప్రొద్దు

పోయినది. లక్ష్మీరమణా, వచ్చి రక్షించుము. పాయస పంచభక్ష్యములను, పలువిధశాకములతో శాల్యన్నమును ఘృతమును నీకర్పించలేదు. మంగళారతి చేయలేదు. జయమంగళమని గొంతెత్తి పాడనైతిని. కంటగని నరసింగా, వేంచేయుమని నిన్ను ఆహ్వానించనైతిని.

హరిపాదముల వాలలేదు. నరహరికి ప్రదక్షిణ మాచరించలేదు. హరివాసరమున నుపవాసవ్రత మొనరించలేదు. హరిదాసుల సాంగత్యము సేయలేదు. నియమముతో హోమార్చనోపాసనముల నిర్వర్తించలేదు. ాామాతురతతో విచ్చలవిడిగ సంచరించితిని. అతిథి సత్కార ునరించలేకపోతిని. యతుల నిందించితిని. నీవే దయచేయుము. ా అవగణములనెంతని చెప్పగలను? కటాక్షించి, దయచేయుము శ్రీ ంకటపురందవిఠలా!

ాగం : పంతువరాళి. తాళం: అట

హిందిల్లా స్వామి ముందిల్లా గో -
విందా నీనల్లదె ఇహపరవిల్ల ॥ ప ॥

పరర బేడిప్పంతె గతియాయితల్ల
నరరతుతిసి నాలిగె బరడాయితల్ల
పరవిల్ల ఇహవిల్ల నరజన్మస్థిరవల్ల
నరగె పామరగె పాపద పంజరగె ॥ 1 ॥

తనువు తన్నదల్ల తన్నవర్ తనగిల్ల
అనుకూలవిరువాగ సతిసుతరెల్ల
అనువుతప్పి మన తల్లణిసువాగ
వనజనాభ నీనల్లదె యారిల్ల ॥ 2 ॥

మాతాపితృ బంధుగళు ముంతాగి - సం
ప్రీతియొళిరలు మన్నిపరై ఎల్ల

కాతరనాగ్యమకొండొయ్యువాగ - సం
గాత ఇన్యారయ్య పురందరవిఠల ॥ 3 ॥

భావము :

తనకు ముందువెనుకల నెవ్వరు లేరనియు, ఆ పరమపురుషుడు దక్క వేరొకరు తనకు గతిలేరనియు, ఆ పరాత్పరుడు లేనియెడల తన కిహపరములు లేవనియు విన్నవించుకొనుచు తనను కటాక్షింపుమని - దాసులవారు శ్రీహరికి ఈ కీర్తనలో మొరపెట్టుకొనుచున్నారు : గోవిందా, నీవుగాక నాకు ఇహపరములు లేవు. పరులను ప్రార్థించు దురవస్థ వచ్చినదిగదా? ఈ నరులను స్తుతించి నాలుక బీడైపోయినది. ఇహ పరములు లేవు. ఈ నరజన్మము స్థిరము కాదు. నరునికి, పామరునికి, పాపములకు పంజరమైనవానికి నీవు లేక గత్యంతరము లేదు. తనువు తనదికాదు, తనవారలెవ్వరు లేరు. అన్నియునున్న కాలమున ఆలుబిడ్డలు తోడుందురు. అనువు తప్పి, తల్లడిల్లుచుండ వనజనాభ! నీవుగాక అన్యులు లేరు!

సుఖసంతోషములతో తులతూగినప్పుడు తల్లిదండ్రులు బంధువులు - అందరును మన్నింతురు. యముడు తీసుకొని పోవునప్పుడు తోడుగా నెవ్వరు రాగలరయ్యా, పురందరవిఠలా!

రాగం : ఖరహరప్రియ తాళం : మట్ట

ఇందు నిన్న మొరెయహొక్క వెంకటేశనే
ఎందిగాదరెన్న కాయొ శ్రీనివాసనే ॥ ప ॥

శేషగిరియవాస శ్రీశ దోషరహితనె
ఏ సుదినకు నిన్న పాదదాసను నానె
క్లేశగైసదిరు ఎన్న స్వామియు నీనె ॥ 1 ॥

కమలనయన కామజనక కరుణావారిధే
రమెయనాళ్వ కమలనాభ హే దయానిధే
యమన పురది శిక్షిసదిరు పార్థసారథే ॥ 2 ॥

ఉరగశయన సురరిగొడెయ సిరియరమణనె
శరణపాల బిరుదుతోరి పొరెవ దేవనె
కరుణిసెనగె ముక్తియ పురందరవిఠలనె ॥ 3 ॥

భావము :

పాదదాసునిగా తననర్పించుకొని రక్షింపుమని శ్రీ వేంకటేశ్వరునకు దాసులవారు మొరలిడుచున్నారు :

నేడు నీకు మొరలిడితిని వెంకటేశ, ఎప్పటికైనను నన్ను కావుము శ్రీనివాసా.

శేషగిరివాసా, శ్రీశా, దోషరహితా, ఎప్పటికీ నీ పాదసేవకుడ నేనే. క్లేశము కలిగించకుము నా స్వామి నీవే.

కమలనయనా, కామజనకా, కరుణావారిధే, రమనేలు కమల నాభా, హే దయానిధే, యమపట్టణమున శిక్షింపకుండుము పార్థసారథే!

ఉరగశయనా, సురనాథా, శ్రీరమణా, శరణపాలకుడను బిరుదు జూపి రక్షించు దేవా! కరుణించుము నాకు ముక్తిని పురందరవిఠలా!

రాగం : కల్యాణి తాళం : త్రిపుట

అందింద నా నిన్న నెరెనంబిదెనో కృష్ణ ॥ ప ॥

తందె గోవింద ముకుంద నందనకంద ॥ అ.ప ॥

బలవంత ఉత్తానపాదరాయన కంద
మలతాయి నూకలు అడవియొళు

జలజాక్ష నిన్న కురితు తపవిరలాగి
ఒలిదు ధ్రువగె పట్టగట్టిద్దు కేళి ॥ 1 ॥

నక్రంగె గజరాజ సిక్కి సరసియొళు
దుఃఖది శ్రీహరి సలహెన్నలు
చక్రది నెగళ కంఠవ తరిదు భక్తన
వక్రవ పరిదాదిమూలనెంబుదకేళి ॥ 2 ॥

ద్రుపదన సుతెయ దుశ్శాసన సభెయొళు
కపటది సీరెయ సెళెయుతిరె
సుపర్ణవాహన కృష్ణ సలహెందబలెయ
అపమానదిం కాయ్ద శ్రీహరి ఎంబుద కేళి ॥ 3 ॥

హరి నారాయణ ఎందు ప్రహ్లాద బరెయలు
దురుళ దానవనవనొళు మునిదు
కరె నిన్న ఒడెయన ఎందు గర్జిసె నర-
హరి బందు ఒడనెయె కాయ్దె ఎంబుదు కేళి ॥ 4 ॥

అంబరీషగె దుర్వాస శాపవ కొడె
అంబుజలోచన చక్రదింద
బెంబత్తి మునియ శాపవ పరిహరిసిద
కంబు చక్రధర హరి ఎంబుద కేళి ॥ 5 ॥

ఛలబేడ రామన లలనెయబిడుయెందు
తలెహత్తరవగె పేళలు తమ్మన
బళలిసి హొరడిసలవ నిన్న మొరె హోగి
సలె విభీషణగె లంకెయ నిత్తుద కేళి ॥ 6 ॥

సురనర నాగలోకద భక్త జనరన్ను
పొరెయలోసుగ వెకుంఠదింద

సిరిసహితది బందు శేషాచలదినింద
పురందరవిఠల నిన్నయ చరణవ కండు ॥ 7 ॥

భావము :

ఈ పాటలో దాసులవారు శ్రీనివాసుని ఆర్తత్రాణపరాయణత్వ మును అభివర్ణించుచు ఆ విభునకు భక్తితో శరణాగతులగుచున్నారు : కృష్ణా, గోవిందా! ముకుందా! అప్పటినుండీ నిన్ను నెరనమ్మియున్నాను. ఉత్తానపాదుని కుమారుడు సవతితల్లిచే త్రోయబడి నీకై తపింపగా ప్రసన్నుడవై ధ్రువునికి పట్టము కట్టితివని వినినప్పటినుండి నిన్ను నెరనమ్మియున్నాను. గజరాజా క్రూరనక్రమునకు చిక్కి నీకై మొరలిడగ నక్రమును వధించి గజరాజాను రక్షించితివని వినినప్పటినుండి – నిన్ను నెరనమ్మియున్నాను.

సభలో దుశ్శాసనుడు వలువలూడ్చుతరి, మొఱలిడిన ద్రౌపది మానమును సంరక్షించితివని వినినప్పటినుండి నిన్ను నెరనమ్మియున్నాను. హరీ, నారాయణా! యను ప్రహ్లాదుని, దండించిన దానవుని నరహరి రూపమున సంహరించితివని వినినప్పటినుండి నిన్ను నెరనమ్మియున్నాను. అంబరీషుని వెన్నంటిన దుర్వాసముని శాపమును చక్రధారచేపరిహరించితి వని వినినప్పటినుండి నిన్ను నెరనమ్మియున్నాను. చలమువదలి శ్రీరాముని సతీలలామను విడిచిపెట్టుమని హితముపల్కిన విభీషణుని రావణుడు బహిష్కరించగ, శరణుజొచ్చిన యాతనిని రక్షించి, లంకనొసంగితి వనునది వినినప్పటినుండి నిను నెరనమ్మితిని, సుర, నర, నాగలోక భక్తజనులను పరిరక్షింప వైకుంఠమునుండి లక్ష్మీసమేతుడవై యరుదెంచి శేషాచలమున నిలిచిన నీ పాదములను దర్శించినప్పటినుండి, పురందర విఠలా! నిన్ను నెరనమ్మియున్నాను.

రాగం : ఆనందభైరవి తాళం : ఏక

నిన్ననే నంబిదె నీరజనయన
ఎన్న పాలిసౌ ఇందిరారమణ ॥ ప ॥

గౌతమముని శాపదలి అహల్యయు
పథదొళు శిలెయాగి మలగిరలు
పతితపావన నిన్న పాద సోకె సతియాగె
అతిశయది భకుతరను కాయ్దు నెంబోదు కేళి ॥ 1 ॥

బలవంత ఉత్తానపాదరాయనణుగన
మలతాయి నూకలడవి యొళగె
జలజాక్ష నిన్నను కురితు తపవి -
రలాగె నీనవగె ధృవపట్టకట్టిద్దు కేళి ॥ 2 ॥

సురనరలోకది పుణ్యద జనరన్ను
పొరెయబేకెందు వైకుంఠదింద
సిరిసహితది బందు శేషాచలది నింద
కరుణి శ్రీ పురందరవిఠల నెంబుదు కేళి ॥ 3 ॥

భావము :

ఈ కీర్తనలో దాసులవారు - పరమాత్ముని శరణాగత వాత్సల్యమును, రక్షణపరత్వమును, ఉటంకించుచు తనను కాపాడవలెనని ప్రార్థించుచున్నారు : నీరజనయనా, ఇందిరారమణా, నేను నిన్నే నమ్మియున్నాను, నన్ను పాలించుము. గౌతముని శాపమున శిలయై పడియున్న అహల్య నీ పాదస్పర్శమున శాపవిముక్తి నొందినది. నీ ఆర్తత్రాణపరాయణత్వమును విని, సవతిచే తిరస్కరించబడిన బాలుడు నిన్ను గూర్చి తపమొనరించ, నతనిని రక్షించి ధ్రువపట్టము గట్టితివి. సుర నరలోకమున, భక్తుల రక్షింపనెంచి, శ్రీయుతుడవై, వైకుంఠమునుండి

అవతరించి, పురందరవిఠలా, శేషాచలమున నిలిచితివని విని నిన్నే నమ్మియున్నాను.

రాగం : నవరోజు తాళం : ఆది

నంబిదె నిన్న పాదవ వెంకటరమణ
నంబిదె నిన్న పాదవ ॥ ప ॥

నంబిదె నిన్న పాదాంబుజయుగళవ
ఇంబిత్తు సలహయ్య కంబు చక్రధరనె ॥ అ.ప ॥

తందెయు నీనే తాయియు నీనే
బంధుబళగవు నీనే
బంద దురితవెన్న హొందికొళ్ళదంతె
తందె సలహో ముకుంద మురారి ॥ 1 ॥

చిక్కందు మొదలు నాను నిన్నయ పాద
హొక్కు జీవిసుతిహెను
ఘక్కనె జ్ఞానవ నక్కరెయలి కొడు
మక్కళ మాణిక్య రుక్మిణి యరస ॥ 2 ॥

మరెతునా మాయెయొళు ములిగిదె అద -
నరితు అరియదాదె
మరెయాదె ఎన్నను పొరెయో కృపానిధి
వరద శ్రీ వేంకట పురందరవిఠల ॥ 3 ॥

భావము :

తల్లిగా, తండ్రిగా, బంధువుగా తను నమ్మిన శ్రీహరిని కీర్తించుచు దాసులవారు తనను రక్షించ వేడుకొనుచున్నారు: వేంకటరమణా! నీ పాదమునే నమ్మితిని. శంఖ చక్రధరా, ఆశ్రయమిచ్చి నన్ను రక్షింపుము.

తల్లియు, తండ్రియు నీవే. బంధు బలగము నీవే. దురితము నన్ను పొందకుండ కాపాడుము. ముకుందా! మురారీ! తండ్రీ! రక్షింపుము. బాల్యమునుండియు నీ పాదములనే నమ్మి జీవించుచున్నాను. రుక్మిణీనాథా, జ్ఞానమొసగి గ్రక్కున కాపాడుము. మాయలో మునిగి, అజ్ఞానినని తెలిసియు, తెలియనివాడనైతిని. కృపానిధీ, వరదా, శ్రీ వేంకటపురందరవిఠలా! మరువక నన్ను రక్షింపుము.

## కైవల్యప్రదాత ప్రసన్నుడై వరమడుగుము వత్సా; యన ప్రభునాజ్ఞాబద్ధులైన దాసుల దివ్యప్రార్థన

రాగం : శంకరాభరణం తాళం : అట

ఏనబేడలి నిన్న హరియె ॥ ప ॥
ఏన బేడలి నిన్న చంచల కరణన
మౌనదింద మోరె ఓరెమాడువన ॥ అ.ప ॥

కరళుహరకన ఏనబేడలి
తిరిదు తింబువన
కొరళ గొయ్క అరణ్య తిరుగువన మో-
సరుబెణ్ణె కద్దు తింబువన ॥ 1 ॥

వాస సూన్యన బేడలేను కత్తి
బీసి సవరువన
కాసువీసవ నెల్ల మీసలు మాడిట్టు
కేసక్కి ఉండుండు వాసిసువన ॥ 2 ॥

బేడిదరె కొడన మోరె నోడి
భిడియ హడియదవన
బడవర కరెతందు అడిగె సేరిసికొండ
ఒడెయ పురందరవిఠల దొరెయ ॥ 3 ॥

భావము:-

ఈ కీర్తనలో దాసులవారు శ్రీహరిని నిందాపూర్వకముగ స్తుతించు చున్నారు. పరమపురుషుని దశావతారములను నర్మగర్భముగ పేర్కొనుచు, నిన్ను ఏమని వేడుకొనగలను? అని ప్రశ్నించుచున్నారు: హరీ నిన్ను ఏమివేడగలను? నీవు చంచలుడవు. ( మత్స్యావతారము) కఠినుడవు (కూర్మావతారము), మౌనముద్ర వహించి ముఖమును దోరగా పెట్టుకొనువాడవు (వరాహావతారము), ప్రేవులు త్రెంచినవాడవు (నారసింహావతారము), తిరిపెమెత్తి తినువాడవు (వామనావతారము), గొంతుకోయువాడవు (పరశురామావతారము), అడవిలో తిరుగువాడవు (రామావతారము), పెరుగువెన్నలను దొంగిలించి తినువాడవు (కృష్ణావతారము), వస్త్రశూన్యుడవు (బుద్ధావతారము), కత్తివిసరి నరకువాడవు (కల్క్యవతారము), కాసులను దాచిపెట్టి, ఎర్రబియ్యము భుజించు వాడవు (తిరుపతి వేంకటేశ్వరుడు), నిన్నేమి వేడుదును? వేడుకొనిన ఇయ్యనివాడవు, ముఖము చూచి మొగమూటపడని వాడవు (అందరినీ సమానముగా చూటువాడు), బడుగువారిని చేరదీసి పాదములందు చేర్చుకొనువాడవు, పురందరవిఠల దొరా! నిన్నేమి వేడుదును?

రాగం: కల్యాణి తాళం: అట

నీనొలిదరే నాహుదు శ్రీ హరియె
మునియె నీనెంతా హుదు ॥ ప ॥

వాలి బల్లిద వానరరిగె శ్రీహరియె
నీ మునిదు ఎచ్చవన కొందె
మేలె కిష్కింధెయ పురది సుగ్రీవన
వాలియ పట్టదల్లిట్టె ॥ 1 ॥

మూరులోకవ నాళువ రావణన
ఊర బూదియ మాడిదె
వారిధియ ఒళగిప్పలంకెయ విభీషణగె
స్థిర పట్టవను కట్టిదె ॥ 2 ॥

పన్నగవనుద్ధరిసిదె కౌరవర
హన్నొందక్షోహిణి బలవ
ఛిన్న ఛిద్రవమ్మాడి అవరన్ను మడుహిదె
పాండవర పదవియల్లిట్టె ॥ 3 ॥

హిరణ్యకను సుతన కొల్లలు ఆగ నీ
కరుణదిందోడి ఒందె
మరణ వైదిసి పితన తరళప్రహ్లాదనను
శరణరొళు సరిమాడిదె ॥ 4 ॥

భాషెపాలిప నెనుతలి నా బహళ
ఆసె మాడుతలి బందె
శేషగిరివాస పురందరవిఠల దారిద్ర్య
నాశమాడెన్న సలహో

భావము:-

ఈ కీర్తనలో దాసులవారు శ్రీ హరియొక్క ఆగ్రహానుగ్రహ ఫలితములను స్మరించి తనను పాలించి, అనుగ్రహించి, ఉద్ధరించ వేడుకొను చున్నారు: శ్రీహరీ! నీవనుగ్రహించిన నేమగును? ఆగ్రహించిన నేమగును? నీవాగ్రహించి బలవంతుడైన వాలిని బాణముతో సంహరించితివి. నీవనుగ్రహించి సుగ్రీవుని కిష్కింధకు పట్టాభిషిక్తుని చేసితివి. ముల్లోకముల నేలిన రావణుని పురమును బూడిదచేసి, విభీషణుని రాజుగానొనర్చితివి. కాళీయునుద్ధరించితివి. కౌరవులను వధియించి

పాండవులకు పదవినందించితివి. కొడుకును చంపయత్నించిన హిరణ్య కశ్యపుని వధించి, బాలుడగు ప్రహ్లాదుని రక్షించి, గొప్పభక్తులలో జేర్చితివి. నీవు వాక్పరిపాలన చేయుదువని నమ్మి మిక్కిలి ఆశతో వచ్చితిని. శేషగిరివాసా, పురందరవిఠలా, నా దారిద్ర్యమును నాశనముచేసి నన్ను రక్షించుము.

రాగం: అరభి తాళం: రూపకం

వెంకటేశ బేడికొంబె కృపెయ పాలిసో బ్రహ్మ-
శంకరాది వంద్య ఎనగె ముక్తి తోరిసో ॥ప॥

హుట్టు మొదలాదంథ కష్ట బిడిసో నిన్న
పట్టద రాణిగె హేళి పదవి కొడిసో
ఇష్ట భక్త జనరొళు ఎన్న సేరిసో ఈ
సృష్టి యొళు నిన్న దాసదాస నెనిసో ॥1॥

ఉట్టు ఉండు మిక్కద్దెల్ల ఎనగె హాకిసో పాం-
బట్టలొళగిన హాలు ఎనగె హొయ్యిసో
గట్టి సక్కరె తుప్ప రొట్టి గళను ఉణిసో ముందె
హుట్టి బాహ జన్మంగళ ఎనగె బిడిసో ॥2॥

కిట్ట గట్టిద ఖబ్బిణకెక్క పుటవ హాకిసో ఉ-
త్కృష్ట భంగార దొళు ఎన్న కూడిసో
బొట్టిగె ఉంగురువ మాడి ఎన్న సేరిసో స్వామి
దిట్ట పురందర విఠలనెంబుదనె పాలిసో ॥3॥

భావము :

ఈ పాటలో దాసులవారు వేంకటేశ్వరుని - తనకు దాసత్వమను గ్రహింపుమని అర్థించుచున్నారు. పరమపురుషుని ఉచ్ఛిష్టమునొసంగి

తనవానిగా చేసుకొమ్మని వేడికోలు చేయుచున్నారు : వేంకటేశా! బ్రహ్మరుద్రాది వంద్యా! వేడుకొందును. నన్ను కృపతో పాలించి, ముక్తి నొసగుము. జనన మొదలగు కష్టములను తొలగించుము. నీపట్టమహిషికి చెప్పి నాకు పదవి (స్థానము) నిప్పింపుము. ఇష్ట భక్తకోటిలో నన్ను చేర్చుకొనుము. నీ దాసదాసుడననిపించుము. నీవు కట్టి, తిని మిగిలిన దంతయు నాకు ప్రసాదించుము. బంగరు గిన్నెలోని పాలు పోయించుము. చక్కెరను నేతిరొట్టెను తినిపింపుము. పునర్జన్మముల తొలగించుము. త్రుప్పుపట్టిన లోహమునకు పుటము వేయించుము. (అజ్ఞానమును తొలగించి జ్ఞానము నిమ్ము) ఉత్కృష్టమైన బంగారమున నన్ను చేర )ము. (జ్ఞానుల సత్సంగమున జేర్చుము) నీ వ్రేలికి ఉంగరముగవేసుకొని నన్ను కరుణించుము ం

రాగం: పంతువరాళి తాళం: అట

ఎన్న మనద డొంకతిద్దిసో – శ్రీనివాస
ఎన్న మనద డొంకతిద్దిసో ॥ ప ॥

ఎన్న మనద డొంకతిద్ది నిన్న చరణదల్లి సేరిసో
నిన్న సేవకనాదమేలె ఇన్ను సంశయవేకె కృష్ణ ॥ అ.ప ॥

ఉదయవాదరె ఊటద చింతె
అదరమేలె భోగద చింతె
హదినాల్కు లోకంగళనాళబేకెంబ చింతె
ఇదు పుణ్యవిదుపాప వెందు
హృదయదల్లి భయవిల్లదె
మద మోహితనాదె నిన్న
పదవ నంబదె దీనదయాళొ ॥ 1 ॥

నెరెమనెయ భాగ్యనోడి తరహరిసుత అసూయెయింద
హరియస్మరణెగె విముఖనాదె నరర స్తుతియ నామాడిదె
పరర సతిగె పరర అన్నక్కె తిరుగి తిరుగి చపలనాదె
గురుహిరియర దూషిసి మరుళనాదె దీనశరణ్య ॥ 2 ॥

అగణిత సుఖ బందరె నాను
అగణిత దుఃఖకె హరియెన్నువె
జగదొళావ లాభవు బందరు
ధణియు నానె ఎంబె
మిగె హానిగె హరియను దూషిసి
నెగెదు పతంగవు కిచ్చిలి బీళువ
బగె నానాదెను పురందరవిఠల
ఖగరాజ సువాహన శ్రీకృష్ణ ॥ 3 ॥

భావము :

ఈ పాటలో దాసులవారు - తన మనో వక్రతను, ఐహిక వాంఛాపరత్వమును నిర్మూలించి, అహంకారమును హరించి చరణ కమలములందు జేర్చుకొనుమని ప్రార్థించుచున్నారు : నా మనోవక్రతను దిద్దుము శ్రీనివాసా, నా మనోవక్రతను దిద్దుము. నా మనోవక్రతను దిద్ది నీ చరణమునందు చేర్పించుము. నీ సేవకుడైన పిమ్మట, ఇంకను సంశయమేల కృష్ణ!

ఉదయమైననే భోజనచింత, దానిపై భోగచింత, పదునాల్గు లోకముల నేలవలెనన్న చింత, ఇది పుణ్యమిదిపాపమని హృదయమున భయములేక మదమోహితుడనైతి, నీ పదమును నమ్మక దీనదయాళో!

పొరుగింటి భాగ్యము జూచి కలవరపడి అసూయాపరుడనై హరిస్మరణకు విముఖుడనైతిని. నరుల స్తుతిని నేజేసితి. పరసతికి

పరాన్నమునకు తిరిగి తిరిగి చపలుడనైతి. గురువుల పెద్దల దూషించి అజ్ఞాని నైతిని దీనశరణ్యా!

అగణిత సుఖము వచ్చిన నేను, అగణిత దుఃఖమునకు హరియందును. జగమున నేలాభము వచ్చినను దొర నేననియందును. మిక్కిలి హానికి హరిని దూషించి ఎగిరి పతంగమగ్నిలో పడు విధమున నేనైతిని, పురందరవిఠలా, ఖగరాజవాహనా, శ్రీకృష్ణా!

రాగం: సౌరాష్ట్ర తాళం: త్రిపుట

వెంకటరమణ వేదాంత నిన్నయ పాద
పంకజ కండమేలె ఇంథ
మంకు జనర బేడిసువుదుచితవే
శంఖ చక్రాంకితనే ॥ ప ॥

క్షీరసాగరవ పొందిదవ మథిసిద
నీరుమజ్జిగె కాణనె
చారు కల్పవృక్ష దడియల్లి కుళితంగె
దొరె తింత్రిణి భయకే? ॥ 1 ॥

సార్వభూపాలన సూనువెనిసికొండు
సొరెకూళిన తిరుకె?
నారిలక్ష్మికాంత నిన్న నంబిదవగె
దారిద్ర్యదంజికెయె? ॥ 2 ॥

సురనదియలి మిందు శుచియాద బళికిన్ను
దురితగళ అట్టుళియే?
పరమపురుష నిన్న పొందిద్ద దాసగ్గె
అరిగళ భీతి ఉంటె ॥ 3 ॥

గరుడన మంత్రవ కలితు జపిసువంగె
ఉరగన హావళియె
హరియ పక్కదొళు మనె కట్టి దాతంగె
కరిగళ భీతియుంటె? ॥ 4 ॥

పరమపురుష సుగుణాత్మక నీ నెందు
మొరె హొక్క కాయో ఎన్న
ఉరగాద్రివాస శ్రీ పురందర విఠలనె
పరబ్రహ్మ నారాయణ ॥ 5 ॥

భావము :

పరమపురుషుని పదపంకజములను దర్శించిన పిదప, తుచ్ఛనరులను సేవించు టెంతయనుచితమో ఈ కీర్తనలో దాసులవారు, సోదాహరణముగ వివరించుచున్నారు : వెంకటరమణ, వేదాంత, నీపాదపంకజముల గనిన పిదప ఇట్టి తుచ్ఛజనులను వేడునట్లు చేయుటుచితమా? శంఖ చక్రాంకితా!

క్షీరసాగరము చేరినవానికి చిలికిన నీరు మజ్జిగ ఆశయా; శ్రీహరీ! చారుకల్పవృక్షము నీడలో కూర్చొనిన వానికి దోరచింతకాయపై కోరికయా?

సార్వభౌముని సూనుడనిపించుకొని మట్టిపాత్రలోని అన్నమునకై భిక్షాటనయా? నారిలక్ష్మీకాంతా, నిన్ను నమ్మినవానికి దారిద్ర్య భయమా?

సురనదిలో స్నానమాడి శచియైన పిదప తీర్థము యొక్క ఒత్తిడియా? పరమపురుషా, నిన్ను చేరిన దాసులకు శత్రువుల భీతి కలదా?

గరుడమంత్రమునేర్చి జపించువానికి పాములవలని పోరా? సింహము ప్రక్కన ఇల్లుకట్టుకొనిన వానికి ఏనుగువలన భయము గలదా?

పరమపురుషుడవు సుగుణాత్మకుడవు నీవని శరణు జొచ్చితిని కావుము నన్ను - ఉరగాద్రివాస! శ్రీ పురందరవిఠల! పరబ్రహ్మ నారాయణ!

## వరదుడగు శ్రీనివాసునికి ఉత్సాహముతో దాసులు సమర్పించిన పల్లకి సేవ

రాగం: శంకరాభరణం తాళం: అట

ధ్వజద తిమ్మప్ప పల్లకియేరి తన్నయ
నిజగిరియాత్రె గైదిద హరుషవ కేళి ॥ప॥

బలదలబుజభవ భవాదిగళెడదలి
ఉలివవేద ఉపనిషదుగళు
సలుగెయలి సనకాదిగళు సేవిసె మున్న
హాలవు ఋషి ముని నికర హిందె బరుతిరలు ॥1॥

ఛత్రవ శచి చామరవ ధాలిసె ఇంద్ర
చిత్త జాతను వ్యజనవ బీసలు
హొత్తు మారుతి హడప హొళెవెలెగళ కొడలు
హస్తది కాళంజి హరిణాంకను బరె ॥2॥

వరుణను స్వాదుజలవ పిడిదు బరె
తరణి తనగె ఆధారదంతిరలు
సురరు సుమనగళింద సర్వరూ తమ్మ తమ్మ
పరిపరి ఆయుధకొండు బళిసి బరె ॥3॥

మందర మధ్యమ తారక మోహన
దింద గంధర్వరు గానమాడె
తోంధిమి ధిమికెందు తాళ మేళది నా-
రంద పాడలు ఆడుతాడుత బరుతిరె ॥4॥

లోకనాయక లోకైక రక్షామణి
సాకారరూప సద్గుణ భరిత
వెంకటేశ వ్యాసమునివరదనాద కరు-
ణాకర పురందరవిఠలను గరుడ ॥ 5 ॥

భావము :

ధ్వజమహోత్సవ సమయమున పల్లకియందూరేగు తిమ్మప్ప వైభవమును దాసులవారు ఈ కీర్తనలో మనోహరముగ వర్ణించుచున్నారు. : ధ్వజమహోత్సవ సమయమున తిమ్మప్ప తన గిరియాత్ర చేసిన వైనము వినుడు. కుడివైపు బ్రహ్మ, భవాదులు ఎడమవైపురాగా, వేదములు ఘోషించుచుండగా, ముందు సనకాదులు సేవించుచుండ, గుంపులుగా ఋషులు వెనుక వచ్చుచుండగా, శ్రీహరి పల్లికి నెక్కి వేంచేసినాడు. శచీదేవి ఛత్రము పట్టగా, ఇంద్రుడు చామరము వీచగా, మన్మథుడు వ్యజనము వీచగా, ఆంజనేయుడు (తాంబూల) కరంకమునుండి తాంబూలము నందీయగా, చంద్రుడు కాళంజి (ఉమ్మివేయుపాత్ర) పట్టుకొనిరాగా, పల్లకినెక్కి పరమపురుషుడు వేంచేసినాడు. వరుణుడు స్వాదుజలము కొనితేగా, సూర్యుడు తనకాధారముగ నుండ, దేవతలు పుష్పములతోను, సర్వులు తమతమ ఆయుధములు ధరించిరాగా, తిమ్మప్ప ఊరేగింపు వెడలినాడు. మంద్ర, మధ్యమ, తార, స్వరములతో గంధర్వులు మనోహరముగ గానము చేయగా, నారదుడు ఆడుచు పాడుచు వచ్చుచుండగా, లోకనాయకుడు, లోకైకరక్షకుడు, సాకార రూపుడు, సద్గుణభరితుడు, వేంకటేశుడు, వ్యాసముని వరదుడు, కరుణాకరుడు, పురందరవిఠలుడు అగు గరుడధ్వజ తిమ్మప్ప పల్లకినెక్కి వేంచేయు చున్నాడు.

## ఉత్సవాంతమున భక్తితో భగవంతునికి దాసులెత్తిన మంగళారతులు

రాగం: ధన్యాసి తాళం: ఆది

పంకజముఖియరెల్లరు బందు లక్ష్మి -
వెంకటరమణగారతి ఎత్తిరె ॥ప॥

మత్స్యావతారగె మందరోద్ధారగె
ఉత్సాహది భూమి తందవగె
వత్సగాగి కంబదిందలి బంద
ఉత్సవ నరసింహగారతి ఎత్తిరె ॥1॥

వామన రూపది దానబేడిదవగె
నేమది కొడలియ పిడిదవగె
రామనాగి దశశిరనను కొంద
స్వామి శ్రీకృష్ణగారతి ఎత్తిరె ॥2॥

బత్తలె నింతగె బౌద్ధావతారగె
ఉత్తమ అశ్వవనేరిదగె
భక్తర సలహువ పురందరవిఠలగె
ముత్తైదెయ రారతి ఎత్తిరె ॥3॥

భావము :

ఉత్సవము జరిగిన తదుపరి పరమపురుషునికి దాసులవారు ఆరతి ఎత్తుచున్నారు. దశావతారవర్ణనాత్మకమైన ఈ కీర్తనలో దాసులవారు శ్రీనివాసుని అందముగ నభివర్ణించుచున్నారు :

పంకజముఖులందరూ వచ్చి లక్ష్మివేంకటరమణునికారతి ఎత్తుడు. మత్స్యావతారునకు, మందరోద్ధరునకు, భూమిని రక్షించిన వరాహావ

తారునకు, బాలుడైన ప్రహ్లాదుని కాపాడుటకై స్తంభమునుండి వచ్చిన నరసింహావతారునకు, వామనరూపియై దానమడిగినవానికి, గొడ్డలి ధరించిన పరశురామునకు, రావణుని సంహరించిన రామునకు, శ్రీ కృష్ణునికి, దిగంబరుడై నిలచిన బుద్ధునికి, ఉత్తమాశ్వము నెక్కినవానికి, భక్తులను రక్షించు పురందరవిఠలునకు ముత్తైదువులారతి ఎత్తుడు.

రాగం: భైరవి తాళం: ఛాపు

జయమంగళం నిత్య శుభమంగళం ॥ప॥

సచ్చిదానంద సర్వగుణపూర్ణగె
అత్యంత సుజ్ఞాన గబ్బాక్షగె
మెచ్చి గోపియరొడనె మనవిట్టు కూడిదవగె
నిత్య కల్యాణ నిర్దోషగె ॥1॥

వ్యాసావతారగె వేద ఉద్ధారగె
సాసిరనామద సర్వేశగె
వాసవాగిద్ద శ్రీ వైకుంఠనిలయగె
శేషగిరివాస వెంకటరాయగె ॥2॥

అంబరీషన శాప పరిహారిసిదవనిగె
తుంబురు నారద ముని వంద్యగె
అంబుజనాభగె అజన పెత్తవగె
కంబుకంధర పురందరవిఠల రాయగె ॥3॥

భావము :

దాసులవారు సచ్చిదానందునకు, సహస్రనామాంకితుడు అయిన శ్రీనివాసునకు మంగళము పాడుచున్నారు :

జయమంగళం నిత్య శుభమంగళం సచ్చిదానంద సర్వగుణ పూర్ణునికి, అత్యంతసుజ్ఞాని అబ్జాక్షునికి, మెచ్చి గోపికలతో మనసార కూడిన వానికి, నిత్యకల్యాణ నిర్దోషికి-

వ్యాసావతారునకు, వేదోద్ధరునకు, సహస్రనామముల సర్వేశునకు, వాసమైయుండు శ్రీవైకుంఠనిలయునకు, శేషగిరివాస వేంకటరాయనికి-

అంబరీషు శాపము పరిహరించినవానికి, తుంబుర నారద ముని వంద్యునకు, అంబుజనాభునకు, అజుని కన్నవానికి, కంబుకంధర పురందరవిఠలరాయనికి.

రాగం: సౌరాష్ట్ర తాళం: ఆది

మంగళం జయ మంగళం
మంగళం శుభ మంగళం ॥ ప ॥

అక్రూరగొలిద త్రివిక్రమగె
నక్రన గెలిద పరాక్రమిగె
శక్రన గర్వాపహారవ మాడిద
శుక్రన శిష్యన గెలిదవగె ॥ 1 ॥

గంగెయ పడెద శ్రీరంగనిగె
రంగు మాణిక్య దుంగురదవగె
భృంగకుంతళెయర వ్రతవను కెడసిద
అంగజనయ్య శుభాంగనిగె ॥ 2 ॥

ధరెయొళధిక వెంకటాచలది
స్థిరవాగి పుష్కరణియలి నెలసిహగె
పరతర శ్రీ పురందర విఠలగె
వర వెంకట శ్రీనివాసనిగె ॥ 3 ॥

భావము :

పరమాత్మ్మని మహిమలను మానసోల్లాసకరముగ వర్ణించుచు దాసులవారు పరవశించి స్వామికి మంగళము పాడుచున్నారు :

మంగళం జయమంగళం – మంగళం శుభమంగళం. అక్రూరునను గ్రహించిన త్రివిక్రమునికి, నక్రమును గెలిచిన పరాక్రమునికి, శక్రుని గర్వాపహారము చేసిన శుక్రుని శిష్యుని గెలిచినవానికి,

గంగను కనిన శ్రీరంగనికి, రంగు మాణిక్యపుటుంగరముగలవానికి, భృంగకుంతలల వ్రతము చెడిపిన అంగజానయ్య శుభాంగునికి –

ధరలో శ్రేష్ఠమగు వేంకటాచలమున స్థిరముగ పుష్కరణిలోన నెలకొన్నవానికి, పరతర శ్రీ పురందరవిఠలునికి, వరవేంకట శ్రీనివాసునికి.

రాగం: శ్రీ తాళం: అట

శోభన శోభనవే నమ్మ
శ్రీ భూదేవియర అరసు వెంకటగె ॥ ప ॥

అందు క్షీరాబుధియన్ను మథిసలాగ
ఇందిరె హరుషదిందుదసి బందు
మందార మాలెయ హాకిద దేవగె
కందర్పకోటి లావణ్య మూరుతిగె ॥ 1 ॥

జనకన మనెయల్లి రాజాధిరాజరు
ఎణికె ఇల్లదె బందిరలాగి
సనకాది వంద్యన కండు సంతోషది
జనకజె మాలెయ హాకిద రామగె ॥ 2 ॥

రుకుమను శిశుపాల గివెనెంబ మాతిగె
సకలరాయరు బందిరలాగి

భక్తవత్సలన కండు సంతోషది
రుక్మిణి మాలెయ హాకిద కృష్ణగె ॥ 3 ॥

సత్యభామె నీళ భద్రా కాళిందియు
మిత్రవిందా లక్షణా జాంబవతి
మత్తె సోళసాసిర గోపికెయర
ప్రత్యక్షవాళిద కల్యాణగె ॥ 4 ॥

పద్మదేశదలొబ్బ దేవాంగనెయు
పద్మముఖియు శృతకీర్తియాగి
పద్మనాభ శ్రీపురందరవిఠలగె
పద్మావతీ ప్రియ శ్రీనివాసగె ॥ 5 ॥

భావము :

ఈ కీర్తనలో దాసులవారు వేంకటేశ్వరునకు శోభనము నాకాంక్షించుచు, గానముచేయుచున్నారు :- శ్రీ, భూదేవేరుల నాయకుడైన వేంకటేశ్వరునికి శోభనమగుగాక! క్షీరసాగరమును మథించువేళ, ఇందిర ఆనందముతో మందారమాలవైచిన, కందర్పకోటి లావణ్యమూర్తియైన దేవునికి శోభనమగుగాక. జనకునింట, రాజాధిరాజుల సమక్షమున సంతోషముతో జానకి మాలవైచిన రామునికి శోభనమగుగాక. రుక్మి తన చెల్లిని శిశుపాలునకిచ్చెద నన్న మాట విని సకల రాజులు వచ్చియుండ ఆ రాజలోక సమక్షమున రుక్మిణి మాలవేసిన కృష్ణునికి శోభనమగుగాక. సత్యభామ, నీల, భద్ర, కాళింది, మిత్రవింద, లక్షణ, జాంబవతి మరియు పదునారువేల మంది గోపికలను ప్రత్యక్షముగ నేలిన కల్యాణస్వరూపునకు శోభనమగుగాక. ఆకాశరాజపుత్రిక వేదవతియవతారమైన పద్మావతీ పతియైన ప్మనాభ శ్రీ పురందరవిఠలునికి శోభనమగుగాక!

## సకల లోకములకు
## సుఖసుషుప్తిని కరుణించు ప్రాజ్ఞనామక ప్రభువునకు
## దాసులవారి లాలిసేవ

రాగం: శంకరాభరణం తాళం: ఛాప

తూగిరె రంగన తూగిరె కృష్ణన
తూగిరె అచ్యుతానంతన ॥ప॥

తూగిరె వరగిరి అప్ప తిమ్మప్పన
తూగిరె కావేరి రంగయ్యన ॥అ.ప॥

ఇంద్రలోకదొళుపేంద్రమలగ్యానె
ఇందుముఖియరెల్ల తూగిరె
ఇంద్రకన్నికెయరు ఛందది పాడుత
నందనకందన తూగిరె ॥1॥

నాగలోకదల్లి నారాయణ మలగ్యానె
నాగ కన్నికెయరు తూగిరె
నాగవేణియరు నాల్కునేణను పిడిదు
భాగ్యవంతనెందు తూగిరె ॥2॥

జలధియొళాలద ఎలెయల్లి మలగిద
చలువన తొట్టిల తూగిరె
సులభదేవరదేవ బలిబంధమోచక
ఎళెయన తొట్టిల తూగిరె ॥3॥

సూసువ మడువినొళ్ కాళియన తుళిదిట్ట
దోషవిదూరన తూగిరె
సాసిరనామద సర్వోత్తమనెందు
లేసాగి తొట్టిల తూగిరె ॥4॥

అరళెలె మాగాయి కొరళ పదక సర
తరళన తొట్టిల తూగిరె
ఉరగాద్రివాస శ్రీ పురందరవిఠలన
హరుషది పాడుత తూగిరె ॥ 5 ॥

భావము :

దాసులవారీ పాటలో సర్వలోకములకు సుఖసుషుప్తిని ప్రసాదించు పరమాత్మునకు లలిత లతితముగ లాలిసేవ చేయుచున్నారు :

ఊచరె రంగని ఊచరె కృష్ణుని ఊచరె అచ్యుతానంతుని. ఊచరె వరగిరి అప్ప తిమ్మప్పను, ఊచరె కావేరి రంగయ్యను.

ఇంద్రలోకముననుపేంద్రుడు పవళించియున్నాడు ఇందుముఖు లెల్ల ఊచరె. ఇంద్రకన్యకలందముగ పాడుచు నందనందనుని ఊచరె-

నాగలోకమున నారాయణుడు పవళించియున్నాడు. నాగకన్యకలు ఊచరె. నాగవేణులు నాల్గుపగ్గాలుపట్టి భాగ్యవంతుని ఊచరె-

జలధిలో వటపత్రమున పవ్వళించిన చెలువుని ఊయల ఊచరె. సులభదేవదేవుని, బలిబంధమోచకుని, చిరుతని ఊయల ఊచరె.

కల్లోలితమగు మడుగున కాళీయుని త్రొక్కి పెట్టిన దోషవిదూరుని ఊచరె. సహస్రనామముల సర్వోత్తముడని మిన్నగా ఊయల ఊచరె.

రావిఆకు, మామిడిపిందెల కంఠపదక హారముగల చిన్నవాని ఊయల ఊచరె. ఉరగాద్రివాస శ్రీ పురందరవిఠలుని హర్షమున పాడుచు ఊచరె.

## ఆర్త, ఆప్తజనావళికి దేవదేవుని సేవచే ధన్యులైన దాసులవారి ఉపదేశావళి

రాగం: కల్యాణి తాళం: అట

నారాయణ ఎన్నిరొ శ్రీ నరహరి
పారాయణ మాడిరొ ॥ ప ॥

నారాయణ నెందు అజమిళను కైవల్య
సేరిదనెంబో సుద్దియ కేళి అరియరే ॥ అ.ప ॥

కాశిగె హోగలేకె కావడి పొత్తు
బేసత్తు తిరుగలేకె
వాసుదేవన నామ బాయ్తుంబ నెనెదరె
క్లేశగళెంబుదు లేశమాత్రవిల్ల ॥ 1 ॥

చోరర భయవిల్లవో హరినామకె
యార అంజికె ఇల్లవో
ఊరనాళువ దొరె నీతి భీతిగళిల్ల
ఘోర పాతకవెల్ల దూరమాడువదక్కె ॥ 2 ॥

స్నానవ మాడలేకె మానవరిగె
మౌనమంత్రగళేకె
దీనపాలక నమ్మ బెట్టదొడెయన్న
ధ్యానకె సరియుంటె పురందరవిఠలన ॥ 3 ॥

భావము :

ఈ పాటలో దాసులవారు నారాయణనామస్మరణ చేయమని భక్తులనుద్బోధించుచున్నారు :

నారాయణ యనరయ్యా, నరహరి పారాయణచేయరయ్యా. నారాయణయని అజామిళుడు కైవల్యము చేరినాడను వార్త విని యెరుగరా ?

కాశికిపోనేల ? కావడిమోయుచు వేసరి తిరుగనేల ? వాసుదేవుని నామము నోరార తలచిన క్లేశములనునవి లేశమాత్రము లేవు!

చోరభయము లేదు హరినామమునకు – ఎవరి భయమును లేదు. ఊరినేలు దొర నీతిభీతియులేవు. ఘోరపాతకములనెల్ల దూరము చేయుటకు –

స్నానము చేయనేల మానవులకు మౌనమంత్రములేల? దీన పాలకుడు మన కొండలరాయని ధ్యానమునకు సరి కలదా? పురందర విఠలుని – (పారాయణ చేయరయ్యా).

రాగం: శంకరాభరణం తాళం: ఛాపు

స్మరిసొ సర్వద హరియ ॥ ప ॥

సురవర దొరెయ కరుణానిధియ ॥ అ.ప ॥

ముని జన వంద్యన మనసిజనయ్యన
మనదలి అనుదిన నెనెయో హరియ ॥ 1 ॥

నందనకందన ఇందిరెయరసన
మందరోద్ధరన ఛందదిందలి హరియ ॥ 2 ॥

వరగుణపూర్ణన సరసిజనేత్రన
పరవాసుదేవన ప్రాణదప్రియన ॥ 3 ॥

కంజదళాక్షన మంజుళహారన
అర్జున సారథి సజ్జన ప్రియన ॥ 4 ॥

వెంకటరమణన సంకటహరణన
లక్ష్మీరమణన పురందరవిఠలన ॥ 5 ॥

భావము :

సర్వదా హరిస్మరణము చేయుమని దాసులీ కీర్తనలో ప్రబోధించు చున్నారు:

స్మరించుము సర్వదా హరిని, సురవర దొరను, కరుణానిధిని.

మునిజన వంద్యుని, మనసిజ జనకుని – మనమున అనుదినము తలచుము హరిని –

నందనందనుని, ఇందిరారమణుని, మందరోద్ధరుని అందముగా హరిని-

వరగుణపూర్ణుని, సరసిజనేత్రుని, పరవాసుదేవుని ప్రాణప్రియుని-

కంజదళాక్షుని, మంజాలహారుని, అర్జున సారథి సజ్జన ప్రియుని-

వెంకటరమణుని సంకటహరుణుని, లక్ష్మీరమణుని పురందర విఠలుని-

రాగం: భైరవి తాళం: అట

ఈ జీవననిందు ఫలవేను
రాజీవలోచనన నెనయదా పాపితనువినలి ॥ప॥

అరుణనుదయదలెద్దు హరిస్మరణెయ మాడి
గురు హిరియర చరణకమలకెరగి
పరమశుచియాగి నదియలి మిందు రవిగర్ఘ్య
వెరెయదె మరెదిహ ఈ పాపి తనువినలి ॥1॥

హొన్న గిండియలి అగ్రోదకవనె తందు
చెన్నాగి హరిగె అభిషేకమాడి
రన్న దుడిగెయుడిసి రతునగళవడిసి
కణ్ణిరలు నోడలరియద పాపి తనువినలి ॥2॥

నళనళిసువ నానా పుష్పగళు శ్రీతులసి
హొళెవ కిరీట కొరళలి పదక
నళినాక్షనిగిట్టు కర్పూరదారతియ నెత్తి
కళెయ నోడలరియద పాపి తనువినలి ॥3॥

వరభక్ష్యగళు పరమాన్న శాల్యన్నవు
వరవాద మధు ఘృత క్షీరవన్ను

సిరినారాయణగె సమర్పణె మాడి తా
హరుషదలి కై ముగియద పాపి తనువినలి ॥ 4 ॥

ఉరగాద్రి స్వామి పుష్కరిణిగళు మొదలాద
పరిపరి తీర్థగళనెల్ల మిందు
తిరువెంగళప్ప శ్రీ పురందరవిఠలన
చరణవను భజిసలరియద పాపి తనువినలి ॥ 5 ॥

భావము :

శ్రీనివాసుని స్మరించి, అర్చించని తనువున ప్రాణముండియు ఫలితము లేదని వక్కాణించుచు, దాసులవారు పరమపురుషుని ఉచితరీతి నర్చించమని యుద్బోధించుచున్నారు :

ఈ జీవనముండి ఫలమేమి ? రాజీవలోచనుని మరచిన తనువున.

అరుణోదయమున లేచి హరిస్మరణము చేసి, గురువుల పెద్దల చరణకమలములకెరగి పరమ శుచియై నదిలో స్నానము చేసి, రవికి అర్ఘ్యము విడువక మరచిన ఈ పాపి తనువున–

బంగారు చెంబుతో అగ్రోదకము తెచ్చి, ఉత్తమముగ (అందముగ) హరికి అభిషేకము చేసి, శ్రేష్ఠమైన వస్త్రముతొడిగి, రత్నముల నలంకరించి కన్నులుండగ చూడతెలియని పాపి తనువున –

కోమలములైన నానాపుష్పములు, శ్రీ తులసి, మెరయు కిరీటము గళమున పదకము నలినాక్షునికి పెట్టి, కర్పూర హారతి నెత్తి, కళను చూడతెలియని పాపితనువున–

వరభక్ష్యములు, పరమాన్నము, శాల్యన్నము వరమధుఘృత క్షీరములను శ్రీ నారాయణునికి సమర్పణజేసి, తా హర్షముతో కరములు మొగుడ్చ తెలియని పాపి తనువున–

ఉరగాద్రి స్వామిపుష్కరిణి మొదలగు పరిపరితీర్థములనెల్ల స్నానము చేసి, తిరువెంగళప్ప శ్రీపురందరవిఠలుని చరణమును భజింప తెలియని పాపి తనువున–

## ఉగాభోగము

రాగం: నాట

ఎల్లి హరికథా ప్రసంగవో
అల్లి గంగా యమునె గోదా సరస్వతి సింధు
ఎల్ల తీర్థగళు బందు ఎణెయాగి నిల్లువవు
వల్లభ శ్రీ పురందరవిఠల మెచ్చువను ॥

భావము :

ఉగాభోగమున దాసులవారు హరికథాప్రసంగ ప్రాశస్త్యమును అభివర్ణించుచున్నారు :

ఎక్కడ హరికథా ప్రసంగమో అక్కడ గంగ, యమున, గోదావరి, సరస్వతీ, సింధు అన్ని తీర్థములు ప్రీతితో నిలచును. వల్లభ శ్రీ పురందరవిఠలుడు మెచ్చును.

## ఉగాభోగము

రాగం: నాట

జయజయా హరి ఎంబువుదె సుదినవు
జయ హరి ఎంబువుదె తారాబలవు
జయ హరి ఎంబువుదె చంద్రబలవు
జయ హరి ఎంబువుదె విద్యాబలవు
జయ హరి ఎంబువుదె దైవబలవు
జయహరి పురందరవిఠలన బలవయ్య సుజనరి

భావము :

జయ జయా హరి యనునదే సుదినము. జయహరి యనునదే తారాబలము, జయహరియనునదే చంద్రబలము, జయహరి యనునదే విద్యాబలము, జయహరి యనునదే దైవ బలము, జయహరి పురందర విఠలుని బలమయ్య సుజనులకు.

**ఉగాభోగము**

రాగం: నాట

హగలు నిన్న నెనెయలిల్ల హసివె తృషెయింద
ఇరళు నిన్న నెనెయలిల్ల నిద్రె భరదింద ఈ –
ఎరడర బాధెగె నానొళగాదెనో పురందరవిఠల

భావము :

పగలు నిన్ను తలచలేదు ఆకలిదప్పులతో, రేయి నిన్ను తలచలేదు నిద్రాభారముతో, ఈ రెండింటి బాధకు నే లోనైతిని పురందరవిఠలా!

కాయేన వాచా మన సేంద్రియైర్వా
బుద్ధ్యాత్మనావా ప్రకృతేః స్వభావాత్
కరోమి యద్యత్ సకలం పరస్మై
నారాయణాయేతి సమర్పయామి ॥

యాన్యేవ కర్మాణి మయా కృతాని
తాన్యేవ తే నైవ కృతాని నిత్యం
సుఖాని దుఃఖాని భవంతి నిత్యం
సమర్పితవ్యాని గురోః పదాబ్జే ॥

శ్రీ పురందర దాసాంతర్గత భరతీరమణ
ముఖ్యప్రాణాంతర్గత రామ నరహరి కృష్ణ
వేదవ్యాస హయవదనాభిన్న శ్రీ శ్రీనివాసుని
పాదారవిందములందు సర్వము సమర్పితము.

॥ శ్రీకృష్ణార్పణమస్తు ॥

# తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

## తెలుగు ప్రచురణలు

| | | |
|---|---|---|
| 1. | సప్తపది | 5-00 |
| 2. | పురుషసూక్తములు | 5-00 |
| 3. | నారాయణీయం | 45-00 |
| 4. | యోగసర్వస్వము | 40-00 |
| 5. | గీతారహస్యం - సంపుటం. 1 | 40-00 |
| 6. | గీతారహస్యం - సంపుటం. 2 | 45-00 |
| 7. | గీతారహస్యం - సంపుటం. 3 | 35-00 |
| 8. | కల్యాణ సంస్కృతి | 7-00 |
| 9. | భజగోవిందం | 5-00 |
| 10. | తిరుమలలో తిరుప్పావై | 5-00 |
| 11. | శ్రీమద్భాగవతం-రెండవ స్కంధము | 55-00 |
| 12. | రామాయణము-ఉషశ్రీ | 35-00 |
| 13. | భారతీయ సంస్కారములు | 25-00 |
| 14. | తిరుమల సమయాచారములు | 15-00 |
| 15. | లలితా సహస్రనామం | 10-00 |
| 16. | రామచరితమానసము | 40-00 |
| 17. | శ్రీ వేంకటేశ్వర వైభవం | 40-00 |
| 18. | యజ్ఞోపవీత తత్త్వ దర్శనం | 10-00 |
| 19. | అద్వైతాక్షర మాలిక | 75-00 |
| 20. | ఆర్ష విజ్ఞాన సర్వస్వం-సంపుటం 1. | 50-00 |
| 21. | మహాభారతం అరణ్యపర్వం-1. | 125-00 |
| 22. | మహాభారతం అరణ్యపర్వం-2. | 150-00 |
| 23. | మహాభారతం విరాటపర్వం | 160-00 |
| 24. | దయాశతకం | 15-00 |

**For further Titles/Copies please contact The P.R.O., Sales Wing of Publications, T.T.Ds., Tirupati - 517 507.**

Published by the Executive Officer, T.T. Devasthanams, Tirupati and Printed at Keerthi Offset, Tirupati.